అమరవీరులకు అరుణాంజలి
రూ॥ 220/-
పేజీలు: 230

నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★

భారత్‌పై అమెరికా అదనపు సుంకాల తొలగింపు!

పబ్జెరో మిన్నెసోటాలో వేలాదిమంది ప్రదర్శనలు

ఇరాన్‌కు ట్రంప్ కవ్వింపు.. గల్ఫ్‌లోకి అమెరికా యుద్ధనౌకల గుంపు 02

సంపుటి 09, సంచిక: 57 | ఆదివారం | 25-01-2026 | ఖమ్మం

Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar

పేజీలు: 12+8 | వెల రూ. 5.00

# విచారణకు సిద్ధం

**నైనీబ్లాక్ టెండర్‌పైనే కాకుండా 2014 నుంచి జరిగిన అన్ని టెండర్లపైనా విచారణ చేస్తాం**



- త్వరలో అన్ని వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయ్
- సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి
- వ్యక్తిగత ప్రయోజనాల కోసం బురద చల్లొద్దు
- సింగరేణి ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో రాబందులకు అప్పగించబోం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి
- మీడియాలో వస్తున్న వార్తలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం

### కాంట్రాక్టు కంపెనీ, కాంట్రాక్టర్లు బిఆర్‌ఎస్ నేతలే

సింగరేణి సంస్థ టెండర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి బావ మరిదికి కట్టబెడుతున్నట్లు ఒక కట్టు కథను ప్రచారం చేస్తున్నారని, వారు పేర్కొన్నట్లుగా సృజన్ రెడ్డి కంపెనీ శోధా కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి దీప్తి రెడ్డి అని, ఆమె మాజీ బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె, ఆమె భర్త, ఆయన అల్లుడే సృజన్ రెడ్డి అని డిప్యూటీ సిఎం వివరించారు. సింగరేణి వ్యాప్తంగా పలు కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న ఐదు ప్రముఖ కాంట్రాక్టర్లు కూడా బిఆర్‌ఎస్ నేతలకు బంధువులు లేదా సన్నిహితులు అని భట్టివిక్రమార్క వెల్లడించారు. హరీశ్‌రావుకు కానీ ఇంకా ఎవరికైనా కానీ అనుమానాలు ఉన్నట్లయితే తనను కోరినట్లయితే వివరించేవారమన్నారు.

ప్రజాపక్షం/హైదరాబాద్

కేవలం నైనీ బ్లాక్ టెండర్‌పైనే కాకుండా 2014 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని టెండర్లపై కూడా విచారణ చేపట్టడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్నారని, రాష్ట్రానికి సిఎం రాగానే తాను స్వయంగా ఆయనతో మాట్లాడి విచారణకు ఆదేశించేలా చూస్తానని, అప్పుడు వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి, దీనిపై వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం బురదజల్లడం రాష్ట్రానికి నష్టం చేస్తుందని ఆయన హెచ్చరించారు. తాను రాజకీయాల్లోకి వచ్చినది ఆస్తులు దోచుకోవడానికి కాదని, ప్రజల ఆస్తులను కాపాడటానికే వచ్చానని, సింగరేణి కార్మికుల చెమటతో ఏర్పడిన ఈ ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో రాబందులకు అప్పగించబోనని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క మాట్లాడుతూ తరువాయి 2లో



## ఓట్ చోరీ కుట్రలో ‘ఇసి’ కీలక భాగస్వామి

గుజరాత్‌లో జరుగుతున్న ‘సర్’ వ్యూహాత్మక ఓటు చోరీ’

ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ :** గుజరాత్‌లో ‘స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్ ) జరుగుతోన్నదని, దీనిని ‘ప్రణాళికాబద్ధమైన’, ‘వ్యవస్థీకృతమైన’, ‘వ్యూహాత్మకమైన ఓటు చోరీ’గా భావిస్తున్నామని శనివారం కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఓటు చోరీ కుట్రలో కీలక భాగస్వామిగా మారిందన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడైన రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది ‘ఒక వ్యక్తి, ఒక ఓటు’ అనే రాజ్యాంగ హక్కును నాశనం చేసే ఆయుధంగా రూపాంతరం చెందిందని, ఎవరు అధికారంలో ఉండాలో ప్రజలు కాదు, బిజెపి నిర్ణయించడం శోచనీయమన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎక్కడ ఉన్నా అక్కడ ఓటు చోరీ జరుగుతోందని ఆయన ఆరోపించారు.. ‘ఎస్‌ఐఆర్ పేరుతో గుజరాత్‌లో జరుగుతున్నది ఏవిధమైన పరిపాలనా ప్రక్రియ కాదని, బాగా ప్రణాళికాబద్ధంగా, వ్యవస్థీకృతంగా, వ్యూహాత్మకంగా ఓటు చోరీ’ అని రాహుల్ గాంధీ తన హిందీ ‘ఎక్స్’ పోస్ట్‌లో పోస్టింగ్ పెట్టారు. అత్యంత దిగ్భ్రాంతికరమైన, ప్రమాదకరమైన తరువాయి 12లో



# ఎగసిపడిన మంటలు




**నాంపల్లిలోని ఫర్నీచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం**

- అగ్నికీలల్లో చిక్కుకున్న తొమ్మిదిమంది?
- ఏడుగంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన 10 ఫైరింజన్లు
- దట్టమైన పొగలు వ్యాపించడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం
- ఘటనాస్థలిని సందర్శించిన హైదరాబాద్ సిపి సజ్జనార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ కర్ణన్, మేయర్ విజయలక్ష్మి
- ప్రమాదంపై మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి, పూర్తిస్థాయి నివేదికకు ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్ నాంపల్లిలోని జి ప్లస్ ఫోర్ అంతస్థుల భవనంలో ఉన్న ‘బచాస్ ఫర్నీచర్ క్యాసిల్లో’ దుకాణంలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 9 మంది గల్లంతయ్యారు. 10 ఫైరింజన్లు ఏడు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినా దట్టమైన పొగలు వ్యాపించడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. ఘటనా స్థలానికి హైదరాబాద్ పోలీసు కమిషనర్ విసి సజ్జనార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ ఎంపి హన్మంత్‌రావు, ఎంఎల్‌సి బల్మూర్ వెంకట్, ఫైర్ డిజి విక్రమ్‌సింగ్ మాన్‌తో పాటు పలువురు చేరుకుని సహాయ తరువాయి 2లో



టిహబ్‌ను స్టార్టప్ కేంద్రంగానే

## కొనసాగించాలి

సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

టిహబ్ ను స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు. టిహబ్‌ను ప్రత్యేక స్టార్టప్‌ల కేంద్రంగానే ఉంచాలని చెప్పారు. ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా స్టార్టప్‌లకు కేంద్రంగా ఏర్పాటు చేసిన టి హబ్‌లో ఇతర ఆఫీసులు ఉండరాదని, అలాంటి ఆలోచనలుంటే విరమించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.



### తప్పు చేయకుంటే భయపడుతున్నారెందుకు?

హరీశ్‌రావు, కెటిఆర్‌ను ప్రశ్నించిన మంత్రి జూపల్లి 03

యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర

### ప్రభుత్వాలపై ఉద్యమిద్దాం

ఎఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్‌కుమార్ సిన్హా పిలుపు

### గవర్నర్ పదవికి ఆర్.ఎన్.రవి అవమానం

రాజ్యాంగ పదవిలో ఉండి అసెంబ్లీలో ప్రసంగించకపోవడం ఏమిటి? : సిఎం స్టాలిన్ 05

# ఎవరినీ వదలం



- అందరి బాగోతాలు బయటపెడతాం
- ధరణిలో లోపాలను అడ్డుపెట్టుకొని భూములు కాజేత
- రిజిస్ట్రేషన్ సొమ్ము దారిమళ్లించిన వారిని హెచ్చరించిన మంత్రి పొంగులేటి
- సిద్దిపేట, సిరిసిల్లలో ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తి
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా విచారణ
- 4848 లావాదేవీల్లో లోటుపాట్లు గుర్తించినట్లు ధరణి అక్రమాలపై ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్

ధరణి పోర్టల్‌లోని లోపాలను ఆసరాగా చేసుకుని ప్రభుత్వ భూములను కాజేసిన వారిని, రిజిస్ట్రేషన్‌ల సొమ్మును దారి మళ్లించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. సచివాలయంలో ధరణి అక్రమాలపై ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీతో శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. విచారణలో బయటపడిన అంశాలు, అక్రమాల్లో ఎవరి పాత్ర ఎంత, వెనుక ఎవరైనా ఉన్నారా, రెవెన్యూ అధికారుల ప్రమేయం ఉందా వంటి అంశాలపై కమిటీ సభ్యుల నుంచి సమాచారం సేకరించారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటి నుంచి సుమారు 52 లక్షల లావాదేవీలు జరిగాయని, వాటిలో 35 లక్షలను పరిశీలించగా, ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు గుర్తించినట్లు కమిటీ మంత్రికి వివరించింది. విచారణ అనంతరం 1,109 డాక్యుమెంట్లకు సంబంధించి సుమారు నాలుగు కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయం చెల్లించలేదని వెల్లడించింది. ప్రాథమిక నివేదికను పరిశీలించి తరువాయి 2లో


## పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు భద్రత కరువు

- అర్ధరాత్రి ఇళ్లపై దాడిచేసి హక్కుల కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేస్తున్నారు
- ఈ చర్య ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు
- సివిల్ లిబర్టీ కమిటీ ఆందోళన
- అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్




ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు భద్రత లేకుండా పోతోందని, అర్ధరాత్రి ఇళ్లపై పడి హక్కుల కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పుగా మారిందని సివిల్ లిబర్టీస్ కమిటీ (సిఎల్‌సి) తెలంగాణ తీవ్రంగా ఖండించింది. హైదరాబాద్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఎల్‌సి సీనియర్ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. నారాయణరావు, సహాయ కార్యదర్శులు ఎం. కుమారస్వామి, రమేష్ చందర్, సభ్యులు జెల్ల లింగయ్య, సావిత్రి, ఎండి. సుఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జక్కా బాలయ్య (55) ను శుక్రవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని ఆయన నివాసం నుంచి మఫ్టీలో వచ్చిన పోలీసులు అక్రమంగా అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా పౌరహక్కుల ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బాలయ్య, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శిగా తరువాయి 2లో



బెంగాల్‌లో ‘సర్’

## తొందరపాటు చర్య

నోబెల్ గ్రహీత అమర్త్య సేన్ తీవ్ర అసంతృప్తి

**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లో ‘సర్’ ప్రక్రియపై నోబెల్ గ్రహీత అమర్త్య సేన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ అనవసరమైనదని, తొందరపాటుతో నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజాస్వామ్య భాగస్వామ్యానికి ముప్పు కలిగించవచ్చని హెచ్చరించారు. బోస్టన్ నుండి పిటిఐతో మాట్లాడిన ఆర్థికవేత్త, ఓటర్ల జాబితా సవరణలు ప్రజాస్వామ్య విలువ, ఓటింగ్ హక్కులను బలోపేతం చేయగల తరువాయి 12లో

ఉక్రేన్–రష్యా ఒప్పందంపై

# సర్వత్రా సానుకూలత

**అబుదాబి :** నాలుగేళ్ళుగా జరుగుతున్న పూర్తిస్థాయి యుద్ధం ముగించేందుకు రష్యా–ఉక్రేన్ ప్రతినిధులమధ్య మొట్టమొదటిసారి ప్రత్యక్షంగా జరుగుతున్న చర్చలు శనివారం రెండోరోజు కూడా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నగరం అబుదాబిలో కొనసాగాయి. సర్వత్రా నాయకులు సానుకూల ప్రకటనలు చేస్తున్నప్పటికీ భూభాగ సమస్య (ముఖ్యంగా దాన్‌బాస్) ఇంకా అపరిష్కృతంగానే ఉంది. ఈ సానుకూల వాతావరణం మధ్య రెండు దేశాలూ పరస్పరం దాడులు చేసుకున్నాయి. అరబ్ ఎమిరేట్స్ విదేశీమంత్రిత్వశాఖ శనివారం ఒక ప్రకటన చేస్తూ, ఈ సంక్షోభానికి ఒక రాజకీయ పరిష్కారాన్ని గుర్తించడం, చర్చలను ప్రోత్సహించడంలో భాగంగా సంభాషణలు మొదలయ్యాయని తెలిపింది. చర్చల్లో కీలక విషయాలపై పురోగతి సాధించామని,భూభాగం సమస్య ఇంకా అపరిష్కృతంగానే ఉందని క్రెమ్లిన్ ప్రతినిధి ద్మిత్రీ పెస్కోవ్ తరువాయి 12లో

**రెండోరోజూ కొనసాగిన తొలి త్రైపాక్షిక చర్చలు**



అమెరికాలో 16 రాష్ట్రాలకు

## మంచు తుఫాను ముప్పు

ఎమర్జెన్సీ తెర కింద 20 కోట్లమంది

**వాషింగ్టన్:** అమెరికాలో సగానికి సగం రాష్ట్రాలకు మంచు తుఫాను ప్రమాదం ముంచుకువచ్చింది. దాదాపు 16కు పైగా రాష్ట్రాలలో ఉష్ణోగ్రతలు గణనీయస్థాయిలో పడిపోయాయి. అనేకచోట్ల మైనస్ 41 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు క్షీణించాయి. ఇప్పటికే వేలాది విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ మంచు తుఫాను పరిస్థితి అత్యంత ప్రమాదకరమైనదని, ప్రాణాలకు నష్టం కలుగుతుందని ప్రభుత్వం హెచ్చరించింది. టన్నులకొద్దీ మంచు వర్షం రూపంలో, బాస్కెట్‌బాల్ కంటే పెద్ద సైజుల్లో గట్టి ముద్దల రూపంలో మీద పడుతున్నాయి. గురువారం నుండి రాబోయే బుధవారం అంటే జనవరి 28వ తేదీ వరకూ ప్రజలు ఇళ్ళలోంచి బయటకు రావొద్దని, నీరు, ఆహారం, దుప్పట్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో తరువాయి 12లో



## సబ్జీరో మిన్నెసోటాలో వేలాదిమంది ప్రదర్శనలు



**మిన్నెపొలిస్:** అమెరికా మిన్నెసోటాలో ఐసిఇ వలస అధికారులు కారులో వెళు తున్న ఒక మహిళను కాల్చి చంపిన ఘటన తర్వాత రాజుకున్న నిరసన ప్రదర్శ నలు గడచిన ఆరు వారాలుగా ఇంకా కొనసాగుతున్నాయి. సబ్జీరో మిన్నెసో టాలో శనివారం వేలాదిమంది ప్రజలు ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేశారు. మిన్నెసోటా నుండి ట్రంప్ మోహరిం చిన ఫెడరల్ బలగాలను తక్షణం తరలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. శనివారం ఉదయం నుండి వందలమంది వ్యాపారులు తమ దుకాణాలు మూసి వేశారు. మిన్నెసోటాలో ట్రంప్ ఆదేశం మేరకు ''ఆపరేషన్ సర్జ్'' పేరుతో వేలా దిమంది ఫెడరల్ భద్రతా సిబ్బందిని మోహరించారు. వారిని వెనక్కు మళ్లించా లని డిమాండ్ చేస్తుండగా అధికారులు మాత్రం వివిధ దేశాల నుండి అక్రమంగా వలస వచ్చిన నేరస్థులు మిన్నెసోటా వీధుల్లో యథేచ్ఛగా సంచరిస్తున్నారని విమ ర్శించారు. మిన్నెసోటా గవర్నర్ కూడా ప్రజల డిమాండ్‌కు మద్దతు ఇస్తుండగా, ఆయన వైఖరి కారణంగా తమ కర్తవ్యాలను సరిగ్గా నిర్వర్తించలేకపోతున్నామని ఫెడరల్ భద్రతా సిబ్బంది ఆరోపిస్తున్నారు. నిర్వాహకులు స్కూలు, కార్యాలయా లను మూయించి అమెరికా ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ)కు వ్యతిరేకంగా భారీ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. మిన్నెసోటాలో ట్రంప్ ఆదే శాల మేరకు ఐసిఇ అధికారులు వలస ప్రజల ఏరివేత కార్యక్రమం ప్రారంభిం చారు. రెనీ గుడ్ (37) అనే మహిళను ఈ నెలారంభంలో ఐసిఇ అధికారులు కాల్చి చంపడంతో హింసాత్మక అల్లర్లు కొనసాగుతున్నాయి. ఈ విషయంలో ట్రంప్ చాలా నిర్దయగా వ్యవహరిస్తున్నారని డెమొక్రటిక్‌పార్టీ ఎంపి థానేదార్ విమర్శించారు. అమెను కాల్చి చంపిన తర్వాత ఐసిఇ అధికారుల విధానాలపై తీవ్ర విమర్శలు చెలరేగుతున్నాయి.

## ఇరాన్‌కు ట్రంప్ కవ్వింపు

# గల్ఫ్‌లోకి అమెరికా యుద్ధనౌకల గుంపు



**టెహ్రాన్ :** ఇరాన్‌పై కయ్యానికి కాలు దువ్వుతున్న అమె రికా అధ్యక్షుడు ట్రంప్ పంపించిన విమానవాహక యుద్ధ నౌకలు గల్ఫ్‌కు చేరుకున్నాయి. దీంతో ఇరాన్ సైన్యం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యుద్ధానికి సన్న ద్ధమైంది. దాడి చేస్తే ఇరాన్‌పై పూర్తిస్థాయి యుద్ధంగా పరిగణిస్తామని, తీవ్రస్థాయిలో స్పందించి గుణపాఠం చెబుతామని ఇరాన్ విదేశీమంత్రిత్వశాఖ తాజా ప్రకట నలో అమెరికాకు హెచ్చరిక చేసింది. అత్యంత ఘోర మైన యుద్ధ పరిస్థితులను కూడా ప్రతిఘటించేందుకు దేశం అప్రమత్తమైందని తెలిపింది. యుద్ధ నిపుణులు, విశ్లేషకుల సమాచారం ప్రకారం, ఇరాన్ వద్ద తగినన్ని క్షిపణులు, గగనతల రక్షణ వ్యవస్థలు ఉన్నాయి. సహే తుకమైన యుద్ధసామర్థ్యం ఉందని గత ఏడాది జూన్‌లో ఇజ్రాయెల్ ఐరన్‌డోమ్‌లోకి చొచ్చుకుపోయిన అనేక ఇరాన్ క్షిపణులు నిరూపించాయి. ఈ దాడుల్లో అనేక మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. ఇరాన్ వద్ద స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థలు ఉన్నాయి.ఇరా న్‌లో పరిణామాలను వైట్‌హౌస్ చాలా జాగ్రత్తగా పరిశీలి స్తున్నది. ఫైటర్ జెట్స్, గైడెడ్ మిస్సైల్ వ్యవస్థలు, క్షిపణు లతో కూడిన యుద్ధ విధ్వంసక ఆయుధవాహక నౌక గల్ఫ్ దిశగా వెళుతోందని గురువారం ట్రంప్ ప్రకటిం చారు. అంతకుముందు జనవరి 15వ దీన పెంటగాన్ కూడా యుద్ధ వాహక నౌకను పంపిస్తున్నట్లు ప్రకటిం చింది. ఇరాన్‌లో అల్లర్లు చెలరేగిన సమయంలో అరెస్టు చేసిన ఇద్దరికి శనివారం ఉరిశిక్ష అమలు చేయాల్సి ఉండగా, యుద్ధ వాతావరణం నెలకొన్న పరిస్థితుల మధ్య ఈ ఉరిశిక్షను ఇరాన్ ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసింది. పూర్తిస్థాయిలో యుద్ధానికి ఇరాన్ దేశం తన సైన్యాన్ని అప్రమత్తం చేసిందని ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో ప్రతి రంగం, ప్రతి విభాగం, ప్రాంతం అప్రమత్తంగా ఉందని పేరు చెప్పడానికి నిరాక రించిన అధికారి ఒకరు టెహ్రాన్‌లో రాయిటర్స్ వార్తాసం స్థకు తెలియజేశారు. ఏ రూపంలో దాడులు జరిగినా పూర్తిస్థాయిలో ప్రతిఘటించేందుకు దేశం అప్రమత్తంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇజ్రాయెల్ గత ఏడాది క్షిపణి దాడులు చేసినప్పటికీ తమ వ్యవస్థలకు పెద్దగా నష్టం వాటిల్లలేదని ఆయన తెలిపారు. అమె రికా,ఇజ్రాయెల్ వరుస దాడుల తర్వాత ఇరాన్ తన క్షిపణి వ్యవస్థలను మరింత బలంగా తీర్చిదిద్దుకునే పనిలో నిమగ్నమైంది. ఇందుకోసం కీలక భాగాలను చైనా నుండి తెచ్చుకుంటున్నది. హెచ్‌క్యూ-9బి దీర్ఘ శ్రేణి గగనతల రక్షణ క్షిపణి వ్యవస్థలను దేశానికి కవచంగా తెచ్చుకునేందుకు చైనాతో ఇరాన్ ప్రస్తుతం మంతనాలు చేస్తోందని 'టెలిగ్రాఫ్' పత్రిక పేర్కొంది. మరోవైపు అమెరికా జాతీయ రక్షణవ్యూహ పత్రంలోని వివరాలను టాస్ పత్రిక చర్చిస్తూ, ఒకవేళ ఇరాన్ గనుక అణ్వాయుధాలను సేకరించే ప్రయత్నం చేస్తే ఆ ఆటలు సాగనివ్వబోమని ప్రకటించిన విషయాన్ని ప్రముఖంగా ప్రచురించింది. ఇరాన్‌కు హెచ్చరికలు చేసినప్పటికీ ఆ దేశం లక్ష్యపెట్టడంలేదని పత్రం పేర్కొంది. ఇరాన్‌లో ఇంటర్నెట్ సదుపాయం లేకపోయినప్పటికీ అక్కడి అంతర్గత పరిస్థితులు వెలుగుచూస్తూనే ఉన్నాయి. 1979లో ఇస్లామిక్ రివల్యూషన్ తర్వాత ఇటీవల వచ్చిన అతి తీవ్రమైన హింసాత్మక ఉద్యమాన్ని ఖమేనీ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేసింది. ఈ హింసా త్మక ప్రజా ఉద్యమంలో దాదాపు 5000 మంది మరణిం చినట్లు ఇరాన్ ప్రభుత్వమే స్వయంగా ప్రకటించింది. ఇరాన్‌వ్యాప్తంగా అనేక నగరాలు, పట్టణాలు, గ్రామా లలో ప్రధాన మౌలిక సదుపాయాలు, మసీదులు, ప్రభుత్వ కార్యాలయాలు మంటల్లో దగ్ధమయ్యాయి. దాదాపు 125 మిలియన్ డాలర్ల మేరకు దేశంలో నష్టం జరిగిందని అధికారులు అంచనావేసినట్లు అధికార పత్రిక 'ఇర్నా'ను ఉటంకిస్తూ అసోసియేటెడ్ ప్రెస్ నివేది కలు తెలిపాయి. దాదాపు 20 నగరాలలో పెను విధ్వంసం జరిగింది. గత ఏడాది డిసెంబరు 28 నుండి దాదాపు 18 రోజులపాటు ఇరాన్‌ను హింసాత్మక ప్రదర్శ నలు కుదిపేశాయి. దీంతో ట్రంప్ తీవ్ర హెచ్చరికలు చేశారు. నిరసన ప్రదర్శకులను అణచివేస్తే అమెరికా నేరుగా జోక్యం చేసుకుంటుందని, ప్రదర్శకులకు సహ కారం అందజేస్తామని ప్రకటించారు. ఇరాన్‌లో ప్రభుత్వ మార్పుకు సమయం ఆసన్నమైందని, ఖమేనీ తప్పుకోవా లని ట్రంప్ బాహాటంగా ప్రకటనలు చేశారు. ఇరాన్‌లో కూడా ఖమేనీ వ్యతిరేక ప్రదర్శనలు పెరిగాయి. ఆ తర్వాత తీవ్రంగా ఈ ఉద్యమాన్ని ప్రభుత్వం అణచివే సింది. ప్రవాసంలో ఉన్న ఇరాన్ యువరాజుగా ప్రకటిం చుకున్న రెజి పహ్లవి ప్రదర్శకులకు ఇచ్చిన పిలుపుతో ఆ దేశంలో హింస మరింతగా పెరిగింది. దాదాపు 400 నగరాలు, పట్టణాల్లో హింస రేగింది

# భారత్‌పై అమెరికా అదనపు సుంకాల తొలగింపు!

## స్కాట్ బెస్సెంట్ సంకేతాలు

**వాషింగ్టన్ :** భారత్‌పై అమెరికా విధించిన 25 శాతం అదనపు సుంకాలు తగ్గించుకునే అవకాశం ఉందని ఆ దేశ ఆర్థికమంత్రి స్కాట్ బెస్సెంట్ సూచనా ప్రాయంగా చెప్పారు. రష్యా నుండి దిగుమతి చేసుకునే చమురును భారత్ గణనీయంగా తగ్గించుకుందని ఆయన అన్నారు. గత ఏడాది ఏడాది నవంబ రులో ట్రంప్ కూడా ఇలాంటి ప్రకటనే చేశారు. ఒకేసారి రష్యానుండి చమురు దిగుమతులను భారత్ తగ్గించుకోలేదని, మెల్లమెల్లగా తగ్గించుకుంటుందని అన్నారు. అమెరికా వాణిజ్యమంత్రి హోవర్డ్ లుత్నిక్ ఇటీవల చేసిన ప్రకటనకు భిన్నంగా, భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కూడా బహుశా పురోగతి సాధిస్తాయని స్కాట్ బెస్సెంట్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో చెప్పారు.
భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ అధ్యక్షుడు ట్రంప్‌కు ఫోన్ కాల్ చేయకపోవడంవల్లనే రెండు దేశాలమధ్యా వాణిజ్య ఒప్పందం కుదరకపోవ డానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా హోవర్డ్ లుత్నిక్ గతంలో చెప్పారు. ఐతే భారతదేశం ఆయన ప్రకటనను తిరస్కరించింది. రెండు దేశాలమధ్యా వాణిజ్య చర్చలు పురోగతి సాధించే దిశగా వెళుతున్నాయని భారత్‌లో అమె రికా దౌత్యవేత్తగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సెర్గీ గోర్ చెప్పడంతో మళ్లీ భారత్ ఆశలు చిగురించాయి. ఈ పరిస్థితులమధ్య 25 శాతం అదనపు సుంకా రద్దు చేస్తామని స్కాట్ బెస్సెంట్ సంకేతాలు ఇచ్చారు. భారత్ నుండి అమెరికా దిగుమతి చేసుకునే వస్తువులపై ఈ అదనపు సుంకాలు తగ్గిస్తే ఇక మన టారిఫ్‌లు 25 శాతానికి చేరుకుంటాయి. దేశీయ ఎగుమతిదారులకు ఊరట కలుగుతుంది. గడచిన ఆగస్టునెలలో ట్రంప్ అనేక దేశాలపై సుంకాల భారాలు వేశారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాకు నిధుల సరఫరా లేకుండా చేసేందుకు భారత్‌పై అమెరికా తీవ్రమైన ఒత్తిడి చేసింది. రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తున్నందుకు జరిమానాగా 25 శాతం సుంకాలు విధించడంతో భారత్-అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఐతే స్కాట్ బెస్సెంట్ తాజా ప్రకటన చేస్తూ, రష్యా నుండి భారతదేశం చమురు కొనుగోళ్లు గణనీయంగా తగ్గించడం తాము సాధించిన విజయమని ప్రకటిం చారు. త్వరలో భారత్‌పై సుంకాలు తగ్గించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇటీవల జరుగుతున్న అంతర్జాతీయ పరిణామాలలో కూడా భారత్ జోక్యం చేసుకోకుండా మౌనం పాటిస్తూ వచ్చింది. పశ్చిమ ఆసియాలో శాంతి పేరుతో ట్రంప్ ఏర్పాటు చేసిన ''బోర్డ్ ఆఫ్ పీస్''లో చేరకుండా, సమాధానం చెప్పకుండా చైనా,రష్యా,ఫ్రాన్స్,కెనడాల సరసన చేరడం కూడా స్కాట్ బెస్సెంట్ ప్రకటన వెనుక కారణంగా భావిస్తున్నారు. రష్యా చమురు దిగుమతి పేరుతో భారత్‌పై అదనపు సుంకాలు వసూలు విధించడంవల్ల భారత్‌పై 50 శాతం సుంకాల భారం పడింది.

## ఇండోనేషియాలో కొండ చరియలు పడి

# 8 మంది సజీవ సమాధి: 82 మంది గల్లంతు

**జకర్తా:** ఇండోనేసియాలో కొండచరియలు విరిగి పడటంతో ఏడుగురు భూస్థా పితమయ్యారు. మరో 82 మంది జాడ తెలియకుండా పోయారు. బాండుంగ్ ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించింది. వారికోసం సహాయ బృందాలు తీవ్రస్థాయిలో గాలింపు చర్యలు చేస్తున్నాయి. పశ్చిమ జావా రాష్ట్రంలో విపరీ తమైన వర్షాలు, భారీ వరదల కారణంగా కొండచరియలు, మట్టిపెళ్లలు విరిగి గ్రామాలమీద పడుతున్నాయని సహాయ బృందాలు తెలియజేశాయి. గాయప డినవారికోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని ఇండోనేషియా నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం తెలియజేసింది. పశ్చిమజావాలో ఒక వారం రోజులపాటు ప్రకృతి వైపరీత్యాలుంటాయని వాతావరణ అధికారులు ముందుగానే ప్రకటించారు. ఇండోనేషియా ఉత్తర సుమత్రా, పశ్చిమ సుమత్రా, ఏసెక్ రాష్ట్రాలలో గతనెలలో సంభవించిన ప్రకృతి ఉపద్రవాలు, వర్షాలు, వరదల కారణంగా 1.070 మంది మరణించారు. ఈ పరిస్థితుల నుండి కోలుకోకముందే పశ్చిమ జావాలో ఈ విలయం సంభవించింది.

**న్యూజిలాండ్‌లో ఆరుగురు సజీవమరణం**

న్యూజిలాండ్‌లో గురువారం కొండచరియకలు విరిగిపడి ఆరుగురు భూస్థాపి తమైన ఘటనలో సహాయ బృందాలు గాలింపు చర్యలను నిలిపివేశాయి.



మృతదేహాలను స్వాధీనం చేసుకున్న దశలో ఈ గాలింపు నిలిపివేశారు. వారిని బంధువులకు అప్పగించి ఇళ్లకు తరలించేందుకు సాధ్యం కాదని, అయితే మృతులను గుర్తించే ప్రయత్నం జరుగుతోందని అధికారులు చెప్పారు. మర ణించినవారిలో 15 ఏళ్ల వయసుగల టీనేజర్లు ఉన్నారు. మట్టిపెళ్లలమధ్యలో శుక్రవారం రాత్రి మానవ శిథిలాలు ముక్కలు ముక్కలుగా కనిపించడంతో సిబ్బంది వాటిని వెలికితీసి గాలింపు నిలిపివేశారు.

## ఎగసిపడిన మంటలు (మొదటి పేజీ తరువాయి)



చర్యల్లో నిమగ్నమ య్యారు.గల్లంతైన వారిలో వాచ్‌మెన్ కుటుంబ సభ్యులైన అఖిల్ (7), ప్రణీత్ (11)తో పాటు ఆటో డ్రైవర్ హబీబ్ (30), మరో వర్కర్ ఇంతి యాజ్ (28), వాచ్‌మెన్ బేబి (45)లతో పాటు మరో నలు గురు ఉన్నట్లు పోలీసులు అను మానాలు వ్యక్తం చేశారు. అర్ధ రాత్రి వరకు కూడా సహాయ చర్యలు కొనసాగుతునే ఉన్నాయి. జి ప్లస్ నాలుగు అంతస్థుల భవనంలో బాచా ఫర్నిచర్ షాప్ ఉంది. ఇక్కడ రెండు అంతస్తులు సెల్లార్‌లు ఉండగా మూడు అంతస్థుల్లో ఫర్నిచర్ షాప్ నిర్వహిస్తు న్నారు. మొదటి సెల్లార్‌లో మొదట మంటలు వ్యాపించి పై సెల్లార్‌తో పాటు పై అంస్థ లకు మంటలు పాకాయి. సెల్లార్ మొత్తం ఫర్నిచర్‌తో నిండి ఉండటంతో రక్షణ చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. భవనం మొత్తం నాలుగు అంతస్తుల వరకు మంటలు వ్యాపించగా, దట్టమైన పొగ కారణంగా సహాయక చర్యలు క్లిష్టంగా మారాయి. ప్రస్తుతం ఎనిమిది అగ్నిమాపక వాహనాలు మంటలను ఆర్పే పనిలో నిమగ్నమయ్యాయి. ప్రత్యేక రెస్క్యూ బృందం ఐదో అంతస్తు నుంచి భవనంలోకి ప్రవేశించి ఎవాక్యుయేషన్, రెస్క్యూ చర్యలు చేపట్టింది. ఈ అగ్నిప్రమాదంతో అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెల కొంది. శనివారం మధ్యాహ్నం 3:30 గంటల వరకు ఎలాంటి ప్రాణ నష్టం లేదని అధి కారులు తెలిపారు. అగ్నిమాపక శాఖ అధికారుల వివరాల ప్రకారం మధ్యాహ్నం 1:42 గంటలకు ప్రమాద సమాచారం అందడంతో వెంటనే 10 ఫైర్ టెండర్లను సంఘటనా స్థలానికి పంపించారు. భవనం చుట్టుపక్కల ప్రాంతమంతా పొగ కమ్ముకోవడంతో స్థాని కులు, ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాథమిక విచారణలో, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫర్నిచర్ షాపులోనే మంటలు చెలరేగినట్లు గుర్తించారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో అవి వేగంగా పైఅంతస్తులకు వ్యాపించాయి. అగ్నిప్రమా దానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, దీనిపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని అధి కారులు తెలిపారు.అగ్నిప్రమాదంతో నాంపల్లి, కోఠి, ఆబిడ్స్, బేగంబజార్, మోజం జాహిమార్కెట్, విజయ్‌నగర్ కాలనీ, ఏక్‌మినార్ మజీద్ తదితర ప్రాంతాలలో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో పాటు ఎగ్జిబిషన్‌కు ఎవరు రావద్దని విసి సజ్జనార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి.. :** నాంపల్లి స్టేషన్ రోడ్ ఫర్నిచర్ మాల్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈమేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, అగ్ని ప్రమాదానికి గల కార ణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంటలు వ్యాపించకుండా పక్క భవనాలు ఖాళీ చేయాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ తో మాట్లాడి ఘటనా స్థలానికి వెళ్లాలని ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదే శించారు. బాధితులను వెంటనే ఆదుకోవాలని అధికారులకు సూచించారు.

**ఫైర్ డిజి విక్రమ్ సింగ్ మాన్... :** కింద రెండు సెల్లార్లు ఉన్నాయి, జి ప్లస్ ఫోర్ అంత స్తుల భవనం మొదటి సెల్లార్‌లో ఫర్నిచర్‌కు సంబంధించిన మెటీరియల్స్ అంతా డంప్ చేయడం వల్ల సహాయక చర్యలకు ఇబ్బంది ఏర్పడిందన్నారు. ఇందులో పని చేసే కార్మి కులు కూడా రెండవ సెల్లార్‌లో ఉన్నారు. హైదరాబాద్‌లో సెల్లార్లకు పర్మిషన్ లేదు. ప్రాథ మికంగా షార్ట్ సర్క్యూట్ కారణమని తెలుస్తుంది.

### అత్యంత విషాదకరం : సిపిఐ

నాంపల్లి అగ్ని ప్రమాద సంఘటన అత్యంత విషాదకరమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి నరసింహ అన్నారు. నాంపల్లిలోని బచ్చా ఫర్నిచర్ కాంప్లెక్స్ అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని శనివారం సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్‌తో కలిసి ఈటి నరసింహ సందర్శించారు. ఈ సందర్భంగా ఈటి నరసింహ మాట్లా డుతూ హైదరాబాద్ మహానగరంలో అనేక వ్యాపార కాంప్లెక్స్ లలో ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేకపోవటం సెల్లార్ లాంటి ప్రాంతాలను కూడా కమర్షియల్ గా వాడుకోవటం వల్లే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నయన్నారు.నగరంలో కమర్షియల్ భవన సముదాయాల తనిఖీలకు సంబంధించి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన టాస్క్ ఫోర్సు కమిటీలు ఏర్పాటు చేసి వి ఎక్కడకక్కడ ఫైర్ సేఫ్టీ లేని కాంప్లెక్స్ లను , గడువు ముగిసిన బిల్డింగులను కూల్చివేయాలని విజ్ఞప్తి చేశారు.

# పోలీసుల అదుపులో పౌరహక్కుల సంఘం నాయకులు





**ప్రజాపక్షం/అచ్చంపేట :** మావో యిస్టులను పూర్తిస్థాయిలో అంత మొందించాలని జల్లెడపడుతున్న కేంద్ర బలగాలు ఛత్తీస్‌ఘడ్ అడవు లలో జల్లెడపడుతున్న విషయం తెలి సిందే. ఈక్రమంలో కొందరు కేంద్ర కమిటి అగ్రనేతలు వివిధప్రాంతా లలో తలదాచుకుంటున్నారనే ప్రచా రంతో ఎస్‌టిఎఫ్ పోలీసులు శుక్ర వారం రాత్రి అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూర్, వంకే శ్వరం, రాయవరం గ్రామాలలో ముగ్గురు పౌరహక్కుల సంఘం కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. వీరు కొందరు అగ్రనేతలకు ఆశ్రయం ఇచ్చారని ఇంటలిజెన్స్‌వర్గాలకు అందిన సమాచారం మేరకు ఎస్‌టిఎఫ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అదుపులోకి తీసుకున్నవారిలో రాష్ట్ర పౌరహక్కుల సంఘం కార్యదర్శి జక్కా బాలయ్యను మన్ననూరు గ్రామంలో ఇంట్లో ఉండగా సివిల్‌డ్రెస్‌లో వచ్చి తీసుకెళ్లినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అదేవిధంగా పదర మండలం వంకేశ్వరం గ్రామానికిచెం దిన ప్రజాఫ్రంట్ రాష్ట్రనాయకుడు అంబయ్యను అచ్చంపేట పట్ట ణంలో ఉండగా రాత్రి ఇంట్లోకి వెళ్లి తీసుకెళ్లినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. లింగాల మండలం రాయ వరం గ్రామానికిచెందిన యాదయ్య అనేవ్యక్తి అచ్చంపేట పట్టణంలో ఉండగా రాత్రి తీసుకెళ్లినట్లు తెలిపారు. వీరితోపాటు ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులనుకూడా అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎస్‌టిఎఫ్ వర్గాలు ఈఐదుగురు వ్యక్తుల సహకారంతో మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ అగ్రనాయకుడు షెల్టర్ పొందుతున్నాడనే అను మానంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ విష యంపై స్థానిక పోలీసులకు ఫోన్‌చేయగా సమాచారం దాటవేశారు.

**కుటుంబసభ్యుల ఆందోళన..**

ఒక్కసారిగా అచ్చంపేట నియోజకవర్గంలో శుక్రవారం రాత్రి సివిల్ డ్రెస్‌లో ఉన్న ఎస్‌టిఎఫ్ యంత్రాంగం ఏకకాలంలో దాడులుచేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పోలీసులు సమాచారం ఇవ్వకపో వడం వలన భయాందోళన వ్యక్తంచేస్తున్నారు. పోలీసులు విచారణ జరిపినకాని తమకు సమాచారం ఇవ్వాలని లేనిచో తామూ ఆత్మ హత్య చేసుకుంటామని కుటుంబీకులు తెలుపుతున్నారు.

## భద్రత కరువు (మొదటి పేజీ తరువాయి)

కూడా సేవలందించారని వెల్లడించారు. ఇంట్లో నిద్రిస్తున్న సమ యంలో తలుపు తట్టి, మిత్రుడి పేరుతో మోసం చేసి, లోపలికి ప్రవే శించిన సివిల్ డ్రెస్‌లో ఉన్న పోలీసులు ఎలాంటి వివరాలు చెప్ప కుండా బాలయ్యను బలవంతంగా తీసుకెళ్లారన్నారు. ఈ అరెస్టుతో తమకు ఎలాంటి సంబంధం లేదని అమ్రాబాద్ పోలీసులు ప్రకటిం చడం అనుమానాలకు తావిస్తోందని, బాలయ్య ప్రాణాలకు ముప్పు ఉండవచ్చన్న ఆందోళన ఆయన కుటుంబసభ్యుల్లో నెలకొందని తెలి పారు. రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ ఇదే తరహాలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉపా ధ్యక్షుడు ఎడ్ల అంబయ్య (48) ను కూడా అర్ధరాత్రి ఇంట్లో నిద్రి స్తున్న సమయంలో పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అంబయ్య విషయంలో కూడా పోలీసుల వివరాలు ఆయన భార్యకు తెలియజే యలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. నారాయణ రావు మాట్లాడుతూ లింగాల మండలం క్యాంపు రాయవరం గ్రామా నికి చెందిన మాదం శెట్టి యాదయ్య (50) ను 23న రాత్రి 10.30 గంటలకు అరెస్టు చేశారని, ఆయనతో పాటు మరో ఇద్దరిని కూడా తీసుకెళ్లారని, అయితే వారి వివరాలు ఇప్పటికీ తెలియలేదన్నారు. అరెస్టు చేసిన వారిపై ఇప్పటివరకు ఎలాంటి కేసులు కూడా నమోదు కాలేదని స్పష్టం చేశారు. చట్టబద్ధంగా నోటీసులు జారీ చేస్తే హక్కుల కార్యకర్తలు స్వయంగా పోలీస్ స్టేషన్లకు హాజరయ్యేవారని, కానీ పోలీసులు దురుసుగా వ్యవహరిస్తూ జులుం ప్రదర్శిస్తున్నారని ఆరో పించారు. పౌర హక్కులను కాపాడతామని, ప్రజాస్వామ్యాన్ని పున రుద్ధరిస్తామని చెప్పిన ప్రభుత్వ హామీలు గాలిమాటలుగా మారా యని విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేసిన హక్కుల నేతలను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని, అర్ధరాత్రి పౌరులపై దాడులు చేసి చట్టపరమైన నిబంధనలు పాటించని పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిఎల్‌సి స్పష్టం చేసింది.

## ఎవరినీ వదలం

**(మొదటి పేజీ తరువాయి)**

మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని మంత్రి కమిటీకి సూచించారు. అక్రమాల వెనుక ఉన్న ప్రతి ఒక్కరి పాత్రను వెలుగులోకి తీసుకువస్తా మని మంత్రి శ్రీనివాస రెడ్డి అన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని గత ప్రభు త్వంలోని పెద్దలు కుట్రపూరితంగా ప్రభుత్వ భూములను కాజేశారని ఆరోపిం చారు. ఈ అక్రమాలపై కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో సిద్దిపేట, సిరిసిల్ల జిల్లా ల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించగా, అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక నివేదికలో స్పష్టమైందన్నారు. నివేదిక ఆధారంగా రాష్ట్రంలో మిగిలిన 31 జిల్లాల్లోనూ ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**అక్రమాలపై తొమ్మిది జిల్లాల్లోని 48 మందిపై క్రిమినల్ కేసులు..**

ఈ అక్రమాలపై ఇప్పటికే తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో 48 మందిపై క్రిమి నల్ కేసులు నమోదు చేసినట్లు మంత్రి తెలిపారు. ఆనాటి ప్రభుత్వం ఎలాంటి ముందుచూపు లేకుండా ధరణి పోర్టల్ను తీసుకువచ్చిందని, దాని లోపాలను ఉప యోగించుకుని కొందరు అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి వెంటనే ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతిపక్ష నేతలు ధరణి అవినీతి వెయ్యి కోట్లు, పది వేల కోట్లు అంటూ ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి మండిప డ్డారు. నోటికొచ్చినట్టు ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

**సర్వేయర్లకు లైసెన్సులు.. :** ఖమ్మం జిల్లాలో శిక్షణ పొందిన సర్వేయర్లకు ఆది వారం లైసెన్సులు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే మొదటి విడ తలో నాలుగు వేల మందికి లైసెన్సులు జారీ కాగా, రెండో విడతలో మరో రెండు వేల మందికి ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో లైసెన్సులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ లైసెన్స్‌లు సర్వేయర్‌లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తా మని తెలిపారు. సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంటెలిజెన్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు డిఐజి ఎం.సుభాషిణి, సిఎంపిఆర్ఓ మక రంద్, ఎసిబి ఎస్‌పి సింధుశర్మ, సైబర్ క్రైమ్ డిఎస్‌పి ఎ. సంపత్, ఎన్ఐసి ప్రతినిధి శ్రీనివాస్, హోంశాఖ సలహాదారు పి.శరత్ కుమార్ పాల్గొన్నారు.

**అధికారంలో ఉన్నట్లే ప్రవర్తిస్తున్న ప్రతిపక్షం.. ;** అనంతరం మీడియా ప్రతినిధు లతో ఇష్టాగోష్టిగా మంత్రి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కెటిఆర్ మాట్లాడుతున్న భాష సరిగా లేదని, మతిలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలను తాను వ్యక్తిగతంగా రిఫరెండంగా భావిస్తు న్నానన్నారు. గతంలో జిల్లాల ఏర్పాటులో శాస్త్రీయత లేకపోవడంతోనే సమస్యలు తలెత్తాయని, ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ప్రజామోదంతో జిల్లాల పునర్వ్యవ స్థీకరణ చేస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీ బట్టకాల్చి మీద వేయడమే పనిగా పెట్టుకుందని, తమ రెండేళ్ల పాలనలో ఏ తప్పు జరిగిందో చెప్పాలని సవాల్ విసి రారు. ఇంకా అధికారంలో ఉన్నట్లే ప్రతిపక్షం ప్రవర్తిస్తోందని, అధికారంలోకి వస్తా మనే పగటి కలలు కంటోందని విమర్శించారు.

## విచారణకు సిద్ధం (మొదటి పేజీ తరువాయి)

సింగరేణిలో పనిచేస్తున్న దాదాపు 42 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు, 30 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా మీడి యాలో తనపైన, సింగరేణిపై వస్తున్న వార్తలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వార్తలు తనను ఆవేదనకు గురిచేశాయన్నారు.సింగరే ణిపై గద్దలను, పెద్దలను వాలనివ్వను, తాను మండుటెండలో పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహించి సింగరేణి గనులను సందర్శించా నని, సింగరేణి కార్మికుల రక్తం, స్వేదంతో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని, ఇటువంటి బొగ్గు సంపదపై ఎటువంటి రాబందులు, గద్దలు, పెద్దలను వాలకుండా చూడడమే తన కర్తవ్యమని డిప్యూటీ సిఎం చెప్పారు. సింగ రేణి బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచుకోవాల్సిన అవసరం అత్యంత కీలక మని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. గత పదేళ్లలో కొత్త బొగ్గు గనుల అభివృద్ధిలో తగిన ప్రయత్నాలు జరగకపోవడం వల్ల భవిష్యత్తులో ఉత్పత్తి, ఆదాయం తగ్గి వేలాది కుటుంబాల ఉపాధి ప్రమాదంలో పడే పరి స్థితి ఉందని ఆయన హెచ్చరించారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం సింగరేణిపై తప్పుడు ప్రచారాలు చేయవద్దని డిప్యూటీ సిఎం విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, సింగరేణి మేనేజ్‌మెంట్, కార్మికులు పూర్తి అంకితభా వంతో సంస్థ భవిష్యత్తును కాపాడుతారని స్పష్టం చేశారు. గత 40 ఏళ్లుగా ఉన్నత విలువలతో తాను పనిచేస్తున్నానని, తన వ్యక్తిత్వ హననానికి మీడి యాలో వార్తలు వస్తున్నాయని, అందుకే వాస్తవాలు వివరించానన్నారు. మీడియాలో వచ్చిన వార్తలు అవాస్తవమని తిరిగి ప్రజలకు వివరించాలని, లేనట్లయితే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని ఉన్నత విలువ లతో పనిచేస్తున్నానని, తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనుకుంటే చూస్తూ ఊరుకోనని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు.

**సైట్ విజిట్ నిబంధన కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టింది కాదు**

సింగరేణిలో టెండర్లు, వాటికి సంబంధించిన టెండర్లు కానీ వాటికి సంబం ధించిన ఫైళ్లు గానీ తన వద్దకు గానీ రాష్ట్ర ప్రభుత్వం వద్దకు రావని, అన్ని నిర్ణయాలు సంస్థలో అమలులో ఉన్న విధివిధానాలు, నిబంధనల ప్రకా రమే స్వతంత్రంగా తీసుకుంటారని, రాజకీయ జోక్యానికి ఎక్కడా అవ కాశం లేదని డిప్యూటీ సిఎం స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ నైనీ బొగ్గు బ్లాకు కాంట్రాక్ట్ విషయంలో కాంట్రాక్టర్లు ముందుగా సైట్ విజిట్ చేయా లని, ఆ మేరకు గని అధికారుల నుంచి సైట్ విజిట్ సర్టిఫికెట్ పొందితేనే కాంట్రాక్టులో బిడ్డింగ్ చేయడానికి అర్హత కల్పిస్తూ తాను కొత్త నిబంధన పెట్టినట్లు వార్తలు వచ్చాయని, ఈ నిబంధన దేశంలో మరెక్కడా లేదని, కేవలం కొందరు భట్టి విక్రమార్కకు చెందిన వారికి కాంట్రాక్టు అప్పగించ డానికే ఇలా చేశారని కట్టు కథనాలను అల్లి వార్త ప్రచురించారని విమర్శిం చారు. సైట్ విజిట్ చేయటం అనేది కేవలం సింగరేణిలో మాత్రమే ఉన్న దని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టింది అంత కంటే కాదని రుజువులతో వివరించారు. 2018, 2021, 2023లో కోలిండియా అను బంధ సంస్థ అయిన సిఎంపిడిఐఎల్ రూపొందించిన సింగరేణి టెండర్ డాక్యుమెంట్‌లో, ఇతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ఎండిసి, ఐఐటీ, ఐఐఎం, ఫైనాన్స్ విభాగం, డిఫెన్స్ విభాగం, గుజరాత్ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర చాలా కంపెనీల్లో చాలా ఏళ్లుగా ఉన్నట్లు ఆ కంపెనీలకు సంబంధించిన టెండర్ లేఖలను మీడియా సమావేశంలో చూపించారు. కోల్ ఇండియాకు అనుబంధ సంస్థ అయిన సిఎండిపిఐఎల్ వారు సింగరేణి సంస్థకు సూచించిన టెండర్ నిబంధనలలో సైట్ విజిట్ జరపడం తప్పనిసరి అని పేర్కొన్నదని, సిఎంపిడిఐఎల్ నిబంధన మేరకే సింగరేణి సంస్థ 2018 నుంచి ఈ నిబంధనను పాటిస్తూ వస్తుందన్నారు. ఈ నిబంధన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా పొందుపరిచార నేది పూర్తి అవాస్తవమని, ఇది దేశవ్యాప్తంగా ఉన్న నిబంధన అని, తాము కొత్తగా రూపొందించిందికాదని స్పష్టం చేశారు.

డీజిల్ సరఫరాను కాంట్రాక్టర్లకు అప్పగించింది బిఆర్ఎస్ ప్రభుత్వమే సిం గరేణిలో డీజిల్ సరఫరాను కాంట్రాక్టర్లకే అప్పగించడం ద్వారా మరో కుంభకోణానికి తెరలేపారన్న హరీశ్ రావు ఆరోపణలను డిప్యూటీ సిఎం ఖండించారు. డీజిల్ సరఫరా విధానంలో మార్పులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరగలేదని, 2022లోనే అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఈ విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు. జిఎస్‌టి విధాన మార్పులు, డీజిల్ దొంగతనాలు నివారించడానికే ఈ నిర్ణయం తీసుకు న్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కాంట్రాక్టుల్లోనూ ఈ పద్ధతే అమలులో ఉందన్న విషయాన్ని గుర్తుచేశారు.

# తప్పు చేయకుంటే భయపడుతున్నారెందుకు?

హరీశ్‌రావు, కెటిఆర్‌ను ప్రశ్నించిన మంత్రి జూపల్లి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** అధికారంలో ఉండగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కెటిఆర్, హరీశ్ రావు ఇప్పుడు తగదునమ్మా అంటూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు కౌంటర్ ఇచ్చారు. ప్రజాభవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమను రాజకీయ కక్షతో వేధిస్తున్నదని కెటిఆర్, హరీశ్ రావు మాట్లాడుతున్నారని మీపై నిజంగానే కక్ష సాధింపే చేయాల్సి వస్తే మరో సెక్షన్ కింద నోటీసులు ఇచ్చి అరెస్టు చేసేవారం కదా అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మిమ్మల్ని కేవలం 160 సెక్షన్ కింద సాక్షులుగా మాత్రమే నోటీసులు ఇచ్చారని గుర్తించుకోవాలన్నారు. నిజంగానే ఫోన్ ట్యాపింగ్‌లో మీరు ఎలాంటి తప్పు చేయకుంటే ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. అధికారంలో ఉండగా ఏం చేయాల్సిందంతా చేసి ఇప్పుడు దిగజారి మాట్లాడితే చెల్లుబాటు కాదన్నారు. బిఆర్ఎస్ నేతల తీరు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటా అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు.

**చట్టానికి ఎవరూ అతీతులు కాదు..**

నేను ఎంతో మంది ముఖ్యమంత్రులతో పని చేశానని వారి హయాంలో వినబడని ఫోన్ ట్యాపింగ్ అంశం బిఆర్ఎస్ హయాంలోనే ఎందుకు తెరపైకి వచ్చిందని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. గతంలో తమ ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి, బూర నర్సయ్య గౌడ్ వంటి వారు మాట్లాడారని చివరకు మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సైతం తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించారన్నారు. గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ జరగకపోతే ప్రభాకర్ రావు అందుబాటులో లేకుండా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు అంతా చట్టప్రకారం జరుగుతోందన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతోందని చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరు పాత్రధారులు? ఎవరు సూత్రధారులు అన్నది విచారణ జరుగుతోందన్నారు. మీరు ఎన్ని అవినీతి, అప్రజాస్వామిక చర్యలు చేసినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు ఉండాలా? ప్రభుత్వం విచారణ జరిపించవద్దా అని నిలదీశారు.

# ప్రవీణ్‌కుమార్‌కు సజ్జనార్ నోటీసులు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు సిట్ అధికారి, సిపి సజ్జనార్ నోటీసులు పంపించారు. 'నాపై ఏడు కేసులు ఉన్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. నాపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలి. రెండురోజుల్లో ఆధారాలు ఇవ్వకపోతే క్రిమినల్ చర్యలు తప్పవు' అని సజ్జనార్ హెచ్చరించారు. కాగా, శుక్రవారం మధ్యాహ్నం తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఒక పోలీస్ అధికారిగా ఫోన్ ట్యాపింగ్ విషయం తనకు తెలుసని, అత్యంత గోప్యంగా ఉంచాల్సిన ఈ అంశాన్ని రేవంత్ రెడ్డి బజారున పడేశారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించేందుకు అక్రమ సిట్‌ను ఏర్పాటు చేశారన్నారు. సజ్జనార్ సిట్ అధికారిగా ఉన్నారని, ఆయనపై ఏడు కేసులు ఉన్నాయని, ఆయన సిట్ చీఫ్‌గా ఉండడం ఏంటన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును విచారించే నైతిక హక్కు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, డిజిపి శివధర్‌రెడ్డి ఇద్దరికీ లేదని ప్రవీణ్ కుమార్ అన్నారు. దీంతో తాజాగా స్పందించిన సజ్జనార్ తనపై ఉన్న ఏడు కేసుల వివరాలు ఇవ్వాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

# యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమిద్దాం

ఎఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా పిలుపు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలకు సంసిద్ధం కావాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ సిన్హా పిలుపునిచ్చారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశం శనివారం హిమాయత్ నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో జిల్లా రాష్ట్ర అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రోషన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రోషన్ కుమార్ సిన్హా మాట్లాడుతూ నరేంద్రమోదీ అనుసరిస్తున్న విధానాలతో దేశం 100 ఏళ్లు వెనక్కి తీసుకొనేలా పరిస్థితి నెలకొందన్నారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పనిచేస్తున్న ఎన్‌డిఎ ప్రభుత్వం తెరలేపిన నీచ కుటిల రాజకీయాలను దేశ యువత, పౌరులు తిప్పికొట్టాలని కోరారు. దేశ పౌరులకు అందించాల్సిన సంక్షేమ ఫలాలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రధాన మోదీ కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తుండడంతో ఆ సంస్థలన్నీ దేశ అభివృద్ధి కన్నా వారి స్వలాభ ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారే తప్ప, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఉచిత విద్య.... ఆర్టికల్ 39, 41 ప్రకారం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆర్టికల్ 47 ప్రకారం ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటం వంటి హక్కులను అమలు చేయాల్సి ఉండగా, పాలకులు నిర్లక్ష్యంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సూత్రాలకు తూట్లు పొడుస్తున్నారని వారు ధ్వజమెత్తారు. మోదీ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని బలవంతంగా దేశంలో మత ఉన్మాదం అనే కాషాయ విష బీజాలను విద్యార్థులు, యువత మెదలల్లో చొప్పించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఇది సమాజానికి హానికరమన్నారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లోపే ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ కార్యనిర్వాహక అధ్యక్షులు నెర్లకంటి శ్రీకాంత్, ఆఫీస్ బేరర్స్ టి.సత్యప్రసాద్, కొండల్ చేపూరి, బిజ్జ శ్రీనివాసులు, పేరబోయిన మహేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.బాలక్రిష్ణ, సల్మాన్ బేగ్, ఎండీ.కుతూబ్, పి.శివకుమార్, రాజ్‌కుమార్, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్, శ్రీకాంత్, ఆంజనేయులు, కళ్యాణ్, శేఖర్, వెంకటేష్, భగత్ సింగ్, మధుకర్, మహేష్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని దోచుకున్న కాంగ్రెస్, బిఆర్ఎస్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఒకదానికొకటి సహకరించుకుంటూ రాష్ట్రాన్ని, సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. సింగరేణి సంస్థను గత కెసిఆర్ ప్రభుత్వం తన కుటుంబ స్వార్థం కోసం వాడుకుందని ఆరోపించారు. 2014 నుండి సింగరేణిలో జరిగిన గనుల కేటాయింపులు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో రికార్డులు తారుమారయ్యే ప్రమాదం ఉందన్నారు. 'ఫోన్ ట్యాపింగ్ చేసిన దొంగలను సాక్షులుగా పిలవడం ఏంటి?, కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులకు కాంగ్రెస్ క్లీన్‌చిట్ ఇవ్వాలని చూస్తోందా?' అని బండి సంజయ్ ప్రశ్నించారు.

# ఎంజినరేగాను నాశనం చేయాలని చూస్తోంది

'ఎంజినరేగా బచావో సంగ్రామ్ యాత్ర'లో వి.హనుమంతరావు




**ప్రజాపక్షం/హైదరాబాద్:** మోదీ ప్రభుత్వం ఎంజినరేగా ఆత్మను నాశనం చేయాలని చూస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు అన్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధిని డిమాండ్ చేసే చట్టబద్ధ హక్కును, కేంద్రం నియంత్రించే ఉపకారంగా మార్చుతోందని, ఇది ప్రజాస్వామ్యంలో అంగీకరించలేమని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజినరేగా)ను నిర్వీర్యం చేస్తోందన్న ఆరోపణలపై నిరసనగా, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) మూడు రోజుల పాటు సాగే 'ఎంజినరేగా బచావో సంగ్రామ్ యాత్ర'ను శనివారం ప్రారంభించింది. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా ఈ యాత్రను చార్మినార్ నుంచి పురానాపుల్ వరకు, యాకుత్‌పురాలోని సింగరేణి కాలనీ నుంచి సంతోష్‌నగర్ ఎక్స్‌రోడ్స్ వరకు పాదయాత్ర నిర్వహించారు. హైదరాబాద్ డిసిసి అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా నేతృత్వంలో సాగుతున్న ఈ యాత్రలో ఎఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్, మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావుతో పాటు కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్‌లు రాజేష్ కుమార్ పులిపాటి (బహదూర్‌పురా), బి.నాగేశ్ (చంద్రాయణగుట్ట), మొహమ్మద్ ముజీబుల్లా షరీఫ్ (చార్మినార్), షేక్ అక్బర్ (మలక్‌పేట్), కె.రవి రాజ్ (యాకుత్‌పురా) పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ ర్యాలీ నగరంలోని చార్మినార్, యాకుత్‌పురా, బహదూర్‌పురా, చంద్రాయణగుట్ట, మలక్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగి, జనవరి 26న ముగుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్ మాట్లాడుతూ కొత్త విధానంలో వేతన భద్రత లేకపోవడంతో, కనీస వేతనాలపై ఆధారపడే కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. హైదరాబాద్ డిసిసి అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ద్వారా వికేంద్రీకృతంగా అమలైనదే ఎంజినరేగా బలమని తెలిపారు. కానీ, ఆ అధికారాలు తీసేసి కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. ఈ నిరసనలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, మాజీ పిసిసి కార్యదర్శి భీమ్ అర్జున్ రెడ్డి, కె. రవిరాజ్, మామిడి కృష్ణ కుమార్, అల్లం భాస్కర్, మల్లికార్జున్, అబ్దుల్ ఖదీర్, యూసుఫ్ దానిష్, మహమ్మద్ అబ్దుల్ ఘనీ, మొహమ్మద్ ముస్తఫా, సయ్యద్ దిలావర్ హుస్సేన్, అరుణ్ ఠాకూర్, శంకర్ నాయక్, శ్రీనివాస్ వాల్మీకి, రంగ శ్రీకాంత్ గౌడ్, అలేవాలు, ఇందివేలు, శేషు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను పురస్కరించుకుని శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొంగు నడుంకు కట్టి, కొడవళ్లు చేతబట్టి వెట్టి, స్త్రీ విముక్తి సాగించిన ఉద్యమాలు మొదల్కొని నేడు స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాల ఘట్టాలతో కూడిన చిత్ర మాలికలతో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే ప్రారంభించారు. ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ హాల్‌ను ఐద్వా కోశాధికారి ఎస్.పుణ్యవతి, సాయుధ పోరాటాల చిత్రమాలిక హాల్‌ను సుధా సింధూరస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై కొనసాగుతున్న వివక్ష, దాడులు, చట్టబద్ధంగా వారికి రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన, సుప్రీంకోర్టు నిర్దేశించిన సమాన పనికి సమాన వేతనం, వితంతు పెన్షన్లు, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు తదితర అంశాలపై మహాసభలో చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జాతీయ అధ్యక్షురాలు టీచర్, రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణ జ్యోతి, ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సహాయ కార్యదర్శులు కె.ఎన్.ఆశాలత, బుగ్గవీటి సరళ తదితరులు పాల్గొన్నారు.

**మహిళలు, దళితులు, మైనార్టీలు, పేదలలో అభద్రత భావం పెరిగింది : పి.కె.శ్రీమతి**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, దళితులు, మైనార్టీలు, పేద వర్గాల్లో అభద్రతాభావం పెరిగిందని ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పి.కె.శ్రీమతి అన్నారు. హైదరాబాద్ 14వ ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్న ఆర్‌టిసి కల్యాణమండపంలో మీడియా సెంటర్‌ను శ్రీమతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు, కూలీలు, కార్మికులు, పేదలు, మహిళల సమస్యల పరిష్కారం కోసం ఐద్వా బలమైన ఉద్యమాలు చేసిందనీ, భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని అన్నారు. తెలంగాణ గడ్డపై బలమైన ప్రజా ఉద్యమాలు జరిగాయనీ, ఐద్వా వ్యవస్థాపక నాయకురాలు మల్లు స్వరాజ్యం ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలుగా సుదీర్ఘకాలం సేవలందించారని గుర్తు చేశారు. సమానత్వం, మహిళా సాధికారితకు మీడియా సహకరించాలని, ఐద్వా కార్యక్రమాలకు మీడియా మద్దతివ్వాలని శ్రీమతి కోరారు. ఐద్వా మహాసభల ఆహ్వానసంఘం అధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తొలిసారిగా జరుగుతున్న ఐద్వా అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి, ప్రధాన కార్యదర్శి మల్లూ లక్ష్మి పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

అవినీతికి తావివ్వొద్దు
హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి.పి. గౌతం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మరింత విస్తృతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేలా అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లో పథకం పురోగతిని స్థానిక ప్రజాప్రతినిధులకు వివరించాలని, ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడంలో ఎమ్మెల్యేల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శనివారం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు, డిప్యూటీ ఇంజనీర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పురోగతిని బట్టి మార్చి నాటికి లక్ష ఇండ్లను పూర్తి చేయగలమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసిన ఆయన, ఇదే ఉత్సాహంతో మంజూరైన అన్ని ఇండ్లను పూర్తి చేయాలని సూచించారు. పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వులపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, అదే సమయంలో ప్రజలకు కూడా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటి నిర్మాణ పురోగతి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉందని, ఎక్కడైనా పనులు మందగిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షలతోనే సరైన ప్రణాళికతో ఇళ్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు ఇంజనీరింగ్ విభాగం మార్గనిర్దేశం చేయాలని, పిడిలు, డిఈలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా అవినీతి ఆరోపణలు వచ్చినట్లయితే ఏమాత్రం ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో వివిధ దశల్లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి, అలాట్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కాలనీల్లో మౌలిక వసతుల కల్పన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి సెప్టెంబరు నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ కన్సల్టెంట్ డాక్టర్ ఎస్.ఈశ్వరయ్య, చీఫ్ ఇంజనీర్ ఎం. చైతన్యకుమార్, విజిలెన్స్ ఆఫీసర్ పి.బలరాం, జనరల్ మేనేజర్లు బి.మమత, ఎం.శ్రీదేవి, సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.విజయకుమార్ పాల్గొన్నారు.

# జలవిహార్ ఘనంగా అరైవ్ అలైవ్

పాల్గొన్న సినీ నటుడు నిఖిల్ సిద్ధార్థ్, జాయింట్ సిపి జోయెల్ డేవిస్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టి, వాహనదారులలో రహదారి భద్రతపై చైతన్యం నింపే లక్ష్యంతో ఖైరతాబాద్, సికింద్రాబాద్ ట్రాఫిక్ జోన్ల సంయుక్త ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని శనివారం జలవిహార్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) జోయెల్ డేవిస్, విశిష్ట అతిథిగా సినీ నటుడు నిఖిల్ సిద్ధార్థ్, గౌరవ అతిథిగా ట్రాఫిక్1 డిసిపి అవినాష్ కుమార్ పాల్గొన్నారు. రహదారి వినియోగదారుల భద్రతను కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన 300 బైక్‌ల భారీ ర్యాలీని అతిథులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి ఆందె రాములు, ఎసిపి ఎస్.మోహన్ కుమార్, ఎ.శ్రీనివాస్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోయెల్ డేవిస్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్లను ధరించాలని, వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అవినాష్ కుమార్ మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. లైసెన్స్‌తో పాటు నైపుణ్యం ఉన్నప్పుడే వాహనం నడపాలని సూచించారు. నిఖిల్ సిద్ధార్థ్ మాట్లాడుతూ రహదారి భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత అని, ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రమాదాలను తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్, సికింద్రాబాద్ ట్రాఫిక్ జోన్ల సిబ్బంది, ఎన్‌సిసి విద్యార్థులు, సిఆర్‌టి బైక్ రైడర్స్ అసోసియేషన్ సభ్యులతోపాటు భారీసంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
**జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ కార్యాలయం, పిఐయు డివిజన్, నల్లగొండ.**
షార్ట్ టెండర్ ప్రకటన
Lr.No. D3/Tenders/07/2025-26/DPRENLG తేదీ: 23.01.2026
నల్లగొండ జిల్లా, పిఐయు నల్లగొండ డివిజన్‌లోని నల్లగొండ పట్టణంలో రూ.36.00 లక్షల మొత్తం అంచనా వ్యయంతో కూడిన (7) పనుల కోసం క్రింద సంతకం చేసిన వారు టెండర్లను ఆహ్వానిస్తున్నారు. **దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ:** 29.01.2026, **టెండర్ షెడ్యూల్స్ జారీ చేసే తేదీ:** 30.01.2026, **టెండర్ స్వీకరణ మరియు తెరచు తేదీ:** 31.01.2026. మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్, పిఐయు నల్లగొండ కార్యాలయం, (జెడ్.పి.పి. కాంప్లెక్స్, 2వ అంతస్తు), మున్సిపల్ కార్యాలయం ఎదురుగా, నల్లగొండ పట్టణం.
సంతకం/- జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్, పి.ఐ.యు., :: నల్లగొండ.
DIPR R.O. No. : 14498-PP/CL/ADVT/1/2025-26, Date: 24-01-2026



**పురపాలక సంఘ కార్యాలయము- దుబ్బాక, జిల్లా :: సిద్దిపేట**
No. E1/18/NAG/2026 టెండర్ ప్రకటన తేదీ: 24.01.2026
దుబ్బాక పురపాలక సంఘం నకు, 1). Supply and Delivery of Motors, Electrical & Water supply Equipment and spare parts in various wards in Dubbak Municipality under 15th FC (Tied Grant) కొరకు రూ: 10.00 లక్షలు, మరియు 2). Supply and Delivery of Motor spare parts and Maintenance of existing motors in various words in Dubbak Municipality under General Fund కొరకు రూ 4.00 లక్షలు, మంజూరీ కాబడినవి. ఇట్టి పనులు చేపట్టుటకు మొత్తం (02 Works) రూ: 14.00 లక్షలు మంజూరీ కాబడినవి. ఇట్టి పనులు నిర్వహించుటకు పనులను చేపట్టుటకు ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్ ఆహ్వానించనైనది.

| | | |
|---|---|---|
| 1. | బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ: | 24.01.2026 11.00 A.M. |
| 2. | బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ చివరి తేదీ: | 28.01.2026 4.00 P.M. |
| 3. | బిడ్ వ్యాలిడిటి పీరియడ్ | 90 Days |
| 4. | వివరములకు సంప్రదించు ఫోన్ నెం. | 9390988378, 9391495430, |

పైన తెలిపిన పనులకు టెండర్ ద్వారా ఆహ్వానించనైనది. తదుపరి వివరాలకు ఈ ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.eprocurment.telangana.gov.in సంప్రదించగలరు.
సం/- కమీషనర్, పురపాలక సంఘం, దుబ్బాక.
DIPR R.O. No. : 14332-PP/CL/ADVT/1/2025-26, Date: 24-01-2026



**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
ఇఇ-II, సర్కిల్-44, మెట్టుగూడ, సికింద్రాబాద్ జోన్.
కొటేషన్స్ పొందడానికి ప్రకటన
Sealed Quotation Notice No.01/EE-II/Cir-44/SBZ/GHMC/2025-26 తేదీ: 23.01.2026
క్ర.సం.1, క్రింద పేర్కొన్న వస్తువుల కోసం ప్రొఫెషనల్ / అధీకృత డీలర్లు / ఏజెన్సీలు మొదలైన వారి నుండి **సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనది:** ఇన్‌చార్జ్ ఇంజనీర్ నిర్దేశించిన విధంగా SWD క్యాచ్‌పిట్ల డీసిల్టింగ్ కోసం హైడ్రాలిక్ సిల్ట్ గ్రాబర్‌ను నియమించుకోవడానికి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనది. **బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ & సమయం / బిడ్ సమర్పణకు ఆఖరి తేదీ & సమయం:** 24.01.2026న మ.12.00గం.ల నుండి 28.01.2026న మ.12.00గం.ల వరకు, **సీల్ వేసిన కొటేషన్లు దాఖలు చేయవలసిన కార్యాలయం:** ఇ.ఇ., సర్కిల్-44, మెట్టుగూడ, జిహెచ్‌ఎంసి. 28.01.2026న మ.12.00గం.లకు లేదా అంతకుముందు. సెల్ నెం. 9704405076. **సంప్రదించవలసిన అధికారి చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-44, సికింద్రాబాద్ జోన్, జిహెచ్‌ఎంసి. మరిన్ని వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, సర్కిల్-44, మెట్టుగూడ, సికింద్రాబాద్ జోన్, జిహెచ్‌ఎంసి (సిటీ సివిల్ కోర్టు ఎదురుగా, వెస్ట్ మారేడ్‌పల్లి, 500026) నందు పొందవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-44, మెట్టుగూడ, ఎస్‌బిజెడ్, జిహెచ్‌ఎంసి.
DIPR R.O. No. : 14370-PP/CL/ADVT/1/2025-26, Date: 24-01-2026





# పునరావాసంతో ప్రశాంత జీవనం

8 మంది మావోయిస్టుల లొంగుబాటు : సిపి అంబర్ కిషోర్ ఝా

**ప్రజాపక్షం/గోదావరిఖని :** లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందజేస్తామని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం సిపి ఎదుట నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కొరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు లొంగిపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్న సహాయ, సహకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణ గురించి తెలుసుకొని తాము కూడ కుటుంబసభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడిపేందుకు నిర్ణయించుకొని సిపి ఎదుట లొంగిపోయినట్లు వారు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం, చెగ్యాం గ్రామానికి చెందిన ధర్మాజీ శ్రీకాంత్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంపూర్ గ్రామానికి చెందిన పొడియం కాములు, ముడియం జోగ, కుంజం లక్కె, మోదం భీమ, కుంజం ఉంగా, ముడికం సుక్రం, ముడియం మంగు ఉన్నారు. వీరందరూ ప్రధానంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించినట్లు సిపి తెలిపారు. అజ్ఞాతంలో ఉన్న ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మావోయిస్టులు కూడ వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నట్లు సీపీ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి(అడ్మిన్) శ్రీనివాస్, ఏసీపీ(ఏఆర్) ప్రతాప్, ఇన్స్‌పెక్టర్లు రాజేంద్రప్రసాద్, భీమేష్, ఆర్ఐ శేఖర్, ఆర్ఎస్ఐ వెంకట్, శివలు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి/మొగుళ్లపల్లి :** రైతులను రాజులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మొగుళ్లపల్లి మండలం పాత ఇస్సిపేట గ్రామంలో 13 కోట్ల 50 లక్షల వ్యయంతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మార్కెట్ గోదాం నిర్మాణానికి మంత్రి నాగేశ్వరరావు, ఎంపీ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఎకరాలు పామాయిల్ సాగుకు అనుకూలమైన భూములు ఉన్నాయన్నారు. రైతులు జిల్లాలో ఆశించిన స్థాయిలో పామాయిల్ సాగు జరగడం లేదని అన్నారు. పామాయిల్ పంటకు మద్దతు ధర లభిస్తుందని ఇప్పటికే టన్నుకు 20 వేలు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.

**మహిళా స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ**

గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళ స్వయం సహాయక సంఘాలకు స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంపిణీ చేశారు. పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మార్కెట్ గోదాం ల నిర్మాణం రైతులకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటలకు సరైన మార్కెట్ ధరలు లభించని పక్షంలో పంట నిల్వ చేసుకునే సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు వరి, మిర్చి, పత్తి అధికంగా సాగు చేస్తుంటారని తెలిపారు. చిట్యాల, జడల్‌పేటలో అదనపు గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. బుద్ధారం ప్రాంతంలో కూడా 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ఈ ప్రాంత రైతులకు మార్కెట్ గోదాం నిర్మాణం వల్ల పంట నిల్వ, విక్రయ సౌకర్యాలు మెరుగవుతాయని, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్, డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, డీఆర్‌డీఓ బాలకృష్ణ, డిఎఓ బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్, ఎంఆర్‌ఓ సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, మొగుళ్ళపల్లి పిఎసిఎస్ చైర్మన్ నర్సింగరావు, పాత ఈశ్వర్ ఇసి పేట సర్పంచ్ గట్టయ్య, ఇసిపేట ముకుంద రెడ్డి లతోపాటు అధికారులు, సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ : సర్కిల్-17, జల్‌పల్లి.**
టెండర్ ప్రకటన
NIT No.02/EEC-17/JLPY/GHMC/2025-26 తేదీ: 24.01.2026
**పని పేరు:** 6 పనుల కొరకు జిహెచ్‌ఎంసి, జల్‌పల్లి సర్కిల్-17, వార్డు నెం. 63, 64 & 65లోని పైపు డ్రైయిన్లు, బాక్స్ డ్రైయిన్లు మరియు బహిరంగ కాలువలలో ఏటా పూడికతీత పనులు చేపట్టడం...................., జిహెచ్‌ఎంసి, జల్‌పల్లి సర్కిల్-17, వార్డు నెం. 63, 64 & 65లో సిసి మరియు బిటి పనుల ఏర్పాటు, **అంచనా మొత్తం:** రూ.127.50 లక్షలు, **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేదీ & సమయం:** 05.02.2026న మ.03.00గం.ల వరకు. **అధికారి పేరు & చిరునామా:** శ్రీ కె.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జల్‌పల్లి డివిజన్ నెం.17, జిహెచ్‌ఎంసి. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, జల్‌పల్లి, జిహెచ్‌ఎంసి.
DIPR R.O. No. : 14403-PP/CL/ADVT/1/2025-26, Date: 24-01-2026



**మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం :: కల్వకుర్తి**
నాగర్‌కర్నూల్ జిల్లా.
'ఇ'- ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
Tender Notice No. E1/GF/Drain/2025-26/001 తేదీ: 24.01.2026
కల్వకుర్తి మున్సిపాలిటీలో సాధారణ నిధి కింద (1) పని కోసం 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ ద్వారా టెండర్లు ఆహ్వానించబడ్డాయి.

| క్ర.సం. | అంచనా విలువ | రూ. 2.50 లక్షలు |
|---|---|---|
| 1. | పని పేరు: | కల్వకుర్తి మున్సిపాలిటీలోని విద్యానగర్‌లో, జిల్లెల రాములు ఇంటి వద్ద సాధారణ నిధి 2025-26 కింద వర్షపు నీటి సిసి డ్రెయిన్ నిర్మాణం. |
| | బిడ్ సమర్పణ ప్రారంభ తేదీ మరియు సమయం | 27.01.2026 ఉదయం 10:00 గంటలకు |
| | బిడ్ సమర్పణ ముగింపు తేదీ మరియు సమయం | 29.01.2026 సాయంత్రం 04:30 గంటలకు |

మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అయిన www.eprocurement.gov.inలో చూడవచ్చు. బిడ్లను ఆహ్వానించే అధికారి: కమిషనర్, కల్వకుర్తి మున్సిపాలిటీ, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్ నెం. 9110540243, 7331109838.
సం/- కమిషనర్ కల్వకుర్తి మున్సిపాలిటీ
DIPR R.O. No. : 14476-PP/CL/ADVT/1/2025-26, Date: 24-01-2026



## మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం

### మున్సిపల్ కమిషనర్ గణవేణి శ్రీనివాస్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ గణవేణి శ్రీనివాస్ అన్నారు. శనివారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటి ఆదేశాల మేరకు రిటర్నింగ్ ఆఫీసర్లు, ఏఆర్‌వోలకు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. రెవెన్యూ, పోలీసు శాఖల సహకారంతో జోనల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ టీంలను నియమించామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, పట్టణ పరిధిలో 93,020 మంది ఓటర్లు ఉండగా, వార్డుల వారీగా 144 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టణ పరిధిలో 48 వార్డులను 16 వార్డుల చొప్పున మూడు విభాగాలుగా విభజించామన్నారు. కార్యాలయాన్ని ఆనుకొని ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సీ భవన్‌లను నామినేషన్ కేంద్రాలుగా ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో అధికారులు కట్టెబోయిన అంజయ్య, జ్ఞానేశ్వరి, బాలు,కోటయ్య, షెహబాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే దీపాలు ఆరిపోవడం బాధాకరం

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే దీపాలు వృత్తి నిర్వహణలో భాగంగా పాఠశాలకు వస్తున్న క్రమంలో కారు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిభా పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అధ్యక్షతన ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయుల సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు సమాజంలో ఉన్న చెడులు తొలగించి బావి భారతపౌరుల జీవితాల్లో వెలుగులు నింపే దీపాలు ఆరిపోవడం బాధాకరమన్నారు. ఈ మేరకు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కస్తూరిభా ప్రిన్సిపాల్ కల్పన, రావులపల్లి ప్రధానోపాధ్యాయురాలు గీతారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతానన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతులకు చేరో రూ. ఒక లక్ష ఆర్థిక సహాయంతోపాటు గాయపడిన ఉపాధ్యాయులకు రూ.50వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేయడంతోపాటు ప్రభుత్వం తరపున సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో అవగాహన ఒప్పందంతో ముందుకు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాబోయే నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికలో జిల్లా కమిటీ సూచన మేరకు పట్టణంలో కాంగ్రెస్ పార్టీతో అవగాహన ఒప్పందంతో ముందుకు వెళుతామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరాస్వామి స్పష్టం చేశారు. సిపిఐ పట్టణ కమిటీ సమావేశం ముండ్ల ముత్యాలు అధ్యక్షతన జిల్లా కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో శనివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా వీరస్వామి పాల్గొని మాట్లాడుతూ నల్లగొండ మున్సిపల్ ను కార్పొరేషన్‌గా మార్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.పట్టణంలో ప్రజా సమస్య లపై సిపిఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలనీ పిలుపునిచ్చారు.సమావేశంలో పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి,సహాయ కార్యదర్శి వి లెనిన్,ఆర్ టి సి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి నందం, అక్కలయ్య, సుజాత, జె విజయ, దోటీ పాండరీ, యూసుఫ్, సర్దార్, ఆర్ సీతారాములు, కె నారాయణ బొగరి రామ కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఓలు, ఏఆర్ఓలు సహకరించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** రానున్న మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించేలా ఆర్ఓలు, ఏఆర్ఓలు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నియమించబడిన ఆర్ఓలు, ఏఆర్ఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎన్నికలకు నియమించబడిన ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం హ్యాండ్ బుక్ ఆధారంతో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా చదువుకొని తప్పులు లేకుండా సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే నామినేషన్ల స్వీకరణ నుండి పోలింగ్, కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అన్ని అంశాల పట్ల ముందే సంసిద్ధం కావాలని ఇందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, ట్రైనర్లు రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎల్‌ఎఫ్ఎల్ హెచ్‌ఎంల పాత్ర కీలకం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో ప్రాథమిక విద్య బలోపేతానికి ఎల్‌ఎఫ్ఎల్ హెచ్‌ఎంల కృషి కీలకమైందని జిల్లా విద్యాశాఖ అధికారి కె అశోక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో ఎల్‌ఎఫ్ఎల్ హెచ్‌ఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన క్యాలెండర్‌ను ఆయన సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేలా హెచ్‌ఎంలతోపాటు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివి నాయక్, తొగరు రామయ్య, మద్రు శ్రీనివాసరావు, వీరారెడ్డి, నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

# పోలీసు ఫిట్‌తోనే సమాజం ఫిట్

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట :** పోలీసు ఫిట్‌గా ఉన్నప్పుడే సమాజం ఫిట్‌గా ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బందికి వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి కె నరసింహతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యుల సంక్షేమంలో జిల్లా ఎస్పి చొరవ ప్రశంసనీయమని అభినందించారు. విరామం లేకుండా విధులు నిర్వర్తిస్తూ కుటుంబాల ఆరోగ్యం పట్ల, వ్యక్తిగత ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేస్తుంటారన్నారు. పని భారం కారణంగా సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోలేక పోతున్న వారికి, వారి కుటుంబ సభ్యులకు ఇటువంటి ఉచిత మెగా వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమన్నారు. పోలీసుల సంక్షేమం కోసం ఎస్పి ఆధ్వర్యంలో అత్యాధునిక సదుపాయాలతో జిమ్, సెంట్రల్ ప్రొవిజనల్ క్యాంటీన్ ఏర్పాటు, క్రీడా మైదానాలు అభివృద్ధిని గుర్తు చేశారు. జిల్లా ఎస్పి కె నరసింహ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పని ఒత్తిడి, పని భారంతో సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోలేకపోతున్నారని అన్నారు. విధులు నిర్వహిస్తూనే కుటుంబ బాధ్యతలను, వ్యక్తిగత ఆరోగ్యాన్ని శ్రద్ధ వహించాలని తెలిపారు. సరైన సమయంలో దూర ప్రాంతాలకు వెళ్ళి వైద్య పరీక్షలు చేయించుకోలేకపోతున్నారని దీనిలో భాగంగానే సిబ్బంది సంక్షేమ దృష్ట్యా కార్పోరేట్ స్థాయి వైద్య పరీక్షలు శిభిరం ద్వారా అందుబాటులోకి తెచ్చామన్నారు. శిభిరంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, సూర్యాపేట హెల్తీఫై హాస్పటల్ యాజమాన్యం, సూర్యాపేట జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన శిభిరంలో వైద్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు, గుండె పరీక్షలు, కిడ్నీ, కాలేయము, కొలస్ట్రాల్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఆసుపత్రి వైద్యులు గీతాలక్ష్మి, డిఎస్పిలు ప్రసన్నకుమార్, నర్సింహాచారి, సిఐలు వెంకటయ్య, రాజశేఖర్, ఆర్ఐలు ప్రవీణ్ కుమార్, జానయ్య, హెల్తీఫై ఆసుపత్రి నిర్వాహకులు చలపతిరావు, యామా ప్రభాకర్ పాల్గొన్నారు.

# యూరియా ఆన్‌లైన్ యాప్‌తో ఇబ్బందులు పడుతున్నాం

### వెంటనే రద్దు చేయాలని రైతు రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి



**ప్రజాపక్షం/చండూరు:** రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారిన యూరియా ఆన్‌లైన్ యాప్‌ను వెంటనే రద్దు చేసి రైతులకు పాత పద్ధతి ప్రకారమే సరిపడ యూరియాను అందించాలని తెలంగాణ రైతు సంఘం చండూరు మండల కార్యదర్శి బండమీది వెంకన్న డిమాండ్ చేశారు. యూరియా యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్ధార్ కార్యలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండమీది వెంకన్న మాట్లాడుతూ రైతు ఆన్‌లైన్ విధానం చేసుకోవాలంటే స్మార్ట్ ఫోన్ లేకపోవడం, అవగాహన లేకపోవడంతో స్లాట్ బుక్ చేసుకోవడంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు సిహెచ్ ఊషయ్య, మందడి వెంకట్‌రెడ్డి, ఆలేటి జగన్ , చీకడిమామిడి యాదయ్య, వెంకన్న, దాసరి యాదయ్య ,దాసరి రాంబాబు , రాంబాబు పాల్గొన్నారు.



### యుద్ధ ప్రాతిపదిన రైతులకు యూరియా అందించాలి

**ప్రజాపక్షం/మర్రిగూడ :** యాసంగి సీజన్లో వరి నాటు వేసి దాదాపు 20 నుండి 25 రోజులు కావస్తుంది రైతులకు సకాలంలో యూరిమా అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్ అన్నారు.యూరియా ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తాహసిల్దార్‌కి మెమోరడం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా బుర్ర శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలని చెప్పటంతో స్మార్ట్ ఫోన్లో ఉన్న రైతులు యూరియా బుకింగ్ చేసుకుంటే రైతులు ఉన్న గ్రామం కాకుండా చుట్టుపక్కల 15 నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు మీ యూరియా వచ్చిందని మీరు అక్కడికి పోయి తీసుకోమని చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నరసింహ,నిరంజన్, వెంకటయ్య,కొమరయ్య,రంగారెడ్డి,యాదగిరి రెడ్డిలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై సర్వత్రా ఉత్కంఠ

### సూర్యాపేట మున్సిపల్ ఓటర్ జాబితాపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట మున్సిపాలిటిలో ఎన్నికల నిర్వహణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మున్సిపల్ ఎన్నికలకు అధికారులు విడుదల చేసిన తుది ఓటర్ జాబితాలో లోపాలు ఉన్నాయంటూ దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు శనివారం మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో ఆయా రాజకీయ పార్టీల నేతల్లో, ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న దానిపై తర్జన భర్జన పడుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... అధికారులు ప్రకటించిన ఓటర్ల జాబితాలో కుల రిజర్వేషన్లు, వార్డుల వారీగా కేటాయింపుల్లో వ్యత్యాసాలు, డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించలేదని ఆరోపిస్తూ సూర్యాపేట పట్టణానికి చెందిన డి శివప్రసాద్ అనే వ్యక్తి ఈనెల 19వ తేదీన హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయసేన్ రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది ఆర్ శ్రీధర్ వాదన వినిపించగా ప్రభుత్వం, ఎన్నికల సంఘం మున్సిపల్ అధికారుల తరపున కొంతమంది న్యాయవాదులు తమ వాదనలను వినిపించారు. అనంతరం కోర్టు స్పందిస్తూ ఈ అభ్యంతరాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించింది. కుల, వార్డుల రిజర్వేషన్‌ల కేటాయింపుల్లో పిటిషనర్ లేవనెత్తిన లోపాలను వాదించే అవకాశం కల్పించి చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు స్పష్టం చేసింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్య ఆదేశాల ప్రతిని స్వీకరించి 7 రోజులలోపు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని పేర్కొంది. ఈ వ్యవహారాన్ని 20 ఫిబ్రవరి 2026న తిరిగి విచారణ చేపట్టనున్నట్లు చెప్పింది. దీంతో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఓటర్ల తుది జాబితా, కుల రిజర్వేషన్ అంశాలపై కలెక్టర్ తీసుకునే నిర్ణయం ఆధారంగానే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ జారీపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## వారం గడిచినా పెద్దపులి ఆచూకీ ఏదీ?

### భయం గుప్పిట్లో ఇబ్రాహింపురం గ్రామం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో పులి సంచరిస్తూ ఆవులు దూడలపై దాడి చేసి చంపుతున్నా, రాత్రి సమయాల్లో ప్రజలు ప్రయాణిస్తున్న బాటలకు అతి దగ్గర్లోనే సంచరిస్తున్న ఇంతవరకు పులిని కట్టడిచేసే పనులు, గ్రామస్తులను భయం నుంచి కాపాడే చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయని ఇబ్రాహింపురం గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏ రోజు ఎటువైపునవచ్చి పులి దాడి చేస్తుందోనని భయాందోళనలో రైతులు, పరిసరప్రాంత ప్రజలు ఉన్నారు. ఓ వైపు పులి భయంతో గజగజ వణుకుతున్న తరుణంలో ఫారెస్ట్ జిల్లా అధికారులు పులిని ఏమి అనొద్దు, మీ మీద కేసులు ఐతాయి, లోపలేస్తారు అని బెదిరించడం తప్ప, ప్రజలకు భరోసా మీద అంత శ్రద్ధ పెట్టడం లేదని అంటున్నారు. అదిగో పులి అని జాడ తెల్వగానే.. ఫారెస్ట్ అధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేస్తున్నారూ గాని, అటవీ శాఖ ప్రత్యేక టీంల ద్వారా పులిజాడ తెలుసుకొని ప్రజలకు భయం నుండి విముక్తి కల్పించడం లేదని వాపోతున్నారు. వీలైనంత త్వరగా పులి జాడ కనుక్కొని పరిసర ప్రాంతాల ప్రజలకు భయం నుండి విముక్తి కల్పించాలని వేడుకుంటున్నారు. లేని యెడల పెద్దఎత్తున గ్రామ ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## బాలిక సాధికారతతోనే నవసమాజ నిర్మాణం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** బాలిక సాధికారతతోనే నవసమాజ నిర్మాణం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)లో మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా మాట్లాడుతూ బాలికలు అకాశమే హద్దుగా ఎదుగాలన్నారు. బాల్య వివాహాలు అనేవి బాలికల ఎదుగుదలకు శాపాలు అన్నారు. భయం వీడి 1098, చైల్డ్‌లైన్, సఖి కేంద్రాన్ని ఆశ్రయించాలని కోరారు. చట్టం ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుందని బరోసా ఇచ్చారు. డిసిపిఓ రవి కుమార్, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, సఖీ కేంద్రం సిఏ హేమలత, పాఠశాల ఎస్ఓ ఆసియా జబీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహారం అన్నప్రసాదం విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



### ఉమ్మడి జిల్లా జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి హెచ్చరిక

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,పరిశుభ్రమైన సురక్షితమైన ఆహారం అన్నప్రసాదం విషయంలో నిబంధనలను ఉల్లంఘించిన ఎడల ఆహార పరిరక్షణ ప్రమాణాల చట్టం ప్రకారం కఠినంగా శిక్షించబడతారని ఉమ్మడి జిల్లా జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెర్వుగట్టు శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో తనిఖీలు చేపట్టారు.చెర్వుగట్టులో ప్రారంభమైన వార్షిక బ్రాహ్మోత్సవాలలో భక్తులకు నాణ్యమైన, పరిశుభ్రమైన అన్నప్రసాదం,లడ్డు ప్రసాదం అందే విధంగా ఆహార పరిరక్షణ పర్యవేక్షణ తనిఖీలను నిర్వహించారు.ఆలయ ప్రసాదం తయారీ కేంద్రంలో ప్రసాదం తయారీకి సంబంధించిన ముడి పదార్థాల స్వీకరణ,నిల్వ విధానాలు,తయారీ ప్రక్రియలు,పరికరాల శుభ్రత,నీటి వినియోగం,వ్యర్థాల నిర్వహణ,సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత తదితర అన్ని అంశాలను సవివరంగా పరిశీలించారు.భక్తులకు అందిస్తున్న లడ్డూ ,పులిహోరలను బ్యాచ్ వారీగా తనిఖీ చేశారు. ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ మొబైల్ ప్రయోగశాల ద్వారా తక్షణ స్పాట్ పరీక్షలు చేపట్టారు.తనిఖీల సందర్భంగా గమనించిన లోపాలు,మెరుగుపరచాల్సిన అంశాలను నమోదు చేసి, ఆహార భద్రత , పరిశుభ్రతను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన పరిశీలనలు,సవరణ చర్యలను చేపట్టాలని ఆలయ ఈవోకు సూచనలు జారీ చేశారు. బ్రహ్మోత్సవాల కాలమంతా ఆహార నాణ్యతపై కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. గుట్కా పొగాకు లాంటివి నమిలి ఆలయ పరిసర ప్రాంతాలను అపరిశుభ్రం చేయకూడదని హెచ్చరించారు.



## జాన్‌పహాడ్ దర్గా సర్వమత సమ్మేళనానికి ప్రతీక

### మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్

**ప్రజాపక్షం/పాలకవీడు :** జాన్‌పహాడ్ దర్గా సర్వమత సమ్మేళనానికి ప్రతీక అని రాష్ట్ర మైనార్టి సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజస్ శాఖల మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ అన్నారు. శనివారం ఉర్సు సందర్భంగా మండలంలోని జాన్‌పహాడ్ దర్గాను ఆయన దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉర్సు సందర్భంగా దర్గాను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇక్కడికి అన్ని వర్గాల ప్రజలు వస్తారని హిందు, ముస్లీం, సిక్కు, క్రైస్తవులందరూ అందరూ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. అందరి మధ్యకు వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం తన అదృష్టమన్నారు. అల్లా దయ వల్ల అందరూ మంచిగా ఉండాలని కోరారు. దర్గా షరీఫ్ ఇక్కడ గొప్ప మహనీయులు (బుజుర్గాన్ ఏ దీన్) కొలువై ఉన్నారన్నారు. ఉర్స్ ప్రతి ఏటా చాలా బాగా జరుగుతుందని, ఇన్షా అల్లాహ్ వచ్చే ఏడాది కూడా ఇంకా బాగా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ శ్రీనివాసులు, డిఎస్‌పి ప్రసన్న కుమార్, మైనార్టీ సంక్షేమ అధికారి నరసింహరావు, తహశీల్దార్ కమలాకర్, వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ మహబూబ్, ముజవర్ జానీ బాబా, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేలా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేలా ఘనంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఆయన పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. పరేడ్ నిర్వహణ వేదిక, అతిథుల సీటింగ్, జాతీయ జెండా ఆవిష్కరణ ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, విద్యుత్ సరఫరా తదితర అంశాలను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, పోలీసు శాఖ సమన్వయంతో పరేడ్ రిహార్సల్స్ సమయానికి పూర్తిచేయాలని చెప్పారు. పోలీసుల పరేడ్ సాధన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు శకటాల ప్రదర్శన, కార్యక్రమాల సమన్వయం, అతిథులకు అసౌకర్యం కలగకుండా పార్కింగ్, ప్రవేశిక్రమణ మార్గాలు స్పష్టంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. కాగా ఈనెల 26న ఉదయం 9 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించనున్నారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఏఎస్పి రమేష్,స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఐఏఎస్ ఐపిఎస్ అధికారుల ఆదర్శ వివాహం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ఎలాంటి ఆడంబరం లేకుండా రిజిస్టర్ వివాహం చేసుకున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఉన్నత చదువులు చదివి బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న ఎంతో నిరాడంబరంగా చౌటుప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వివాహాన్ని చేసుకుని సమాజానికి సరి కొత్త సందేశాన్ని ఇచ్చారు. చౌటుప్పల్ మండలం లింగారెడ్డి గూడెంకు చెందిన ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి, కడప జిల్లాకు చెందిన ఐఏఎస్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, అతి కొద్దిమంది కుటుంబ సభ్యులు సన్నిహితులు, ఉన్నతాధికారుల సమక్షంలో రిజిస్టర్ కార్యాలయంలో సంతకాలు చేసి పూల దండలు మార్చుకొని ఒకటయ్యారు.

## ప్రజాసేవే పోలీసుల అభిమతం..

### పోలీసులపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఏ రాజకీయ పార్టీ ప్రభుత్వంలో ఉన్న ప్రజాసేవే పోలీసుల అభిమతంగా పోలీసు శాఖ పని చేస్తుందని సూర్యాపేట జిల్లా పోలీసు సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ పట్టణంలో పోలీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాసేవలో ఎలాంటి తారతమ్యం లేకుండా జిల్లా పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తుందని ప్రజల పక్షాన నిలుస్తున్న వారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని గౌరవప్రదమైన స్థాయిలో ఉన్న వారు మాట్లాడే మాటలు కావన్నారు. పోలీసుల మనోభావాలు దెబ్బతినేలా పోలీసు శాఖ ప్రతిష్ట దెబ్బతినేలా అనుచిత వ్యాఖ్యలు తప్పుడు ఆరోపణలు చేసే వారిపై చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీ వారు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారనేది పోలీసు శాఖకు ముఖ్యం కాదని ప్రజల భద్రత, రక్షణ పోలీసు శాఖ లక్ష్యమని తెలిపారు.

## గూడ్స్ రైలు వెళ్తుండగా..పట్టాలపై పేలుడు

### పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలో ఘటన



**చండీగఢ్:** గూడ్స్ రైలు వెళ్తుండగా రైలు పట్టాలపై పేలుడు స ంభవించింది. రైలు పట్టాలు ధ్వంసమయ్యాయి. రైలు ఇం జిన్ దెబ్బతిన్నది. లోకో పైలట్‌కు స్వల్ప గాయాల య్యాయి. రైల్వే పోలీసులు, అధికారులు సంఘటనా స్థలా నికి చేరుకున్నారు. ఈ పేలుడుపై దర్యాప్తు చేస్తున్నారు. పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలో ఈ సంఘటన జరి గింది. శుక్రవారం రాత్రి 9.50 గంటల సమయంలో అమృత్‌సర్‌ఢిల్లీ మార్గంలోని డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌లో గూడ్స్ రైలు వెళ్తున్నది. సిర్హింద్ రైల్వే స్టేషన్ లెవల్ క్రాసింగ్ దాటిన తర్వాత రైలు పట్టాలపై పేలుడు సంభ వించింది. చాలా దూరం వరకు పేలుడు శబ్దం వినిపిం చింది. కాగా, ఈ పేలుడు వల్ల రైలు పట్టాలు ధ్వంసమ య్యాయి. గూడ్స్ రైలు ఇంజిన్ దెబ్బతిన్నది. లోకో పైల ట్‌కు స్వల్ప గాయాలయ్యాయి. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడా ర్‌లో సరుకు రవాణా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు రిపబ్లిక్ డే ముందు రైలు పట్టాలపై పేలుడు జరుగడంతో పోలీసులు, రైల్వే అధికారులు అప్ర మత్తమయ్యారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకు న్నారు. పేలుడు ఘటనపై పలు బృందాలతో దర్యాప్తు చేస్తు న్నారు. ధ్వంసమైన రైలు పట్టాలను సరి చేశారు. ఈ మార్గంలో గూడ్స్ రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.


తెలంగాణా ప్రభుత్వము
కలెక్టర్ కార్యాలయం, హనుమకొండ
రెవెన్యూ (భూ సేకరణ ) శాఖ

కలెక్టర్ ఫైల్ నెం. జి/1341/2107/10 తేది: 20-01-2026
ఆర్.డి.ఒ ఫైల్ నెం. జి2/653/2024 తేది: 06-01-2026
గెజిట్ నెం. 04/HNK/2026 తేది: 22-01-2026

ఫారం - VII
రూఢి ప్రకటన (డిక్లరేషన్)

(చూడుము సబ్ రూల్- 1, రూల్ -25, సెక్షన్-19(1) చట్టం -30/2013)

హనుమకొండ జిల్లా ముల్కనూరు గ్రామము భీమదేవరపల్లి మండల పరిధిలో ఈ దిగువ షెడ్యూల్ నందు చూపబడిన భూమి విస్తీర్ణం (ఎ. 5-34 గుం.ల) భూమి ప్రజా ప్రయోజనార్థమై అనగా MINOR - 9TE of Major 1R ON Distributory-5 on Gouravelly Right Side Main Canal of Gouravelly Canal Project from 0.000 to 1.125km కొరకు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, హనుమకొండ గారు భావిస్తున్నారు కావున ఇట్టి ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యులు

| క్రమ సంఖ్య | సర్వే నంబరు | భూమి రకం (ఖుష్కి / తరి) | భూమి స్వభావం (పట్టా/ప్రభుత్వ/ఇనాం) | సేకరించబడు విస్తీర్ణం (ఎ.గుం.) | పట్టాదారు(ల) పేరు(లు) తండ్రి / భర్త పేరుతో సహా | అనుభవదారు(ల) పేరు(లు) తండ్రి / భర్త పేరుతో సహా / ప్రస్తుతము మొఖ ఉన్నవారు | సంబంధిత విస్తీర్ణం (ఎ.గుం.) | ఇతర వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రామం: ముల్కనూర్ | | మండలం: భీమదేవరపల్లి | | | | జిల్లా: హనుమకొండ | | |
| 1 | 211 | ఖుష్కి | పట్టా | 0-07 | గన్ను రాజేంద్రప్రసాద్ S/o వెంకటయ్య<br>గొల్లపెల్లి లక్ష్మ య్య S/o లింగయ్య<br>గొల్లపెల్లి వీరబద్రయ్య S/o లింగయ్య<br>సువార్త సహవాస సామ్యల్ జిల్లెట్ s/o సువార్త సహవాస సామ్యల్ జిల్లెట్<br>మూకటి రవి S/o కొంరయ్య<br>మారపల్లి సునీత రాణి W/o జాన్<br>గొల్లపల్లి రవీందర్ S/o రాజమొగిలి<br>గిరబోయిన అరుణ W/o కొమురయ్య<br>గొల్లపల్లి భాస్కర్ S/o గొల్లపల్లి వెంకటాద్రి<br>గొల్లపల్లి సదానందం S/o గొల్లపల్లి వెంకటాద్రి<br>గిరబోయిన కొమురయ్య S/o మల్లయ్య<br>ఒడ్నల శిరీష రాణి W/o భీంరామ్ | గన్ను రాజేంద్ర ప్రసాద్ S/o వెంకటయ్య | 0-07 | |
| 2 | 247 | | ప్రభుత్వ | 0-07 | | రోడ్ | 0-07 | |
| 3 | 295 | ఖుష్కి | పట్టా | 1-26 | జక్కుల ఓదెలు S/o మల్లయ్య<br>జక్కుల ఓదెలు S/o మల్లయ్య<br>జక్కుల ఓదెలు S/o మల్లయ్య<br>జక్కుల మొండయ్య S/o మల్లయ్య<br>మొండయ్య S/o మల్లయ్య<br>జక్కుల మొండయ్య S/o మల్లయ్య<br>జక్కుల మొండయ్య S/o మల్లయ్య<br>గిరిబోయిన శోభారాణి W/o రవి<br>దొండ మొగిలి S/o ఐలయ్య<br>దొండ కుమారస్వామి S/o చిన్నరాజయ్య<br>బీనవెన సుజాత W/o సంపత్<br>దొండ కృష్ణ S/o దొండ అయిలయ్య | దొండ అయిలయ్య S/o రాజయ్య | 0-18 | 60 మామిడి చెట్లు 1 డ్రిప్ లైన్ 1 పైప్ లైన్ 2 కొబ్బరి చెట్లు |
| | | | | | | జక్కుల ఓదెలు S/o మల్లయ్య | 0-09 | |
| | | | | | | జక్కల మొండయ్య S/o మల్లయ్య | 0-08 | 1 పైప్‌లైన్ |
| | | | | | | దొండ మల్లయ్య S/o కొముర య్య | 0-06 | 1 పైప్‌లైన్ |
| | | | | | | జక్కుల ఓదెల S/o మల్లయ్య | 0-05 | 1 టేకు చెట్టు, 1 ఉసిరి చెట్టు, 1 పైప్‌లైన్ |
| | | | | | | జక్కల మొండయ్య S/o మల్లయ్య | 0-06 | 1 పైప్‌లైన్ |
| | | | | | | జక్కుల ఓదెలు S/o మల్లయ్య | 0-08 | 1 పైప్‌లైన్ |
| | | | | | | దొండ రాజయ్య S/o కొము రయ్య | 0-06 | 1 పైప్‌లైన్ |
| 4 | 297 | ఖుష్కి | పట్టా | 0-16 | దొండ కనకతార W/o పోచయ్య<br>దొండ రవీందర్ S/oకొంరయ్య<br>దొండ రవీందర్ S/oకొంరయ్య<br>జక్కుల ఓదెలు S/o మల్లయ్య<br>జక్కుల మొండయ్య S/o మల్లయ్య<br>జక్కుల మొండయ్య S/o మల్లయ్య<br>గిరిబోయిన శోభారాణి W/o రవి<br>దొండ కుమారస్వామి చిన్నరాజయ్య<br>దొండ కుమారస్వామి S/o చిన్నరాజయ్య<br>బీనవేణి సుజాత W/o సంపత్<br>బీనవేణి సుజాత W/o సంపత్ | జక్కుల ఓదెలు S/o మల్లయ్య | 0-02 | |
| | | | | | | జక్కుల మొండ య్య S/o మల్లయ్య | 0-10 | |
| | | | | | | జక్కుల ఓదెలు S/o మల్లయ్య | 0-04 | |
| 5 | 292 | ఖుష్కి | పట్టా | 0-16 | జక్కుల రాజు S/oఅయిలయ్య<br>దొంగల కొంరయ్య S/o వెంకట్రాజ<br>దొంగల సత్యనారాయణ S/o మొగిలి<br>దొంగల వేణు S/o మొగిలి<br>జక్కుల అయిలయ్య S/oచంద్రయ్య<br>దొండ మల్లయ్య S/o వీరమల్లు<br>దొండ శ్రీనివాస్ S/o వీరమల్లు<br>దొండ రవి S/oరాజయ్య<br>జక్కుల భాగ్యలక్ష్మి W/o రాజు<br>జక్కుల భాగ్యలక్ష్మి W/o రాజు<br>గుడికందుల రాజయ్య S/o ఓదెలు<br>దొంగల రవీందర్ S/oదొంగల అయిలయ్య | దొంగల సతీష్ S/o మొగిలి | 0-09 | 1 డ్రిప్ పైప్ లైన్ |
| | | | | | | దొంగల వేణు S/o మొగిలి | 0-07 | |
| 6 | 302 | ఖుష్కి | పట్టా | 0-09 | దొండ రవీందర్ S/O కొంరయ్య<br>దొంగల సంపత్ S/o మల్లయ్య | దొంగల వేణు S/o మొగిలి | 0-01 | |
| | | | | | | దొంగల రవీందర్ S/o అయిల య్య | 0-08 | 1 నిమ్మ 10 టేకు 6 మామిడి 3 సపోట 1 వేప చెట్లు 1 పైప్‌లైన్ |
| 7 | 303 | ఖుష్కి | పట్టా | 0-27 | దొంగల మల్లమ్మ W/o మల్లయ్య<br>దొంగల వెంకటయ్య S/o అయిలయ్య | దొంగల రవీందర్S/o అయిలయ్య | 0-03 | 1 తాడి చెట్టు |
| | | | | | | దొంగల సంపత్ S/o మల్లయ్య | 0-14 | 3 మామిడి 2 వేప చెట్లు 1 పైప్‌లైన్ |
| | | | | | | దొంగల వెంకట య్య | 0-08 | |
| | | | | | | దొండ పోచయ్య S/o కొమురయ్య | 0-02 | |
| 8 | 306 | ఖుష్కి | పట్టా | 1-19 3/4 | దొంగల ఐలయ్య S/o అయిలయ్య<br>దొండ పోచయ్య S/o కొంరయ్య<br>దొండ రాజయ్య S/o కొంరయ్య<br>దొండ రాజయ్య S/o కొంరయ్య<br>దొండ కనకతార W/o పోచయ్య<br>దొండ కనకతార W/o పోచయ్య<br>జక్కుల రాజమౌళి<br>దొండ అనిల్ కుమార్ S/oపోచయ్య<br>దొండ అనిల్ కుమార్ S/o పోచయ్య<br>దొండ అనిల్ కుమార్ S/o పోచయ్య<br>గండు రజిత W/oసదానందం | దొండ పోచయ్య S/o కొము రయ్య | 1-19 3/4 | 66 మామిడి చెట్లు, 81 టేకు చెట్లు, 1 పైప్‌లైన్ |
| 9 | 305 | ఖుష్కి | పట్టా | 0-0 1/4 | దొంగల కిరణ్ S/o మొగిలి | దొంగల కిరణ్ S/o మొగిలి | 0-0 1/4 | 3 మామిడి 2 కుంకుడు చెట్లు |
| 10 | 310 | ఖుష్కి | పట్టా | 0-26 | దొండ రవీందర్ S/o కొంరయ్య<br>గండు రాజయ్య S/oఅయిలయ్య<br>గండు రాజయ్య S/oఅయిలయ్య<br>గండు రాజయ్య S/oఅయిలయ్య<br>కొదురుపాక చంద్రమౌళి S/oమల్లయ్య<br>కొదురుపాక చంద్రమౌళి S/oమల్లయ్య<br>కొదురుపాక చంద్రమౌళి S/oమల్లయ్య<br>కొదురుపాక చంద్రమౌళి S/oమల్లయ్య<br>కొదురుపాక రాజమౌళి S/o మల్లయ్య<br>కొదురుపాక రవీందర్ S/oమల్లయ్య<br>కొదురుపాక రవీందర్ S/oమల్లయ్య<br>కొదురుపాక రవీందర్ S/oమల్లయ్య<br>కొదురుపాక రవీందర్ S/oమల్లయ్య<br>దొండ సదానందం S/o వెంకటయ్య<br>దొండ రవీందర్ S/o వెంకటయ్య<br>దొంగల కిరణ్ S/o మొగిలి<br>దొంగల కిరణ్ S/oమొగిలి<br>దొంగల కిరణ్ S/oమొగిలి<br>కొదురుపాక నాగరాజు S/o రాజమొగిలి<br>కొదురుపాక నాగరాజు S/o రాజమొగిలి<br>తనుగుల లావణ్య W/o రమేష్<br>కొదురుపాక సురేష్ S/o రాజమౌళి<br>మహమ్మద్ రషీద్ S/o Md షరీఫ్.<br>మొహమ్మద్ బాబా S/o Md. షరీఫ్<br>ఇతర రోడ్లు | దొంగల కిరణ్ S/o మొగిలి | 0-03 | 1 పైప్‌లైన్ 1 డ్రిప్‌లైన్ 23 టేకు చెట్లు, 10 మామిడి చెట్లు |
| | | | | | | కొదురు పాక చంద్ర మౌళి S/o మల్లయ్య | 0-09 | 18 సపోట చెట్లు, 1 జామ చెట్లు, 15 పామ్ చెట్లు, 2 మామిడి చెట్లు, 1 పైప్‌లైన్ |
| | | | | | | గుండు రాజయ్య S/o అయి లయ్య | 0-14 | 24 మామిడి చెట్లు, పైప్‌లైన్, డ్రిప్ |
| మొత్తం విస్తీర్ణం | | | | ఎ.5-34 గుంటలు | | | ఎ.5-34 గుంటలు | |

చట్టం నెం.30 ఆఫ్ 2013 సెక్షన్ 15 (2) క్రింద తెలిపిన విధముగా ఆసక్తి గల వ్యక్తులను సంప్రదించి తగు విచారణ చేపట్టిన తరువాత మరియు భూసేకరణపై నిర్ణీత గడువులో వచ్చిన అభ్యంతరాలు పరిష్కరించిన పిదప ఇట్టి రూఢి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

గౌరవెల్లి కాలువ నిర్మాణం కొరకు భీమదేవరపల్లి మండల పరిధిలోని ముల్కనూరు గ్రామము నందు భూమి సేకరించబడుచున్న నిర్మాణ దశలో సదరు భూమి లేదా సదరు భూమి యొక్క ఏదైనా భాగం, ఇతర భాగాలలో ఉండే గనులు, ఖనిజాలను త్రవ్వు సమయంలో బొగ్గు, ఇనుము రాయి, నాపరాయి లేదా ఇతర ఖనిజాల నుండి వచ్చే ఖనిజాల అవసరం లేదు.

పైన తెలుపబడిన భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, హనుమకొండ లేదా భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, హనుమకొండ వారి కార్యాలయములో ఏదైనా పని దినమున, పని వేళలో తనిఖీ చేసుకోవచ్చును.

భూసేకరణ చేయు భూమిలో ఎటువంటి నివాస గృహములు లేవు, వ్యవసాయ భూమి భాగములు మాత్రమే సేకరించబడుచున్నవి. ఇట్టి ప్రాజెక్టు భూసేకరణ ద్వారా ఏ యొక్క కుటుంబము కూడా భూనిర్వాసితులు కావడం లేదు. ఏ ఒక్క వృత్తి కళాకారులు కాని, చిరు వ్యాపారులు కాని, వాణిజ్య సముదాయములు కాని, ప్రజల సామూహిక సౌకర్యములు అనగా రోడ్లు, నీటి ట్యాంకులు, పార్కులు సేకరించబడుట లేదు. అందువలన పునరావాస మరియు పునరావాస ప్యాకేజ్ ఇట్టి ప్రాజెకటనకు వర్తించదు.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమకొండ
సం/- అధనపు కలెక్టర్ హనుమకొండ
సం/- జిల్లా కలెక్టర్ హనుమకొండ

DIPR RO NO. 1077/LA/PP/Advt/Pub/2025-26


# గవర్నర్ పదవికి ఆర్.ఎన్. రవి అవమానం

### రాజ్యాంగ పదవిలో ఉండి అసెంబ్లీలో ప్రసంగించకపోవడం ఏమిటని సిఎం స్టాలిన్ నిలదీత
### తమిళనాడు ఎప్పుడూ చూడని సంక్షోభాన్ని చూస్తోందని ఆవేదన



**చెన్నై:** అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో గవర్నర్ ఆర్.ఎన్. రవి ప్రసంగాన్ని చదవ కుండా గవర్నర్ పదవిని అవమానించారని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఆరోపించారు. గవర్నర్ చర్యలపై విమర్శించా ల్సిన అవసరం తనకు ఉందని పేర్కొంటూ గతంలో తమిళనాడు చూసిన చాలా మంది గవర్నర్లు రవి లాంటి వారు కాదని ముఖ్య మంత్రి అన్నారు. మాజీ ముఖ్యమంత్రులు సి.ఎన్. అన్నాదురై, ఎం కరుణానిధి, ఎం.జి రామచంద్రన్, జె. జయలలిత హయాంలో చూడని సంక్షోభాన్ని తాను ఎదుర్కొంటున్నా నని, అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో ప్రసంగాన్ని చదవకుండా, సమావేశం ప్రారం భంలో జాతీయ గీతాన్ని ప్లే చేయాలని పట్టుబ ట్టడం ద్వారా గవర్నర్ (రవి) తన పదవిని అవమానిస్తున్నారని మండిపడ్డారు. అసెం బ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మా నంపై చర్చకు శనివారం స్టాలిన్ సమాధాన మిచ్చారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశం మొదటి రోజున రాష్ట్ర ప్రభుత్వం తయారుచే సిన సంప్రదాయ ప్రసంగం చేయడానికి గవ ర్నర్ రవి నిరాకరించారని, ప్రసంగంలో తప్పులు ఉన్నాయని ఉన్నాయని పేర్కొనగా, స్పీకర్ అప్పావూ ఆ వచనం తమిళ వెర్షన్‌ను చదివి వినిపించారని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ముగింపులో ఎప్పుడు కూడా జాతీయ గీతం వినిపించబడు తుందని, ప్రారంభంలో తమిళ థాయ్ వజుతు (తమిళ మాతృ ప్రార్థన) వినిపించబడుతుం దని స్టాలిన్ గుర్తు చేశారు. 'దేశభక్తిలో మనం ఎవరికంటే తక్కువ కాదు, ఎవరూ మాకు నేర్పించాల్సిన అవసరం లేదు' అని స్టాలిన్ అన్నారు. సంక్షోభం తనకు కొత్త కాదని చెప్పారు. తాను గతంలో అనేక సవాళ్లను ఎదు ర్కొన్నానని, వాటిని అధిగమించానన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఈ ముత్తువేల్ కరు ణానిధి స్టాలిన్ ప్రజల కోసం జీవించాడని, వారి శ్రేయస్సు కోసం ప్రణాళికలను రూపొందించాడని చెప్పుకొచ్చారు. తమి ళనాడు మొత్తాన్ని అభివృద్ధి చేశానని, ఇది వాస్తవమన్నారు. ప్రతిపక్ష పార్టీలు దీనిని భరించలేకపోతున్నాయని అర్థం చేసుకోగలనని ఆయన పేర్కొన్నారు. తమిళనాడు సంక్షేమం కోసం పనిచే యాల్సిన గవర్నర్... రాష్ట్రానికి వ్యతిరేకంగా, ప్రజల కోసం పోరాడే తమకు వ్యతిరేకంగా కూడా పనిచేస్తూనే ఉన్నారని బాధ వ్యక్తం చేశారు. గవర్నర్ వాకౌట్ చేయడం వింతగా ఉందన్నారు. 'ఈ చర్య బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూనే, తాను నిర్వహిస్తున్న పద విని అవమానించడంతో సమానం. భారత రాజ్యాంగాన్నే అపవిత్రం చేయడంతో సమానం' అని ఆయన అన్నారు. గత మూడు సంవత్సరాలుగా గవర్నర్ పదే పదే ఇదే కార ణాన్ని పేర్కొంటూ, ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వం తయారు చేసి ఇచ్చిన ప్రసంగాన్ని చదవకుండానే అసెంబ్లీ నుండి వాకౌట్ చేశా రని, ఈ అసెంబ్లీ దానిని ప్రజాస్వామ్యానికి సవాలుగా పరిగణించాలని సూచించారు. ఇది కోట్లాది మంది ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వమని, కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష లను తీర్చే ప్రభుత్వమని డిఎంకె అధ్యక్షుడు కూడా అయిన స్టాలిన్ ఉద్ఘాటించారు. తమిళ నాడు అసెంబ్లీ సంప్రదాయం ప్రకారం, గవ ర్నర్ ప్రసంగం ప్రారంభించే ముందు 'తమిళ తాయ్ వజుతు' పాడారని, ప్రసంగం ముగిం పులో జాతీయ గీతం పాడారని ముఖ్యమంత్రి వివరించారు.

### పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు...
## 27న అఖిలపక్ష భేటీ




**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈనెల 28వ తేదీన ప్రారంభం కానున్నాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమా వేశంలో ప్రసంగించడంతో సమావేశాలు మొదలవు తాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బిల్లులు, ఎజెండాపై చర్చించడానికి ఈ నెల 27వ తేదీన అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంటరీ చరిత్రలో అరుదైన సందర్భం ఏర్పడింది. కేంద్ర బడ్జె ట్‌ను ఫిబ్రవరి 1న అంటే ఆదివారం ప్రవేశపెట్టను న్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదవ సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. పార్ల మెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఏర్పాటు చేసిన ఈ అఖిలపక్ష సమావేశం జనవరి 27న ఉదయం 11 గంటలకు పార్లమెంట్ హౌస్ అనుబం ధంలోని ప్రధాన కమిటీ గదిలో జరుగుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 2 వరకు కొనసాగుతాయి. మొదటి దశ ఫిబ్ర వరి 13న ముగుస్తుంది. మార్చి 9న పార్లమెంటు తిరిగి సమావేశమవుతుంది. యుపిఎ కాలం నాటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకువస్తున్న విక్షిత్ భారత్‌గ్యా రంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) చట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కాంగ్రెస్ దేశవ్యా ప్తంగా ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఈ సమా వేశాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో పాలక బిజెపి కొత్త చట్టాన్ని సంస్కరణవాదంగా, పాత చట్టం లోని లొసుగులను పూడ్చడానికి అవసరమైనదిగా చె ప్పేందుకు ప్రతివాద ప్రచారాన్ని నిర్వహిస్తోంది. అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు ప్రపంచ ఆర్థిక క్రమాన్ని పెంచిన సమయంలో కేంద్ర బడ్జెట్‌ను కూడా సమర్పించనున్నారు. అంతర్గత సర్క్యులర్ ప్రకారం రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ కోసం లోక్‌సభ ఫిబ్రవరి 2 నుండి 4 వరకు మూడు రోజులు తాత్కాలికంగా కేటాయించింది. జన వరి 28, ఫిబ్రవరి 1 తేదీల్లో జీరో అవర్ ఉండదు. విక్షిత్ భారత్ శిక్ష అధిష్ఠాన్ బిల్లు, 2025, సెక్యూరి టీస్ మార్కెట్స్ కోడ్ 2025; రాజ్యాంగ (నూట ఇరవై తొమ్మిదవ సవరణ) బిల్లు, 2024తో సహా తొమ్మిది బిల్లులు లోక్‌సభ ముందు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ బిల్లులను ప్రస్తుతం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు లేదా సెలెక్ట్ కమిటీలు పరిశీలిస్తున్నాయి.

## 76 ఏళ్ల క్రితం రాజ్యాంగంపై 264 మంది సభ్యులు సంతకం : జైరామ్



**న్యూఢిల్లీ :** డెబ్బై ఆరేళ్లే క్రితం ఇదే రోజున (జనవరి 24న) రాజ్యాంగ సభలోని 264 మంది సభ్యులు భారత రాజ్యాం గంపై అధికారికంగా తమ సంతకాలు చేశారని కాంగ్రెస్ ప్రధాన కార్యదిర్శ జైరాం రమేష్ గుర్తు చేశారు. ఇది లోతైన సామాజికఆర్థిక పరివర్తనకు ఒక అధ్యా యమన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. నవంబరు 26, 1949న ఆమోదించిన రాజ్యాంగంపై జనవరి 24న 264 మంది సభ్యులు అధికారికంగా మూడు కాపీలుపై సంతకాలు చేశారన్నారు. వాటిలో రెండు ఇంగ్లీష్, హిందీలో చేతితో రాసినవి ఉన్నాయన్నారు. ఇంగ్లీషులో అందమైన కాలిగ్రఫీతో ఉన్నది ప్రేమ్ బెహారీ నారాయణ్ రైజాదా రాసిందని, హిందీలో ఉన్నది వసంత్ కె వైద్యది అని ఆయన పేర్కొన్నారు. 'ఈ చేతితో రాసిన రాజ్యాం గాల మొదటి పేజీలో జాతీయ చిహ్నం ఉంది. దీనిని దీననాథ్ భార్గవ రూపొం దించారు. ఆయన నందలాల్ బోస్ పట్టుబట్టడంతో కోల్‌కతా జూను సంద ర్శించి కొన్ని నెలలు గడిపారు. తద్వారా చిహ్నంలోని సింహాలు నిజమైన సింహాల మాదిరిగానే ఉండేలా చూసుకున్నారు' అని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. 'ఇది లోతైన సామాజిక, ఆర్థిక పరివర్తనకు ఒక చార్టర్ అనే వాస్తవం కాకుండా, ఆగస్టు 1954లో ఏర్పాటు చేయబడిన లలిత కళా అకాడమీ ఈ ఇల స్ట్రేటెడ్ రాజ్యాంగాన్ని భారతదేశ బహుళస్థాయి చరిత్రను నావిగేట్ చేసే, వైవి ధ్యంలో ఏకత్వం దారాలను జరుపుకునే 'ఒక సెమినల్ ఆర్ట్ ట్రీటైజ్'గా అభివ ర్ణించింది' అని రమేష్ అన్నారు. 'ఆ రోజే, సభ్యులు కలిసి గ్రూప్ ఫోటోగ్రాఫ్ కోసం కూర్చున్నారు. ఇది యుగాలకు ఒకటి' అని ఆయన అన్నారు.

### రోజ్‌గార్ మేళా...
## 61 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ప్రధాని



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించా రు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరె న్స్ ద్వారా దేశ వ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లా డుతూ.. మొత్తం నియామకాల్లో 49,200.. హోంమంత్రి త్వ శాఖ, పారామిలిటరీ దళా లకు సంబంధించినవని తెలిపారు. మహిళా కానిస్టేబుల్స్ భారీగా నియమితులవుతున్నా రని, గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వం అ నేక సౌలభ్య చర్యలు తీసుకున్నందు వల్ల ఇది సాధ్యమైందని వివరించారు. బిఎస్‌ఎఫ్ మహిళా దళాలు సరిహద్దుల్లో జీరో లైన్ వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్ డే పరేడ్‌లో సిఆర్‌పిఎఫ్ పురుష దళానికి మహిళా అసిస్టెంట్ కమాండెంట్ నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ నిబ ద్ధతను చాటి చెబుతోందని మోదీ పేర్కొన్నారు. ఈ మేళాల ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలకు పైగా నియామక పత్రాలు విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు.. హోం వ్యవహారాలు, ఆరోగ్యం, ఆర్థిక సేవలు, ఉన్నత విద్య విభాగాలతోపాటు ఇతర శాఖల్లో ఈ నియామకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించారు.

## క్షమాపణ చెప్పను

### 'ఆపరేషన్ సిందూర్'పై నా అభిప్రాయం అదే: శశి థరూర్



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపి శశి థరూర్ తన సొంత పార్టీ వైఖరిపై, జాతీయ భద్రతా అంశాలపై మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నేను పార్లమెంటులో ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ గీత దాటలేదు. కానీ 'ఆపరేషన్ సిందూర్' విషయంలో మాత్రం నా అభి ప్రాయం మార్చుకోను. దానిపై నేను క్షమా పణ చెప్పే ప్రసక్తే లేదు' అని ఆయన చెప్పారు. కేరళలోని కోజికోడ్ వేదికగా జరుగుతున్న 'కేరళ లిటరేచర్ ఫెస్టివల్'లో శనివారం ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పార్టీలో ఆయన స్థానం, నాయకత్వంతో విభేదాలు, పాకిస్థాన్‌పై భారత సైనిక చర్య వంటి అనేక అంశాలపై స్పందిం చారు. 'పహల్గాం దాడి జరిగిన వెంటనే నేను ఒక పత్రికలో వ్యాసం రాశాను. పాకిస్థాన్‌కు గట్టి బుద్ధి చెప్పాలని కోరాను. ఉగ్రవాద శిబిరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని దాడులు చేయాలని సూచించాను. అదే సమయంలో పాకిస్థాన్‌తో సుదీర్ఘ యుద్ధం మంచిది కాదని చెప్పాను. ఆశ్చర్య కరంగా, భారత ప్రభుత్వం నేను చెప్పినట్లే చేసింది. అలాంటప్పుడు నేను ప్రభుత్వాన్ని ఎలా విమర్శించగలను? అందుకే ఆపరేషన్ సిందూ ర్‌ను అప్పుడూ సమర్థించాను, ఇప్పుడూ సమర్థిస్తు న్నాను' అని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత జరిగిన పరిణామాలను థరూర్ గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ గురించి ప్రపంచ దేశాలకు వివరించడానికి ప్రభుత్వం ఒక అఖిలపక్ష బృందాన్ని విదేశాలకు పంపింది. అందులో శశి థరూర్ కూడా సభ్యు డిగా వెళ్లారు. ఇది కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి నచ్చలేదు. 'నా పార్టీకి అది ఎందుకు నచ్చలేదో మీరే అడగాలి' అని థరూర్ వ్యాఖ్యానించారు. జాతీయ భద్రత విషయంలో రాజీపడేది లేదని థరూర్ తేల్చిచెప్పారు. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మాటలను ఆయన గుర్తు చేశారు. 'దే శమే చనిపోతే, ఇక ఎవరు బతికుంటారు?' అన్న నెహ్రూ ప్రశ్నను గుర్తు చేశారు. 'భారత భద్రత ప్రమాదంలో ఉన్నప్పుడు, దేశ ప్రయోజనాలే ముఖ్యం. పార్టీల మధ్య రాజకీయ విబేధాలు ఉండొచ్చు. కానీ దేశం విషయానికి వస్తే అందరూ ఒక్కటిగా నిలబడాలి. అక్కడ పార్టీలు కాదు, భార తదేశం గెలవాలి' అని పిలుపునిచ్చారు.

**రాహుల్ గాంధీతో విభేదాలా?**

ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీలో థరూర్‌ను పక్కన పెడుతున్నారనే వార్తలు వస్తున్నాయి. కొచ్చిలో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ, శశి థరూర్‌ను సరిగా పట్టించుకోలేదనే ప్రచారం జరిగింది. వేదికపై థరూర్ ఉన్నా ఆయన పేరు ప్రస్తావించలేదని టాక్ వచ్చింది. దీనిపై ప్రశ్నించగా, 'ఆ విషయంపై నేను కామెంట్ చేయను' అని థరూర్ దాటవేశారు. అయితే కొన్ని వార్తలు నిజం కావొచ్చు, కొన్ని అబద్ధం కావొ చ్చంటూ వ్యాఖ్యానించారు.

## 'సుప్రీం' ఆదేశాలు పాటించడంలో 'ఇసి' అనిశ్చితి

### బిఎల్‌ఒలు సాఫ్ట్‌వేర్‌ను సకాలంలో అందుకోకపోవడంతో ఓటర్ల జాబితా ప్రచురణలో జాప్యం




**కోల్‌కతా:** బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ ఒలు) అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను సకాలంలో అందుకోకపోవడంతో, శనివారం నాటికి డేటా వ్యత్యాసాలు ఉన్న ఓటర్ల జాబితాను ప్రచురించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాన్ని పాటించడంలో ఎన్నికల కమిషన్ అనిశ్చితిని ఎదుర్కొంటోందని ఒక అధికారి తెలిపారు. లాజికల్ వ్యత్యాసాలు జాబితాలో ఉన్నవారి పేర్లను అన్‌మ్యాప్ చేయబడిన ఓటర్ల పేర్లను పంచాయతీ, బ్లాక్ కార్యాలయాలలో ప్రదర్శిం చాలని ఈనెల 19న సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. 'శుక్రవారం రాత్రి వరకు మాకు సాఫ్ట్‌వేర్ అందలేదు. చివరి క్షణంలో సాఫ్ట్‌వేర్ మాకు చేరినప్పటికీ, కొన్ని గంటల్లోపు ఇంత భారీ మొత్తంలో డేటాను డౌన్‌లోడ్ చేయడం, ప్రింట్ చేయడం, ప్రద ర్శించడం చాలా కష్టం' అని పశ్చిమ బెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సిఇఒ) కార్యాల యంలోని సీనియర్ అధికారి ఒకరు తెలి పారు. బిఎల్‌ఒలు ఇప్పటికే విచారణ ప్రక్రి యలో నిమగ్నమై ఉన్నారని, లాజిస్టిక్‌గా, ఇది ఒక పెద్ద సవాల్ అని ఆయన అన్నారు. ప్రచు రించబోయే జాబితాలో డేటా వ్యత్యాసాలు ఉన్నవారి పేర్లతో పాటు అన్‌మ్యాప్ చేయబ డిన ఓటర్లు మొత్తం 1.26 కోట్ల మంది ఉంటా రని అధికారులు తెలిపారు. చివరి రోజు ఆదే శాలను పాటించడంపై ఆలస్యం అనిశ్చితిని సృష్టించిందని అధికారులు తెలిపారు. 'మా దగ్గర డేటా ఉంది, కానీ క్షేత్ర స్థాయిలో ఎన్ని కల నిర్వహణ పూర్తిగా బిఎల్‌ఒలపై ఆధార పడి ఉంటుంది' అని మరొక అధికారి అన్నారు. కోర్టు గడువును తీర్చడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాకపోవచ్చు అని అన్నారు. కాగా, అన్‌మ్యాప్ చేయబడిన ఓట ర్లుగా వర్గీకరించబడిన 3 లక్షలకు పైగా ఓటర్లు నోటీసులు అందజేసినప్పటికీ విచారణ లకు హాజరు కాలేదని ఒక అధికారి తెలిపారు. అన్‌మ్యాప్ చేయబడిన ఓటర్లలో దాదాపు 10 శాతం మంది విచారణలకు హాజరు కాలేదు అని ఆయన అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివి జన్ (సర్) ప్రక్రియను వేగవంతం చేయడా నికి, అసెంబ్లీ సెగ్మెంట్ స్థాయిలో 294 మంది అదనపు సీనియర్ మైక్రోఅబ్జర్వర్లను నియ మించాలని ఇసి నిర్ణయించిందని ఒక అధి కారి తెలిపారు. పారదర్శకత, పెండింగ్ కేసుల వేగవంతమైన పరిష్కారాన్ని నిర్ధారిం చడం దీని లక్ష్యమని ఆయన అన్నారు. రాష్ట్రం లోని ఓటర్లలో మొత్తం 7.62 కోట్ల గణన ఫారాలను పంపిణీ చేశారు. డిసెంబర్ 16న ఇసి ఎలక్టోరల్ డ్రాఫ్ట్ రోల్స్‌ను ప్రచురించింది. అందులో మరణాలు, బదిలీలు, ఎంట్రీలలో నకిలీ కారణంగా 58 లక్షలకు పైగా పేర్లు తొలగించారు. తార్కిక వ్యత్యాసాలు లేదా చివరి సర్ జరిగినప్పుడు 2002 ఓటర్ల జాబి తాతో వారి ఎంట్రీలు మ్యాప్ చేయబడనం దున ముసాయిదా జాబితాలో పేర్లు ఉన్న దాదాపు 1.26 కోట్ల మంది ఓటర్లకు వెరిఫికే షన్ హియరింగ్ నోటీసులు జారీ చేయబ డ్డాయి. తార్కిక వ్యత్యాసాలలో తప్పు లేదా ఒకేలా ఉండే తల్లిదండ్రుల పేర్లు, ఆరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న ఓటర్లు, తల్లిదం డ్రులు లేదా తాతామామలతో నమ్మశక్యం కాని వయస్సు వ్యత్యాసాలు, 45 ఏళ్లు పైబ డిన వ్యక్తులను కొత్త ఓటర్లుగా చూపడం వంటివి ఉన్నాయి అని అధికారులు తెలి పారు. ఫిబ్రవరి 7న విచారణలు ముగియను న్నాయి. తుది ఓటర్ల జాబితా ఫిబ్రవరి 14న ప్రచురించబడుతుంది. అయితే, గడువును పొడిగించవచ్చని ఇసి సూచించింది.


IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT AND SESSION JUDGE
AT: Jangaon
A.S. No. 17 OF 2023
Between:
Ponaganti Das
... Appellant
AND
Ponaganti Uppalaiah
And 17 others
...Defendants
DEFENDANTS No. 8
Ponaganthi Somaiah
S/o Pedda Yadaiah,
Aged about: 45; Occ: Agriculture, Marigadi Village, Jangaon Mandal and District.
Please take Notice that the above suit is posted for your appearance. If you fail to attend before the Hon'ble Court in the above suit on 11-02-2026 at 10:30 A.M., the matter will be decided Exparte.
By order of Hon'ble PRINCIPAL DISTRICT AND SESSION JUDGE COURT AT: JANGAON
Sd/-
J. STANLEY
Advocate
H.No. 18-385/8,
Mallikarjunagar, Medchal Malkajgiri District - 500047.
Ph: 9849317641
JANGAON
25-01-2026

# ప్రధాని దక్షిణాది యాత్ర నిష్ఫలం

ప్రధానమంత్రి, బిజెపి అగ్రనాయకుడు నరేంద్రమోదీ, త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఒక రోజు పర్యటనకు వచ్చారు, వెళ్లారు. అభివృద్ధికి తారకమంత్రంగా బిజెపియేతర రాష్ట్ర పర్యటనల్లో ఆయన అలవాటుగా జపిస్తున్న ''డబుల్–ఇంజిన్ సర్కార్'' (కేంద్రంతోపాటు రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం) ఆవశ్యకతను తిరువనంతపురం (కేరళ), మదురాంతకం (తమిళనాడు) సభల్లో మోదీ వక్కాణించారు. మొన్న పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల పర్యటనలో పాలక తృణమూల్ కాంగ్రెస్‌పై విరుచుకపడ టంతోపాటు ఈసారి బిజెపి అధికారంలోకి వచ్చేస్తుందని జోస్యం మరీ గట్టిగా చెప్పారు. గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో అందుకోసం సర్వశక్తులు ఒడ్డిన మోదీ–షా ద్వయానికి నడ్డివిరిగింది. ఈ పర్యాయం ఎన్నికల కమిషన్‌ను ఉపయోగించి ఓటర్ల జాబితాల ప్రక్షాళన (ఎస్ఐఆర్) పేరుతో వలసదారుల ఏరివేత అంటూ పెద్ద సంఖ్యలో ఓటర్లను తొలగించి లబ్ధి పొందే ప్రక్రియపై బిజెపి ఆశలు పెట్టుకుంది. 'బిజెపికి అధికారమిస్తే 'చొరబాటుదారులను ఏరివేస్తాం' అని ప్రధాని అసోంలో, పశ్చిమ బెంగాల్‌లోనూ చెప్పారు. బెంగాల్‌లోకి పెద్ద సంఖ్యలో బంగ్లా దేశీయులు చొరబడ్డారని, వారు మమతా బెనర్జీకి ఓటు బ్యాంక్‌గా ఉపయోగపడుతున్నారని మోదీ–షాలు చేస్తున్న ఆరోపణ యదార్థమైతే, అంతర్జాతీయ సరిహద్దులకు కాపలా నిర్వహణ కేంద్రానిదే అయినందున అది బిజెపి వైఫల్యమే కదా! ఓట్ల కోసం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పాటపాడటం వారికి అలవాటు.

> తమిళనాడులో సొంతంగా అధికారంలోకి రావటం కల్లయని మోదీకి తెలుసు. అందుకే కూటమిలో భాగస్వామిగా అయినా అధికారంలోకి రావాలని పరితపిస్తున్నారు... బిజెపి నేతలు 'డబుల్ ఇంజిన్ సర్కార్' అంటుంటే, పళనిస్వామి ప్రధాని మోదీ ముఖంమీదనే (అదే మదురాంతకం సభలో) ''ఎన్‌డిఎ అలయెన్స్ 210 సీట్లు గెలుస్తుంది. ఎఐఎడిఎంకె స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది'' అని ప్రకటించారు.

తమిళనాడులో సొంతంగా అధికారంలోకి రావటం కల్లయని మోదీకి తెలుసు. అందుకే కూటమిలో భాగస్వామిగా అయినా అధికారంలోకి రావాలని పరితపిస్తున్నారు. అన్నాడిఎంకె నాయకుడు ఎడప్పాడి కె.పళనిస్వామి(ఇపిఎస్)తో పొత్తు పెట్టుకుని, అతనిపై ఒత్తిడి పెంచేందుకు మరికొన్ని ముక్కలను ఎన్‌డిఎలోకి రాబడుతున్నారు. ఇపిఎస్‌తో సీట్ల పంపిణీ చర్చలు జరిపిన అమిత్ షా బిజెపికి 57 సీట్లు కోరి వారి తిరస్కరణకు గురైనాడు. బిజెపి నేతలు 'డబుల్ ఇంజిన్ సర్కార్' అంటుంటే, పళనిస్వామి ప్రధాని మోదీ ముఖంమీదనే (అదే మదురాంతకం సభలో) ''ఎన్‌డిఎ అలయెన్స్ 210 సీట్లు గెలుస్తుంది. ఎఐఎడిఎంకె స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది'' అని ప్రకటించారు.

తమిళనాడులో డిఎంకె, ఎఐఎడిఎంకెలు కొన్ని మిత్రపక్షాలతో కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసినా, ఏకపార్టీ ప్రభుత్వాలు ఏర్పాటు చేయటమే సాంప్రదాయంగా ఉంది. తమ పార్టీ ఎదుగుదలకు సోపానంగా అధికారంలో భాగం కోసం బిజెపి ఉవ్విళ్లూరుతున్నా ఇపిఎస్ సందు ఇవ్వటం లేదు.

కేరళలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌ను బిజెపి తొలిసారి చేజిక్కించుకున్నందున రాష్ట్ర నాయకత్వం కన్నా జాతీయ నాయకత్వం మరీ ఉత్సాహపడిపోతోంది. ఆ విజయాన్ని చారిత్రకంగా, రాష్ట్రంలో అధికారంలోకి రావటానికి సోపానంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. అయితే మేయర్ అభ్యర్థి ఎంపికలో రాష్ట్ర నాయకత్వం రెండు ముఠాలైంది. ప్రధానికి స్వాగతం చెప్పే జాబితానుంచి మేయర్ రాజేశ్ పేరు తొలగింపు, వేదికపై మరికొందరు నాయకులకు అవమానం బజెపివారి అంతర్గత కీచులాటలను బహిరంగంగా ప్రదర్శించింది. అయితే ప్రధాని రాష్ట్రానికి ఏవో వరాలు ప్రకటించి తమకు ఊతమిస్తారని ఆశించిన బిజెపి నాయకులు భంగపడక తప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వ న్యాయమైన కోర్కెలు వేటినీ ప్రధాని పట్టించుకోలేదు. ఆయన చేసిందేమిటయ్యా అంటే ఒక రోడ్ షో, గంటపాటు ప్రసంగం, నాలుగురైళ్లకు పచ్చజెండాలు ఊపటం.

కేంద్రప్రభుత్వంనుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.5783.69 కోట్ల నిధుల విడుదల చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. రాష్ట్ర చరిత్రలోనే దారుణమైన వాయినాడ్ వరదల అనంతర ప్రధాని మోదీ సందర్శనకు వచ్చి, నాలుగు సానుభూతి మాటలు చెప్పి వెళ్లారు గాని, బాధితులను ఆదుకునేందుకు పైసా విదిలించలేదు. ఈ వివక్ష రాష్ట్ర ప్రజలు మరిచిపోరు. కేరళ విదేశాలనుంచి సహాయం స్వీకరించేందుకు అనుమతించలేదు. త్రిపుర, ఆంధ్రప్రదేశ్‌లకు వరద సహాయం అందించటం, మహారాష్ట్రకు విదేశీ సహాయాన్ని అనుమతించటం ఆయన పక్షపాతాన్ని, కేరళ పట్ల రాజకీయ వివక్షను బహిర్గతం చేసింది. కాబట్టి మోదీ కేరళ పర్యటన వారి పార్టీకి ప్రోత్సాహమివ్వలేదు, ప్రజలను సంతృప్తిపరచలేదు. డబుల్–ఇంజిన్ సర్కారు పగటికలకాక ఏమవుతుంది? ●



## ఈ ఏడాది జోరుగా ఉపగ్రహ ప్రయోగాలు

ఈ సంవత్సరం పెద్ద సంఖ్యలో ఉపగ్రహ ప్రయోగాలు ప్రయోగించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. ఆ కృషిలోనే నిమగ్నమై ఉన్నాం. అలాగే, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం స్థాపించడం, చంద్రుడిపైకి పర్యాటకులను పంపించి సురక్షితంగా తీసుకురావడం, అమెరికాతో సమష్టిగా రోదసీ అన్వేషణకు రాబోయేకాలంలో ఒకదాని తర్వాత ఒకటి పెద్దపెద్ద ప్రయోగాలు వరుసక్రమంలో ఉన్నాయి. అంతరిక్ష అన్వేషణలో దాదాపు 60 మిత్ర దేశాలతో భారత్‌కు బలమైన సహకారం ఉంది. అంతర్జాతీయ సహభాగస్వాములకు లబ్ధి కలుగుతుంది. పిఎస్ఎల్‌వి వాహకనౌక నాలుగు దశల్లో ప్రయాణం చేస్తుంది. జనవరి 12వ తేదీన ఈ నౌక మూడవ దశ దాటిన తర్వాత దారితప్పింది. దీనిపై అధ్యయనం చేస్తున్నాం.

- ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్



## మన ఆయుర్ధాయం ఎంత?

మనిషి ఎంతకాలం జీవిస్తాడు?వంద సంవత్సరాలను సంపూర్ణ ఆయుష్షుగా పేర్కొంటారు. మారుతున్న పరిస్థితుల్లో 60, 70 సంవత్సరాలు జీవించడమే గగనంగా మారుతున్నది. ఇప్పటివరకూ అత్యధిక కాలం బతికిన వ్యక్తిగా ఫ్రాన్స్‌కు చెందిన జేమ్స్ కాల్మెంట్ (1875–1997)ను పేర్కొంటారు. అతను 122 సంవత్సరాలు బతికినట్టు చెప్తారు. అయితే, అధికారిక ధ్రువీకరణ లేదు. రికార్డు చేసిన గణాంకాలను అనుసరించి, జపాన్‌కు చెందిన జిరోమోన్ కిమురా (1897–2013) 116 సంవత్సరాల 54 రోజులు జీవించాడు. ఇప్పటివరకూ ఇదే ప్రపంచ రికార్డు.



అయితే, మనిషి 150 సంవత్సరాలు జీవించే అవకాశం ఉందని తాజా శాస్త్రీయ పరిశోధనలు పేర్కొంటున్నాయి. మనిషి త్వరగా చనిపోవడానికి గుండె జబ్బులు లేదా కేన్సర్ వంటి భయంకర వ్యాధుల కంటే, నిత్య జీవితంలో వచ్చే చిన్నచిన్న ఒత్తిళ్లను కూడా ఎదుర్కోలేకపోవడం, తిరిగి సంపూర్ణ స్థితికి చేరుకునే సామర్థ్యం తగ్గిపోవడం ప్రధాన కారణాలని శాస్త్రవేత్తలు అంటున్నారు. దీనినే శరీర సహజ ప్రతిస్పందన సామర్థ్యం లేదా శరీర దృఢత్వం అంటారు. మన వయసు పెరిగేకొద్దీ, జలుబు, చిన్న గాయా లు, లేదా రోజువారీ అలసట వంటి సాధారణ సమస్యల నుంచి కోలుకునే శక్తి తగ్గిపోతుంది. ప్రతిసారీ శరీరం పూర్తిగా కోలుకోలేకపోవడంతో, కొద్ది గా శక్తి లేదా ఆరోగ్యం తగ్గుతుంది. ఈ చిన్న నష్టాలు సంవత్సరాల కొలది పేరుకుపోతూ, చివరికి పెద్ద స్థాయిలో శరీర దృఢత్వాన్ని తగ్గిస్తాయి. అమెరికా, బ్రిటన్, రష్యా దేశాల ప్రజలపై జరిగిన పెద్ద పరిశోధనల్లో రక్తంలోని కణాల సంఖ్య, శారీరక చురుకుదనం వంటి అంశాలను గమనించి విశ్లేషించారు. పెద్ద వ్యాధులు లేకున్నప్పటికీ, ఈ శారీరక విధులు వయసుతో పాటు క్రమంగా క్షీణిస్తున్నాయని ఈ పరిశోధనల్లో స్పష్టమైంది. అయితే ఇది సున్నితంగా క్రమపద్ధతిలో తగ్గడం కాకుండా, పలు దశల్లో ఆకస్మికంగా దిగజారడాన్ని శాస్త్రవేత్తలు గమనించారు. అంటే, ఒక దశలో వచ్చిన దెబ్బనుంచి శరీరం ఇక పూర్తిస్థాయిలో తిరిగి రాలేకపోతున్నది. ఈ దృఢ త్వ క్షీణతే మనిషి జీవితానికి సహజ పరిమితిని నిర్ణయిస్తుంది. శాస్త్రవేత్తల ప్రకారం, ఆ పరిమితి 120 నుండి 150 సంవత్సరాల లోపే ఉంటుంది. అంటే మనం ఆరోగ్యంగా, దీర్ఘకాలం జీవించేందుకు ప్రయత్నించవచ్చు. గానీ, మన జీవక్రమంలోని సహజ జీవశాస్త్ర పరిమితిని పూర్తిగా అధిగమించడం సాధ్యమయ్యే సూచన ప్రస్తుతం లేదు.

## మెరిసిపోతున్న శనిగ్రహం



జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ తీసిన శనిగ్రహం ఫొటో ఇది. ఈ గ్రహంతోపాటు, దాని చుట్టూ ఉన్న వలయాలు కూడా బంగారం రంగులో మెరిసిపోతూ అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరిస్తున్నా యి. ఈ వలయాలు చాలా మంది ఊహించిన విధంగా దృఢమైనవిగా కాకుండా, చిన్నగానూ, బంగారు ఆభరణాలుగానూ కనిపిస్తున్నాయి. వాటిలోని ప్రతి భాగం, రాళ్ల తునకల ముద్ద. అందుకే శని గ్రహం ఎక్కువగా బంగారు రంగులోనూ, కొన్ని సందర్భాల్లో నీలం రంగులోనూ కనిపిస్తాయి. ఈ ఫొటోను నైర్‌ఇన్‌ఫ్రారెడ్ కెమెరాతో తీయడంవల్ల శని గ్రహం మొస్తరు చీకటి రంగులో, వలయాల వెలుగుల్లో కనువిందు చేస్తున్నది. సాధారణంగా మీథేన్ వాయువు వెలుతురును గ్రహించి, బయటకు కనిపించనియ్యదు. కాబట్టి, శని గ్రహం సరికొత్త రంగుల్లో దర్శనమిస్తున్నది. ఈ గ్రహానికి ఉన్న డయోన్, ఎన్‌సెలడస్, టెదిస్ ఉపగ్రహాలు కూడా ఫొటోలో కనిపించాయి. శని వలయాల వయస్సు కేవలం కొన్ని కోట్ల సంవత్సరాలు మాత్రమేగానీ, ఆకాశగంగలోనూ అత్యంత ప్రత్యేకమైన దృశ్యాన్ని అందిస్తున్నది.


## ప్లాస్టిక్ వ్యర్థాలతో ఇంధనం



ఇటీవల కాలంలో విపరీతంగా పెరుగుతున్న కాలుష్యానికి ప్రధాన కారణమైన ప్లాస్టిక్‌ను నియంత్రించడానికి శాస్త్రవేత్తలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే అమెరికా, చైనా, జర్మనీ దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు ప్లాస్టిక్ వ్యర్థాలను నేరుగా ఇంధనంగా మార్చే విప్లవాత్మక పద్ధతిని అభివృద్ధి చేశారు. 'సైన్స్' పత్రికలో ప్రచురించిన నివేదికను అనుసరించి, ప్లాస్టిక్‌ను కరిగించడానికి అనుసరించే అత్యంత వేడి ఈ కొత్త విధానంలో అవసరం ఉండదు. ఈ ప్రక్రియ సుమారు 30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలోనూ నిర్వహించవచ్చు. ఒకేసారి దాదాపు 99% వరకు ప్లాస్టిక్‌ను గ్యాసలిన్ రేంజ్ హైడ్రోకార్బన్లుగా మార్చేస్తుంది. సాధారణంగా రీసైకిల్ చేయడం కష్టమైపోయే పివిసి వంటి ప్లాస్టిక్ రకాలు కూడా ఈ ప్రక్రియలో ఇంధనంగా మారుతాయి. ప్రపంచంలో ప్రతి సంవత్సరం 400 మిలియన్ టన్నులకుపైగా ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతోందని అంచనా. ఇందులో ఒక భాగం మాత్రమే రీసైకిల్ అవుతుంది.

— బిఎస్ఎస్ మైత్రేయి

# తెలుగువారి పెరియార్... త్రిపురనేని రామస్వామి



డాక్టర్ దేవరాజు మహారాజు

మలమల మాడు పొట్ట, తెగ మాసిన బట్ట
కలంత పెట్టగా విలవిల ఏడ్చుచున్న
నిరుపేదకు జాలిని
జూపకుండ నుత్తల పడిపోయి,
జీవ రహితంబగు బొమ్మకు
నిండ్లు, వాకిళుల్ పొలమును
బొట్ట నిచ్చెడి ప్రబుద్ధుల నిచ్చమెచ్చెదన్.

తిండి, గుడ్డ, నీడ లేని నిరుపేదలను అశ్రద్ధ చేసి, జీవంలేని బొమ్మలకు ఇళ్ళు, వాకిళ్ళు, పొలమూ, పుట్రా సమకూర్చి, పెండ్లి గిండ్లీ చేసే ప్రబుద్ధులను కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి (15 జనవరి 1887–16 జనవరి 1943) తీవ్రంగా నిరసించారు. తమిళులకు పెరియార్ రామసామి నాయకర్ ఉన్నట్లే, మన తెలుగువారికీ ఒక రామస్వామి ఉన్నారు. ఆయన నాయకర్‌ను వదిలేసినట్టే, ఈయన చౌదరిని వదిలేశారు. ఇద్దరూ ఉన్నత శ్రేణి హేతువాదులు. మానవీయ విలువల్ని నిలుపడానికి ఈ ఇద్దరూ జీవితాంతం కృషి చేశారు. త్రిపురనేని రామస్వామి జయంతి, వర్ధంతులు ప్రతి సంవత్సరం ఒక్కరోజు తేడాతో వస్తాయి. ఆయనను స్మరించుకుని, ఆయన ఆశయాల్ని నిలబెట్టడానికి మనం నిరంతరం కృషి చేయాలి. మన ముందు తరాల వారిని అందుకు సిద్ధం చేయాలి!

తెలుగు సాహిత్యరంగంలో కవి రాజుది, ఆయన కుమారుడైన గోపీచంద్ ది గణనీయమైన స్థానం. 1987లో కవిరాజు శత జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం తపాలా బిళ్ల విడుదల చేయగా 24 ఏళ్ళ తర్వాత ఆయన కుమారుడు గోపీచంద్ శతజయంతి సందర్భంగా 2011లో మరో తపాలా బిళ్ళ విడుదల చేసింది. భారత ప్రభుత్వం ఇలా ఉన్నత శ్రేణి రచయితలైన తండ్రీ కొడుకుల స్మృతిలో తపాలాబిళ్ళలు విడుదల చేయడం చాలా అరుదైన విషయం. ఈ తండ్రీ కొడుకు లిద్దరూ హేతువాదులే! హైదరాబాదు టాంక్‌బండ్ మీదున్న తెలుగు వెలుగుల విగ్రహాలలో కవిరాజు రామస్వామి విగ్రహమూ ఉంది. నేటి యువతీయువకులు అటు వెళ్ళినప్పు డు తప్పకుండా చూడాలి. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం త్రిపురనేని రామస్వామి స్మారకార్థం ప్రతి ఏటా ఒక పురస్కారం అందిస్తోంది.


ఒకరుడు 'వేదమే' భగవదుక్తమటంచు నుపన్యసించు
నింకొకరుడు 'బైబిలే' భగవదుక్తమటంచును వక్కణించు
వేరొకండు మా 'ఖోరాన్' భగవదుక్తమటంచును వాదులాడు,
నీ తికమకలేల పెట్టెదవు తెల్పగ రాదె నిజంబు నీశ్వరా!

నిజము తెల్పమని ఇక్కడ ఈశ్వరుణ్ణి కవి అడుగుతున్నాడంటే – ఆయన ఉనికిని గుర్తిస్తున్నట్టు కాదు. ఇది ఒక వ్యంగ్య వ్యాఖ్య. లేని దేవుణ్ణి జనం మీద రుద్ది ఏ మహిమా లేని పవిత్ర గ్రంథాల ప్రసక్తి తెచ్చి పబ్బం గడుపుకుంటున్న వారిని హేళన చేయడం ఇందులో ఉంది. ఇతర రంగాలలో ప్రముఖులయినా సరే, కొందరు దేవుడి విషయానికి వచ్చేసరికి గోడ మీది పిల్లి వాటంగా వ్యవహరిస్తుంటారు. అలాంటి చర్యకు రామస్వామి స్వస్తి చెప్పారు. ధైర్యంగా తన హేతువాద దృక్పథాన్ని తన జీవితంలో పాటించి చూపారు. అదే, తన సాహిత్యంలోనూ నమోదు చేశారు. అందుకే తెలుగు సమాజానికి ఓ సూత పురాణం, ఓ శంభుక వధ, ఓ ఖూనీ, ఓ ధూర్త మానవా శతకం, కొన్ని సూతాశ్రమ గీతాలు దక్కాయి. ఈ పుస్తకాల్ని నేటి యువతీ యువకులు వెతుక్కుని చదవాలి. వాటి స్ఫూర్తితో సమకాలీన సమాజాన్ని హేతువాద, మానవవాద ఆలోచనా ధోరణిలోకి నడిపించాలి.

త్రిపురనేని రామస్వామి 15 జనవరి 1887న కృష్ణా జిల్లా అంగలూరు గ్రామంలో ఒక సంపన్న రైతు కుటుంబంలో పుట్టారు. తల్లిదండ్రులు రామమాంబ, చలమయ్య. అప్పట్లో బాల్య వివాహాలు జరిగేవి కాబట్టి 1898లో పున్నమ్మ అనే బాలికతో పెద్దలు వివాహం జరిపించారు. అప్పటికి ఆయన వయసు పదకొండు. 1910లో ఆయనకు 23వ యేట కుమారుడు గోపీచంద్ పుట్టాడు. మరోవైపు ఆయన మెట్రిక్యులేషన్ కూడా పాసయ్యాడు. ఆ రోజుల్లో చదువులు అలా ఆలస్యంగానే జరిగేవి. మెట్రిక్ తర్వాత అదే 23వ యేట యవ్వనదశలో ఎన్నో రచనలు సమాజం మీదికి సంధించారు. పల్నాటి యుద్ధం ఆధారంగా 'కారెంపూడి కదనం' రాశారు. మహాభారత యుద్ధం ఆధారంగా 'కురుక్షేత్ర సంగ్రామం'రాశారు. అయితే, చిత్ర మేమంటే ఈ రచనలో ఆయన పాండవులకు రాజ్యాధికారం లేదని నిరూపించి ఒప్పించారు. కారెంపూడి కదనం, కురుక్షేత్ర సంగ్రామం రెండూ నాటికలే – ఇక కవిరాజు ఇతర రచనలు : పల్నాటి పౌరుషం, గోపాల రాయ శతకం, కొండ వీటి పతనం, రాణా ప్రతాప్, భగవద్గీత మొదలైనవి. భగవద్గీత రచన భగవద్గీతను సమర్థిస్తూ రాసింది కాదు. విమర్శిస్తూ వెలువరించిన ఒక వ్యంగ్య రచన. అలాగే, రాణా ప్రతాప్ రచన విషయంలో ఒక విచిత్రం జరిగింది. అది అచ్చులో ఉండగానే అందులోని విషయం ఎలా బయటికి చేరిందో, అది నాటి ప్రభుత్వ దృష్టికి ఎలా వెళ్ళిందో తెలియదు. కానీ, ఆ రచన అచ్చవుతూ ఉండగా ప్రెస్‌లోనే నాటి బ్రిటీష్ ప్రభుత్వ నిషేధానికి గురైంది.

1911లో బందరు నోబెల్ కాలేజిలో ఇంటర్మీడియట్ చదివారు. అప్పుడే చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి శిష్యరికం చేసి మొదట అష్టావధానం, తరువాత శతావధానం చేయగలిగారు. ఆ వయసులో అంతటి ధారణాశక్తిని, సాహిత్యం మీద సాధికారతను సాధించటం మామూలు విషయం కాదు. అయితే చదువు పూర్తి చేసి ఏదో ఒక వృత్తిలో స్థిరపడాల్సి ఉంది గనుక, అవధానాలు మానేసి న్యాయశాస్త్రం చదవడానికి 1913లో బొంబాయి వెళ్ళారు. ఏదో కారణం వల్ల వెంటనే తిరిగొచ్చారు.

1914లో ఐర్లాండ్‌లోని డబ్లిన్ యూనివర్శిటీకి వెళ్ళి అక్కడ న్యాయ శాస్త్రం చదివారు. దానితో పాటు ఆంగ్ల సాహిత్యాన్నీ చదివారు. అయితే



అక్కడ కూడా ఆయన పంచెకట్టుతోనే గడిపేవారు. 'ఏ దేశంలో ఉంటే ఆ దుస్తులే వేసుకోవాలి గానీ ఇదేమిటని' అక్కడ బ్రిటీష్ మహిళ హేళన చేసింది. అయితే ఆయన ఖాతరు చేయలేదు. తన తెలుగుతనాన్ని, పంచెనూ వదులుకోలేదు. ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయమేమంటే, ఆయన డబ్లిన్‌లో ఉన్నా – ఆయన మనసు ఇక్కడ తెలుగు నేలమీదే ఉండేది. డబ్లిన్ నుంచి ఇక్కడి కృష్ణా పత్రికకు వ్యాసాలు రాసేవారు. అంతే కాదు 'శంభుక వధ' అనే ప్రసిద్ధ రచన ఆయన డబ్లిన్‌లో ఉండగా రాసిందే ! అనిబిసెంట్ చేస్తున్న హోంరూల్ ఉద్యమానికి మద్దతుగా రాశారు. మద్దతివ్వండని ఇక్కడ ప్రజల్ని ప్రోత్సహించారు. అక్కడి నుండే ఎన్నో దేశభక్తి గీతాలు అందించారు. ఆ రకంగా హేతువాదం, మానవ వాదం తెలుగు సాహిత్యంలో ప్రవేశపెట్టినవాడిగా కవిరాజు త్రిపురనేనికి గుర్తింపు వచ్చింది.

డబ్లిన్ నుంచి తిరిగి వచ్చి త్రిపురనేని 1917లో తొలుత మచిలీపట్నంలో న్యాయవాదిగా నాలుగైదేళ్ళు ప్రాక్టీసు చేశారు. 1922లో అక్కడి నుండి తెనాలికి మారి, న్యాయవాదిగా అక్కడ స్థిరపడ్డారు. వృత్తితో పాటు, సామాజిక అన్యాయాల్ని, మత అరాచకాల్ని ఎదిరించే తన ప్రవృత్తిని మేల్కొల్పారు. రాజా రామ్మోహన్‌రాయ్, రానడే, కందుకూరి, గురజాడ వంటి వారి ఆదర్శాల్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేవారు. ఇలాంటి సంఘ సంస్కరణ కార్యక్రమాల వల్ల ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారు. ఫలితంగా 1925లో తెనాలి పురపాలక సంఘానికి జస్టిస్ పార్టీ తరఫున ఎన్నికయ్యారు. అయితే ఆయన సంస్కరణ వాదం ఆయన పదవికి ముప్పు తెచ్చింది. పురపాలక సంఘ అధ్యక్షునిగా జంతు బలుల్ని నిషేధిస్తే – అవిశ్వాస తీర్మానం పెట్టి ఆయనను పదవి నుండి దింపేశారు. త్రిపురనేని వారు కంగారుపడలేదు. ఆ వెంటనే జరిగిన ఎన్నికల్లో మళ్ళీ ఘనవిజయం సాధించి పదవి చేజిక్కించుకున్నారు. జంతుబలుల్ని మళ్ళీ నిషేధించారు. అంతే ప్రత్యర్థులు దిక్కుతోచక తోక ముడిచారు. ఈ సంఘటనతో మనకు నిరీశ్వరవాది, బ్రిటీష్ పార్లమెంట్ మెంబర్ ఛార్లెస్ బ్రాడ్లా (1833–1891) విషయం గుర్తుకొస్తుంది. ఆయన దేవుడి మీద ప్రమాణం చేయనని అన్నందుకు, ఆత్మసాక్షిగా మాత్రమే చేస్తానన్నందుకు వేధించి, వేధించి డిస్మిస్ చేశారు. అయినా ఆయనే మళ్ళీ ఎన్నికై వచ్చారు. చివరకు ఆనాటి బ్రిటీష్ పార్లమెంట్ వ్యవస్థ దిగొచ్చింది. ఎవరి ఇష్టప్రకారం వారు ప్రమాణ స్వీకారం చెయ్యొచ్చని 1888లో బిల్లు పాస్ చేసుకుంది.

సంఘ సంస్కర్తగా కృషి చేస్తూ వచ్చిన కవిరాజు తను నివాసమున్న ఇంటికి 'సూతాశ్రమం' – అని పేరు పెట్టుకున్నారు. వేదాలు, పురాణాలు ఎంత నీతిబాహ్యంగా ఉన్నాయో చెప్పడానికి తన ఆత్మీయ మిత్రుడు కుప్పుస్వామి పేరుతో 'కుప్పుస్వామి శతకం' (1930) రాశారు. ''పరుల నీ ముందు దిట్టెటివాడు నిన్ను / నొరిని ముందు దిట్టక యుండ బోడు / చనువు రవ్వంత వానికి ఒసంగరాదు / ముప్పు ఒచ్చున్ దప్పక దాన గుప్పుస్వామి'' నీ ముందు వేరే వాళ్ళను తిట్టేవాడు, వేరే వాళ్ళ ముందు నిన్ను తిట్టడని నమ్మకమేమిటీ? అలాంటి వాడికి ఏ మాత్రమూ చనువు ఇవ్వగూడదని హెచ్చరిస్తూ చెప్పిన పద్యం ఇది. మరోవైపు అస్పృశ్యతకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తూ, మంత్రాలు లేని పెళ్ళి విధానానికి సరళమైన తెలుగులో ఒప్పందాలు – ప్రమాణాలతో ఒక పెళ్ళి విధానం (వివాహ విధి 1930) రూపొందించారు. దాని ప్రకారం ఎన్నో కులాంతర వివాహాలు జరిపించారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆయన పురపాలక సంఘ అధ్యక్షుడిగా నిరాఘాటంగా 13 ఏళ్ళు నిలదొక్కుకున్నారు. ప్రజాభిమానం ఎంతగా పెరిగిపోయిందంటే, 1940లో గుడివాడలో ఆయనతో గజారోహణం చేయించి, ఘనంగా సన్మానించుకున్నారు. ఆ రోజుల్లోనే ఆంధ్రమహాసభ 'కవిరాజు' బిరుదునిచ్చి గౌరవించుకుంది. 1941లో ప్రఖ్యాత మానవవాది ఎం.ఎన్.రాయ్ తెనాలిలోని వీరి సూతాశ్రమాన్ని సందర్శించారు. కవిరాజు ఖ్యాతి దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిందనడానికి ఇదొక మంచి ఉదాహరణ.ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మూడుసార్లు సెనెట్ మెంబరయ్యారు.

వీరగంధము తెచ్చినారము వీరుడెవ్వడో తెల్పుడీ
పూసి పోదుము మెడను వైతుము పూలదండలు భక్తితో –

అనే ప్రసిద్ధ గీతం అందరికీ తెలిసిందే. అది కవిరాజు త్రిపురనేని రామస్వామి రచనే. ఒక స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన బ్రిటీష్ పాలకు లపైకి తన జీవితాంతం అక్షర తూటాలను సంధిస్తూ వచ్చారు. కేవలం 56 ఏళ్ళు జీవించిన వీరు, ఎన్ని రంగాలలో ఎంతెంత కృషి చేస్తూ కూడా ఒక హేతువాదిగా, ఒక మానవవాదిగా అజేయంగా నిలబడడం సామాన్యమైన విషయం కాదు. అందువల్ల ఆయన రాసిన ఆ ప్రసిద్ధ గీతంలోని వీరుడెవరో కాదు. నిస్సందేహంగా ఆయనే! అందువల్ల కవిరాజు త్రిపురనేని రామస్వామి అందించిన స్ఫూర్తిని నిలబెట్టుకుంటూ మనం ముందుకు సాగాల్సి ఉంది!

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త

# తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతిరూపం జాతరలు

తెలంగాణ పల్లె పల్లెలో జాతరలు జరుగుతున్నాయి. వాటిలో కొన్ని మాత్రమే ప్రముఖంగా కనిపిస్తాయి. సమ్మక్క సారలమ్మ జాతర అనేది ములుగు జిల్లా, తాడ్వాయి మండలానికి చెందిన మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. భారతదేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే. వివిధ రాష్ట్రాల నుంచి పదికోట్ల మందికి పైగా హాజరు అవుతారని అంచనా.ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారతదేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్కసారక్క. 'దేశంలోనే అతి పెద్ద గిరిజన జాతర'గా గణతికెక్కిన మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది. మన రాష్ట్రం నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ రాష్ట్రాల నుండి కూడా భక్తులు తండోపతండాలుగా వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.

### నాగోబా జాతర

యేటా పుష్యమాసము అమావాస్య రోజున జాతర ప్రారంభ మవుతుంది. సర్పజాతిని పూజించడమే ఈ జాతర ప్రత్యేకత. పుష్యమాసము అమావాస్య రోజున తమ ఆరాధ్య దైవమైన నాగోబా (శేషనారాయణ మూర్తి) పురివిప్పి నాట్యమాడుతాడని గిరిజనుల నమ్మకం. అమావాస్య నాడు సరిగ్గా సాయంత్రం ఏడు గంటల నుంచి రాత్రి పన్నెండు గంటల మధ్య కాలంలో గిరిజన పూజారులకు తమ ఆరాధ్య దైవం ఆదిశేషువు కనిపిస్తాడని, వారందించే పాలు తాగి ఆశీర్వదించి అదృశ్యమవుతాడని గిరిజనులు విశ్వసిస్తారు.ఆదిమ గిరిజనుల్లో మేస్రం వంశీయుల ఆరాధ్యదైవం నాగోబా గోండుల దేవుడు. నాగోబా దేవాలయం ఆదిలాబాద్ కు 40 కిలోమీటర్ల దూరంలో ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ దగ్గర కెస్లాపూర్ గ్రామంలో ఉంది.కెస్లాపూర్‌లో జరిగే ఈ జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. కెస్లాపూర్ జనాభా 400 కు మించదు. కాని పండగనాడు లక్షలాది మందితో అది జనారణ్యంగా మారుతుంది.

నాగోబా చరిత్రను గోండు గిరిజనులు రకరకాలుగా చెప్పుకుంటారు. పూర్వం మేస్రం కుటుంబానికి చెందిన నాగాయిమోతి రాణికి నాగేంద్రుడు కలలో కనిపించి సర్పం రూపంలో ఆమె గర్భాన జన్మిస్తానని చెప్పాడని, ఆ కల నిజమైందని గోండుల నమ్మకం. సర్పరూపంలోని నాగేంద్రునికి తల్లి అంటే రాణి తన తమ్ముడి కూతురు గౌరీతో వివాహం జరిపించింది. అత్త ఆజ్ఞ మేరకు గౌరీ భర్తను బుట్టలో పెట్టుకుని గోదావరి ప్రయాణం కాగా, ఒక చోట పాము ఉడుం రూపంలో కనిపించగా ఆ ఊరు ఉడుంపూరైంది. ఆ తర్వాత గౌరి ధర్మపురి వద్ద గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లగా ఆమెను చూసి నాగేంద్రుడు మనిషి రూపంలోకి మారాడని, అయితే పేరు ప్రతిష్టలు కావాలో, సంప్రదాయం కావాలో తేల్చుకో అనగా గౌరి సంప్రదాయాలను లెక్కచేయక పోవడంతో తిరిగి పాముగా మారాడని కథ. ఆ తర్వాత ఉడుంపూర్ నుంచి గరిమెల వరకు అతని కోసం వెతికిన గౌరి గోదావరి లో సత్యవసి గుండంలో కలిసిపోయిందని, నాగేంద్రుడు ఆమె వెంట ఉంచిన ఎద్దు రాయిగా మారిందని భక్తుల విశ్వాసం. ఆ తర్వాత పెళ్లి అయిన ప్రతి జంటకు నాగేంద్రుడి సన్నిధిలో పరిచయం చేయాలని (భేటి కోరియాక్) చెప్పి నాగేంద్రుడు కెస్లాపూర్ గుట్టల్లోకి వెళ్లిపోయాడని చెప్తుంటారు. అదే కెస్లాపూర్ గ్రామంగా మారిపోయింది. నాగేంద్రుడు వెళ్లిన గుట్ట వద్ద నాగోబా దేవాలయాన్ని నిర్మించారు. మేస్రం వంశం కింద 22 తెగలు వస్తా యి. ఏడుగురు దేవతలను కొలిచే వారంతా మేస్రం వంశీయుల కిందికి వస్తారు. మడావి, మర్సకోల, పుర్క, మేస్రం, వెడ్మ, పంద్రా, పుర్వేత ఇంటి పేర్లు గల వారంతా మేస్రం వంశంలో వస్తారు. నాగోబా జాతర ప్రపంచంలోని అతి పెద్ద గిరిజన జాతర.

కోడిపందేలు, జూదం, పేకాట, అశ్లీల నృత్యా లు హోరెత్తించే పందెం రాయుళ్లకు, బెట్టింగ్ బంగారాజులకు, అల్ట్రా కల్చర్ కు భిన్నంగా తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటి చెప్పే విధంగా జాతరలు జరుగుతున్నాయి.

### ప్రధాన జాతరలు

సమ్మక్క సారక్క జాతర (మేడారం, జయశంకర్ భూపాల్ పల్లి), ఏడు పాయల జాతర (మెదక్ జిల్లా), గొల్ల గట్టు జాతర (సూర్యాపేట జిల్లా), కొండగట్టు జాతర (జగిత్యాల జిల్లా), కొమరవెల్లి మల్లన్న జాతర(సిద్ధిపేట జిల్లా) , నాగోబా జాతర (ఆదిలాబాద్ జిల్లా), ఐనవోలు మల్లన్న జాతర (మైలారం దేవుడు) (వరంగల్ రూరల్ జిల్లా)భీమన్న జాతర (జగిత్యాల జిల్లా) బెజ్జంకి జాతర (సిద్ధిపేట జిల్లా)వేలాల జాతర (కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా), తేగడ జాతర (భద్రాది కొత్తగూడెం జిల్లా)మేళ్లచెరువు జాతర (సూర్యాపేట జిల్లా), సిద్దులగుట్ట జాతర (నిజామాబాద్ జిల్లా), నల్ల కొండ జాతర (జగిత్యాల జిల్లా), మహంకాళి జాతర (సికింద్రాబాద్), పెద్దమ్మ జాతర (హైదరాబాద్)మన్నెంకొండ జాతర (మహబూబ్ నగర్ జిల్లా), రంగాపూర్ జాతర (నాగర్ కర్నూలు జిల్లా), సిరిసనగండ్ల (నాగర్ కర్నూలు జిల్లా)కొరివి జాతర (మహబూబాబాద్ జిల్లా), తుల్జాభవాని జాతర (నల్గొండ జిల్లా), కురుమూర్తి జాతర (మహబూబ్ నగర్ జిల్లా)గద్వాల్ జాతర (జోగులాంబ గద్వాల జిల్లా)చేవెళ్ల జాతర (రంగారెడ్డి జిల్లా) జోగి నాథుని జాతర (సంగారెడ్డి జిల్లా), కేతకి సంగమేశ్వర స్వామి జాతర (సంగారెడ్డి జిల్లా), ప్రతాపరుద్ర సింగరాయ జాతర (సిద్దిపేట జిల్లా), చిత్తరమ్మ జాతర (హైదరాబాద్) కొమ్మాల జాతర (వరంగల్ రూరల్ జిల్లా), అయక్ లేదా భీమన్న జాతర (ఆదిలాబాద్ జిల్లా). తెలంగాణ రాష్ట్రంలోని జాతరలన్ని జానపదుల జీవన విధానానికి, విశ్వాసాలకు, ధార్మిక జీవనానికి అద్దం పడుతాయి.

డా. వెన్నెల గద్దర్, చైర్ పర్సన్,
తెలంగాణ సాంస్కృతిక సారథి

## రంగనాథస్వామి వారి కల్యాణోత్సవ ప్రత్యేక పూజలు

రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ప్రజాపక్షం / సంగారెడ్డి :** అందోల్ పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మక పుణ్యక్షేత్రమైన భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సామాన్య భక్తులతో కలసి కళ్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించారు. అనంతరం శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వాతావరణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో మార్కెపెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి సురేందర్‌గౌడ్, ఎస్ కృష్ణారెడ్డి, చిట్టిబాబు ,రామకృష్ణ, ప్రవీణ్ ,మున్నూరు కిషన్, ప్రదీప్‌గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుక 'ప్రజాపక్షం'




**ప్రజాపక్షం/ముధోల్ :** ప్రతి అక్షరం ప్రజల కోసం అనే నినాదంతో ముందుకొచ్చిన ప్రజాపక్షం పత్రిక ప్రజల గొంతుకగా నిలిచి అందరి మన్నలను పొందుతోందని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్,విట్టోలి గ్రామ సర్పంచ్ కాలేవార్ సుచరిత దిగంబర్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని సిఐ కార్యాలయంలో ప్రజాపక్షం దినపత్రిక 2026 సంవత్సరపు క్యాలెండర్‌ను పాత్రికేయులు సునీల్‌తో కలిసి ఆవిష్కరించారు.అదేవిధంగా మండలంలోని విట్టోలి గ్రామ సర్పంచ్ కాలేవార్ సుచరిత దిగంబర్ సైతం నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సమాచారం అందించడమే కాకుండా ప్రజల సమస్యలపై నిరంతరం కథనాలు రాస్తూ ప్రజల సమస్యలపై నిరంతరం కథనాలు రాస్తూ ప్రజల పత్రికగా నిలుస్తోందని కొనియాడారు.తాము ప్రజలకు చేస్తున్న నిరంతరం ప్రజాపక్షంలో ప్రచురించి తమ సేవలను గుర్తిస్తున్న పత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెతటరీ గాడేకర్ గంగాధర్,నాయకులు పోషెట్టి,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుడ్మెత యశ్వంతరావు



**ప్రజాపక్షం / జైనూర్ :** మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుడ్మెత యశ్వంతరావు డిమాండ్ చేశారు. శనివారం సిర్పూర్ యు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆత్రం గోవిందరావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం సరికాదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం విబిజిరామ్ జీ వల్ల కూలీలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు వంద రోజుల పని కల్పించాలనే లక్ష్యంతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగా ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకురావడం సిగ్గుచేటని విమర్శించారు. కొత్తగా ప్రవేశపెట్టిన విబిజిరామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆత్రం గోవిందరావు, మండల నాయకులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 158

జరిమానా రూ. 14 లక్షల 50 వేలు విధింపు



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిదిలో నిజామాబాద్, ఆర్మూర్, బోదన్ డివిజన్, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో గత వారం రోజులలో ఈనెల 19 నుండి 23 వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మొత్తం 158 కేసులు నమోదు చేయడం జరిగిందని, వీరినందరిని సంబందిత కోర్టులలో హాజరు పరచగా న్యాయస్తానం వీరి నుండి రూ. 14 లక్షల 50 వేలు జరిమానా విధించడం జరిగిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో 13 మందికి వారం రోజుల పాటు జైలుశిక్ష విధించడం జరిగిందన్నారు. ప్రజలు మద్యంసేవించి వాహనాలు నడపరాదని, వాహనదారులు వాహనానికి సంబంధించిన పత్రాలు సక్రమంగా తమ వద్ద ఉంచుకోగలరని ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెస్సీ ఫారంలో ప్రజాబాట

విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాబాట భాగంగా శనివారం ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సీ ఫారం గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. అధికారులు గ్రామంలోని వీధుల వెంబడి తిరుగుతూ ప్రమాదకరంగా మారిన విద్యుత్ వ్యవస్థను పరిశీలించారు. ప్రధానంగా వేలాడుతున్న లూజ్ వైర్లు, తుప్పు పట్టి బలహీనంగా ఉన్న పాత కరెంట్ ఫోల్స్, విరిగిపోయే స్థితిలో ఉండి ప్రమాదాలకు సంకేతంగా మారిన విద్యుత్ స్తంబాలను గుర్తించారు. ప్రజల రక్షణే తమ ప్రాధాన్యతని, గుర్తించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తొందరలోనే కొత్త పోల్స్ ఏర్పాటు చేసి, వైర్లను సరిచేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సర్పంచి నోముల జయశ్రీ, ఉప సర్పంచి అబ్దుల్ బషీర్, వార్డు సభ్యులు ప్రతిమ, గోపి కుమార్, యాస నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జువ్వాజి రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నూర్ మున్సిపాలిటీకి..

# స్వాగత తోరణం

రూ. 50 లక్షలు నిధులతో ఏర్పాటు చేయనున్న మంత్రి గడ్డం వివేకానంద



**ప్రజాపక్షం / చెన్నూర్ :** చెన్నూర్ మున్సిపాలిటీ ప్రవేశ ప్రాంతం వద్ద 50 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో స్వాగత తోరణం ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పట్టణంలో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఖమాన పనులకు, కోటి రూపాయలతో వివిధ వార్డుల్లో కల్వర్టుల నిర్మాణానికి, 50 లక్షల రూపాయలతో పార్కు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణంలో దాదాపు 50 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. కోటి 20 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో స్మశాన వాటిక పనులు చేపడుతున్నామని, అంబేద్కర్ విగ్రహం సమీపంలో కోటి రూపాయలతో జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కోరిక మేరకు చెన్నూర్ లో ఆర్టిసి డిపో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో మూడున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 250 బోర్లు వేశామని, అమృత్ పథకంలో భాగంగా 30 కోట్ల రూపాయలతో చేపట్టిన ఇంటింటికి నల్లా కనెక్షన్ పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు తుది దశలో ఉన్నాయని కలెక్టర్ కుమార్ దీపక్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేసిందే

# కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతును రాజును చేసిందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని కంఠేశ్వర్ బైపాస్‌లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ చేశామని, రైతు భరోసా, బోనస్ ఇచ్చామన్నారు. జిల్లాలో అత్యధికంగా వరి పంట పండిందని, అత్యధికంగా రైతులకు బోనస్ జిల్లా రైతులకు వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సబ్సిడీ కింద వ్యవసాయ శాఖ రైతులకు 50 శాతంకు పనిముట్లను అందజేస్తుందన్నారు. ఈ పనిముట్లు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. రూరల్ నియోజకవర్గంలో ఏడు మండలాల్లో కలిపి 96 మంది లబ్ధిదారులకు వ్యవసాయ శాఖ నుండి వివిధ రకాల పనిముట్లను శాతం సబ్సిడీ కింద ఇవ్వటం జరిగిందన్నారు. సబ్సిడీ కింద ఇచ్చిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయమే దండగా అన్న గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతును రాజు చేసిందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. అనంతరం లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, మాజీ ఐడీసీయంయస్ చైర్మన్ సాయరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ రాంచందర్ గౌడ్, రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, వ్యవసాయాధికారి రైతులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కోరంపల్లి నూతన కార్యవర్గం



**ప్రజాపక్షం/టేక్మాల్ :** టేక్మాల్ మండలంలోని కోరంపల్లి గ్రామ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను సంగారెడ్డిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలియజేస్తూ,గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూ చించారు. కోరం పల్లి సర్పంచ్ లక్ష్మి ప్రసన్న వినీత్ కుమార్, ఉప సర్ప ంచ్ నాగరాజు, వార్డు సభ్యులు కృష్ణ, కేశయ్య, పద్మ వెంకటమ్మ, సత్య మ్మ, జిల్లా ఆర్టీఏ సభ్యుడు మల్లారెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు విట్టల్, కృష్ణమూర్తి, పరమేశ్వర్, దుర్గేష్, భూషణం, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత



**ప్రజాపక్షం / భీమిని/ మంచిర్యాల :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా గర్భవతులకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత ఆదేశించారు. శనివారం మంచిర్యాల జిల్లా భీమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మంచిర్యాల పట్టణంలోని షంషీర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గర్భవతులకు మాతా శిశు సంరక్షణ కార్డులను అందజేసి, వాటిలోని వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. వంద శాతం గర్భవతుల నమోదుతో పాటు చిన్నారులకు సకాలంలో టీకాలు వేయాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 102, 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకునేలా ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా సర్పంచుల సహకారంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో కమిషనర్ల ద్వారా పారిశుధ్య పనులు పర్యవేక్షించాలన్నారు. భీమిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో సమావేశమై కన్నెపల్లి కొత్త ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం దృష్ట్యా విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచరిత, డిపిఓ ప్రశాంతి, సూపర్వైజర్ మార్త, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితులను వేధింపులకు గురి చేయొద్దు

రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలో రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం సాయంత్రం పర్యటించారు.గ్రామంలోని దళితులకు చెందిన భూములను వారి ఇష్టానికి విరుద్ధంగా, బలవంతంగా తీసుకుంటున్నారన్న ఫిర్యాదులపై ఆయన గ్రామాన్ని సందర్శించి,భూ యజమానులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.భూయజమానుల సమ్మతి లేకుండా వారి భూములను స్వాధీనం చేసుకునే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించే అధికారం ఎవరికీ లేదని, దళితుల హక్కులకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం సహించదని అన్నారు.ఇచ్చినంత భూమిని మాత్రమే తీసుకోవాలని,వారి ఇష్టానికి విరుద్ధంగా బలవంతంగా భూములు స్వాధీనం చేసుకుంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో చట్టాన్ని చేతిలోకి తీసుకుని అనధికారికంగా దళితులను వేధింపులకు గురి చేయవద్దని సూచించారు. ఎఎస్పి సాయికిరణ్, ఆర్డీవో రత్నకళ్యా ణి,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ద యానంద్,ఈడీ ఎస్సి కార్పోరేషన్ శంకర్, మల్లేష్,అధికారులు పాల్గొన్నారు.

## పొలం బాట ద్వారా ఇలేగాం రోడ్లకు రూ.10 లక్షలు మంజూరు

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా మండలంలోని ఇలేగాం గ్రామంలో పొలం బాట ద్వారా రెండు రోడ్లకు 10 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు.హనుమాన్ అలయం నుండి కొత్త చెరువు రోడ్ కు 6 లక్షల రూపాయలు,కేసరి పొలం నుండి రాజారామ్ గుట్ట రోడ్ కు 4 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు చెప్పారు.శనివారం సర్పంచ్ తో పాటు గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు ఎమ్మెల్యేను కలిసిన సందర్భంగా పోసిడింగ్ కాపీ ని అందజేశారు.హనుమాన్ మందిర నిధులు త్వరగా ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా ఫైనాన్స్ క్లియరన్స్ కావడం జరిగిందని,మార్చి లోపు డబ్బులు వస్తాయని తెలిపారు.అదే విధంగా దశల వారిగా సమస్యలు పరిష్కరిస్తాననిన దేగాం నుండి ఉమ్రి వరకు మండల రహదారి నిర్మాణానికి నిధుల విషయమైప ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో సర్పంచ్ శ్రీనివాస్,ఉప సర్పంచ్ పి.శ్రీనివాస్ తో విడిసీ చైర్మన్ రత్నకర్,వైస్ చైర్మన్ శంకర్,కమిటీ బాధ్యులు కృష్ణ సెట్,దేవిదాస్ పటేల్,మాజీ ఎం.పి.టి.సి ఉప్పు రాజేశ్వర్,తదితరలు ఉన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్‌ను పరామర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** నగర శివారులో తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా గంజాయి తరలిస్తున్న వారు కారుతో ఢీకొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడి నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సౌమ్యకుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. సౌమ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ ఉమెన్ కానిస్టేబుల్‌పై హత్యయత్నానికి పాల్పడటాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, బాధ్యులైన వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని కమీషనర్‌ను కోరుతామన్నారు. సౌమ్య వెంటిలేటర్‌పై ఉన్నారని, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ 48 గంటల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచాలని వైద్యులు తెలిపారని కలెక్టర్ వెల్లడించారు. సౌమ్య ఆరోగ్యం సహకరించిన వెంటనే ఉన్నత స్థాయి వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించేలా ఏర్పాట్లు చేశామని, ఆమె వైద్యం కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వ పరంగా అందించడం జరుగుతుందని తెలిపారు. వెంటనే ఘటనా స్థలంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ స్వప్న తక్షణమే స్పందించి సౌమ్యకు సీపీఆర్ చేయటం ఎంతగానో ఉపకరించిందని, కలెక్టర్ వెంట ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి తదితరులున్నారు.

### విధి నిర్వహణలో స్వీయ భద్రత

ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులందరూ విధి నిర్వహణ సమయంలో స్వీయ భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. అభివృద్ధి పనుల ప్రగతిపై కలెక్టరేట్‌లో శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ఘటనను ప్రస్తావించారు. విధి నిర్వహణలోని తరుణంలో హత్యయత్నానికి గురై తీవ్రంగా గాయపడిన సౌమ్య ఘటన తనను ఎంతగానో కలిచివేసిందన్నారు. విధులు నిర్వర్తించే సమయాలలో ఉద్యోగులు అందరూతగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన నిర్మల్ కిరణం

గైని భోజన్నకు 'అక్షర ప్రవీణ'పురస్కారం



**ప్రజాపక్షం/ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండలం కారేగాం గ్రామానికి చెందిన సాహితీ వేత్త,జర్నలిస్ట్ గైని భోజన్న(నాని) జాతీయ స్థాయి గుర్తింపుతో జిల్లా ఖ్యాతిని చాటారు.విజయవాడ వేదికగా శ్రీశ్రీ కళా వేదిక,వివిధ సాహిత్య సంస్థల ఆధ్వర్యంలో జరిగిన మహోత్సవంలో అయనకు 'అక్షర ప్రవీణ' జాతీయ పురస్కారాన్ని అందజేసి,'సంపూర్ణ కవి' బిరుదుతో సత్కరించారు.గత 23 ఏళ్లుగా కళారంగం తో జర్నలిజంలో భోజన్న చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ గౌరవం దక్కింది.ముఖ్యంగా సాహితీ దిగ్గజాలైన శ్రీనాథ మహాకవి,భక్త రామదాసు,ఏనుగు లక్ష్మ ణ కవి వారసుల చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకోవడం విశేషం,రెండు తెలుగు రాష్ట్రాల నుండి వందలాది మంది కవులు పాల్గొన్న ఈ సభలో,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ఎంపికైన ఏకైక వ్యక్తిగా భోజన్న నిలిచారు.స్వయంకృషితో,ఎన్నో అవమానాలను భరిస్తూ జాతీయ స్థాయికి ఎదిగిన అయన ప్రస్థానం స్థానిక కళాకారులకు స్ఫూర్తినిస్తోంది.

# ప్రతీ కుటుంబానికి ఆడపిల్ల ఒక వరం

మెదక్ జిల్లా అదనపు ఎస్పి మహేందర్



**ప్రజాపక్షం/మెదక్ :** ఆడపిల్ల ఉన్న ప్రతీ ఇల్లు ఎప్పుడు సంతోషకరంగా ఉంటుందని ఆడపిల్ల కుటుంబానికి వరమని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం గురుకుల పాఠశాల బాలికలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు ఎస్పీ పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై క్రమం తప్పకుండ వివిధ శాఖల అధికారులను సమన్వయము చేస్తు.. ఉజ్వల అనే కార్య క్రమాన్ని చేపట్టామన్నారు. ఆడపిల్ల లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ఉజ్వల ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉజ్వల కమిటీలను ఏర్పాటు చేసి బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం పై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. అలాగే బేటీ బచావో డిజిటల్ హటావో అనే సందేశంతో బాలికలను డిజిటల్ దుర్వినియోగం నుండి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతి బాలికకు విద్య అందించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమని పే ర్కొన్నారు.సమాజంలో మహిళల కు, ఆడపిల్ల లకి గొప్ప హోదా ఉండాలన్నారు.మన జిల్లాలో అమ్మాయిలకె చదువు మీద ఎక్కువ ఆసక్తి ఉందని తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ఒక్క చదువులోనే కాక క్రీడల్లో, ఎన్ సిసి, సాంస్కృతిక కార్యక్రమాలలో ఆడపిల్లలు భాగస్వా మ్యం అయ్యేల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. వారికి సరైన నైపుణ్యాలను అందిస్తే.. ఆకాశమే హద్దు గా వారి భవిష్యత్ సాగుతుందన్నారు.సమాజంలో మహిళలు, ఆడపిల్లల మీద ఉండే సాంఘిక వివక్ష ను అరికట్టి వారిప్రాధాన్యత గురించి అవగాహన పెంచడానికి అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం డిడబ్ల్యూఓ హేమ భార్గవి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ఎండి. షరీఫ్ మృతి బాధాకరం

మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ పట్టణం ఖువ్వతుల్ ఇస్లాం వీధికి చెందిన యండి.షరీఫ్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ లు శనివారం మెదక్ పట్టణంలో షరీఫ్ మృతదేహానికి నివాళులర్పించారు. పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతుని ప్రార్థింహచారు. మెదక్ మున్సిపల్ మా జీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, నాయకులు షాకీ ర్,మాయ శ్రీనివాస్,ఎంబిపూర్ మహేష్ ఉన్నారు.



## సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు

### తక్షణమే నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ మంత్రికి హరీష్‌రావు బహిరంగ లేఖ



**ప్రజాపక్షం/సిద్దిపేట :** సాగునీటి కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారని.. వరి నాట్లు వేసిన రైతులను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాసారు. ఈమేరకు శనివారం పత్రిక ప్రకటను విడుదల చేశారు. స్వాతంత్య్రం వచ్చిన నాటి నుండి ఉమ్మడి మెదక్ జిల్లాలో సాగు,తాగు నీటికి నోచుకోలేదని, తెలంగాణ వచ్చాక కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ రిజర్వాయర్ ద్వారా గత ఆరుసంవత్సరాలుగా జిల్లాలో రైతాంగానికి గోదావరి జలాలు అందించినట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన ఐదు జిల్లాలు సిద్దిపేట, మెదక్, యాదాద్రి,జనగామ, సిరిసిల్లా జిల్లాలకు సాగు, తాగునీరు అందించినట్లు తెలిపారు. నాలుగు ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్ష,పరోక్షంగా కలిసి 3లక్షల ఎకరాలకు పంట పండిందన్నారు. ఈ సంవత్సరం యదావిధిగా సాగునీరు, అందించేందుకు నీటి ప్రణాళిక కమిటీని ఆదేశించాలని లేఖ ద్వార కోరారు. ఇప్పటికే యాసంగిలో వరినాట్లు వేసుకొని రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం పక్షాన నీటి విడుదలకు భరోసా ఇవ్వాలని చెప్పారు. నీటి విడుదల కోసం ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఉమ్మడి జిల్లా రైతుల పక్షాన ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రిక 'ప్రజాపక్షం'



**ప్రజాపక్షం/అంతర్గాం :** ప్రజాపక్షం జాతీయ దిన పత్రిక ప్రతిరోజూ సమాజంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నదని పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల తహసీల్దారు తూము రవీందర్ పటేల్ అన్నారు. శనివారం తహసీల్ కార్యాలయంలో ప్రజాపక్షం దిన పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల వద్దకు చేరవేసేందుకు ప్రజాపక్షం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నిజాలను వెలుగులోకి తెస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న ఈ పత్రిక ఇదేవిధంగా ముందుకు సాగాలని అకాంక్షిస్తూ పత్రికా యాజమాన్యాన్ని, పాత్రికేయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్ పానగంటి సత్యనారాయణ, బ్రహ్మణపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు చల్లా రవీందర్‌రెడ్డి, ప్రజాపక్షం అంతర్గాం, రామగుండం మండలాల పాత్రికేయులు కాంపెల్లి మల్లిఖార్జునస్వామి, సందూరి చంద్రమౌళి, తహసీల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి: ఇన్‌చార్జి కలెక్టర్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఫ్లెక్సిపై బాలికలను ఉద్దేశించి స్కై ఇస్ ద లిమిట్ అని రాశారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాల్లో వ్యాస రచన, డ్రాయింగ్, స్పీచ్ ఇతర పోటీలు నిర్వహించగా, విద్యార్థులు గీసిన చిత్రాలను పరిశీలించి.. అభినందించారు. విజేతలకు ఇంచార్జి కలెక్టర్ చేతుల మీదుగా డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. బాలికలు... బాలుర మధ్యలో ఉన్న జనాభా సంఖ్య అంతరం తగ్గాలని పేర్కొన్నారు. పలువురు మహిళలు ఉన్నత స్థానాల్లో ఉండగా వారి విజయగాథలు వివరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతం నుంచి తన రాజకీయ జీవితం ప్రారంభించి, ఎన్నో ఇబ్బందులను అధిగమించి దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి మేరికోమ్ ఎన్నో కష్టాలను ఎదుర్కొని బాక్సింగ్ లో విశేష ప్రతిభ చూపి ప్రపంచ క్రీడల్లో పథకాలు సాదించారని గుర్తు చేశారు. ఇరా సింఘాల్ 62 శాతం వైకల్యం ఉన్నా 2014 యూపీఎస్సీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించి, ఐఏఎస్ గా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఎన్నో ఇబ్బందులు, అడ్డంకులు ఉన్నా వారు ఉన్నత స్థానాలకు ఎదిగారని వివరించారు. విద్యార్థినులు సానుకూల దృక్పథంతో మంచి ప్రణాళిక ప్రకారం చదవాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని, వివిధ ఉపాధి కల్పించే వృత్తుల్లో, ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో ప్రార్థనలకు, ఇబ్బంది లేకుండా చర్యలు: కలెక్టర్

**ప్రజాపక్షం/సిద్దిపేట :** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనలకు ఇతర అధ్యాత్మిక కార్యక్రమాలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం సిద్దిపేట సమీకృత కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులు, ముస్లీం పెద్దలతో జిల్లా కలెక్టర్ హైమావతి రంజాన్ మాస ఏర్పాట్లపై చర్చించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరీ 18 నుండి మార్చి 19 వరకు రంజాన్ మాసం ఉందన్నారు. రంజాన్ మాసం ముస్లీంలకు అతి పవిత్రమైన మాసం అని, ఈ మాసంలో ముస్లీంలు నిష్టగా ఉపవాసాలు చేసి నమాజు తదితర అధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. కాబట్టి ఈ సమయంలో వారికి ఏలాంటి ఇబ్బంది కలుగకుండ అన్ని మున్సిపాల్టీలు, గ్రామాల్లో గల మసీదులు, దర్గాలు వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, చెడిపోయిన అప్రాచ్ రోడ్లను సరిచేయాలన్నారు. రాత్రి సమయాల్లో కూడ దైనిక కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. వీధి కుక్కలు ఎక్కడపడితే అక్కడ సంచరించకుండ వాటిని షెల్టర్ జోన్‌లో తరలించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆదనపు డిసిపి కుశాల్కర్, డిఆర్ఓ నాగరాజమ్మ. ఆర్డీఓ సదానందం, డిపిఒ రవీందర్. సివిల్ సప్లయ్ అధికారి తనుజ,డిఎంహెచ్ఓ ధనరాజ్. జిల్లాలోని అన్ని మున్సిపాల్టీ కమిషనర్లు. విద్యుత్‌శాఖ అధికారులు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.

# చివరిమడి వరకూ నీరందించి రైతులను కాపాడుకుంటాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/గంగాధర:** చొప్పదండి నియోజకవర్గంలోని రైతులకు ఏ కష్టం రాకుండా కడుపులో పెట్టి కాపాడుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్‌కు శనివారం నీటిని విడుదల చేయడంతో కాంగ్రెస్ నాయకులతో కలిసి రిజర్వాయర్ పంపుల వద్ద ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు చేసి గోదావరి జలాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో చివరిమడి వరకు సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. రైతులు కోరకముందే వారి అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని జనవరి మాసంలోనే సాగునీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. గత బిఆర్‌ఎస్ పాలనలో పంటలకు నీళ్లు అందించాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే అక్రమ కేసులు పెట్టి అర్ధరాత్రి అరెస్టులు చేశారని గుర్తు చేశారు. రైతులకు నీళ్లు ఇవ్వకుండా అరిగోస పెట్టారన్నారు. మార్చి నెల కంటే ముందు నీళ్లు విడుదల చేసిన పరిస్థితి ఆనాడు లేదని ఎద్దేవా చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రెండేళ్లలో జనవరి మాసంలోనే ముందస్తుగా సాగునీటిని విడుదల చేయిచింనట్లు పేర్కొన్నారు. చొప్పదండ నియోజకవర్గాన్ని వాటర్ హబ్‌గా మార్చుతామని స్పష్టం చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. ఇప్పటికే రూ.23.50 కోట్లు మంజూరు చేయించినట్లు, రానున్న రోజుల్లో రూ.20 కోట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సంబంధిత భూసేకరణ పనులను వేగవంతం చేయించి నిర్వాసితులకు పరిహారం అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచులు దీకొండ బాబలక్ష్మి మధు, ఎడవెల్లి శశిధర్‌రెడ్డి, వేముల భాస్కర్, పడాల రాజన్న, రేండ్ల శ్రీనివాస్, బొరరాజు ప్రభాకర్‌రెడ్డి, బాసవేణి శ్రీనివాస్, బీర్ల ఆనంద్, తిరుపతి, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య, సాగి అజయ్‌రావు, బూరుగు గంగన్న, రోమాల రమేష్ తదితరులున్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/కరీంనగర్:** 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని, 'అ్రైవ్ అలవ్' అవగాహనా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. హెల్మెట్ ధారణ ప్రాణ రక్ష కలెక్టర్ పమేలా సత్పతి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డీజీపీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అ్రైవ్ అలవ్' కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలు అవుతోందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా మన దేశంలో 22 కోట్ల 10 లక్షల బైక్‌లు ఉన్నాయని, ప్రమాదాలు జరిగినప్పుడు తలకి గాయం కాకుండా ఉంటే ప్రాణాపాయం తప్పుతుందని గుర్తుచేశారు. వాహనదారులు వ్యక్తిగత భద్రత పాటిస్తూనే, ఇతరులను కూడా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న వారికి పోలీస్ శాఖ తరపున హెల్మెట్లను పంపిణీ చేశారు.

**90 శాతం ప్రమాదాలను నివారించవచ్చు – సీపీ గౌష్ ఆలం:** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, గతేడాది గణాంకాలను వివరించారు. గత ఏడాది కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 200 మంది మరణించగా, అందులో 40 శాతం (80 మంది) టూ వీలర్ వాహనదారులే. మరణించిన వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తే 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**కొనసాగిన ర్యాలీ మార్గం:** పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ.. బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మ తోట, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, కమాన్ చౌరస్తా మీదుగా సాగి తిరిగి పరేడ్ గ్రౌండ్‌లో ముగిసింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్ మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట జిల్లాలో ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినందుకు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతిని అవార్డుకు ఎంపికైనారు. ఈనెల 25న ఆదివారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ రవీంద్రభారతీలో రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్‌వర్మ చేతుల మీదుగా కలెక్టర్ హైమావతి అవార్డును అందుకోనున్నారు. జిల్లా కలెక్టర్‌తో అప్పటి ఆదనపు కలెక్టర్, ప్రస్తుత సిరిసిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్, సిద్దిపేట బిఎల్ఓ పుష్పలతలు అవార్డులు స్వీకరించనున్నారు.



## ఉత్సాహాన్ని నింపిన ఆల్ఫోర్స్ 'తరంగి' వార్షికోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/కొత్తపల్లి:** విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే నైతిక విలువల పట్ల అవగాహన కల్పించాలని అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డి.సాధన అన్నారు. కరీంనగర్ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డితో స్థానిక రేకుర్తి రోడ్డులోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో వేడుకగా నిర్వహించిన అల్ఫోర్స్ గర్ల్స్ ఇ టెక్నో పాఠశాల తరంగ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సమాజం గురించి అవగాహన కల్పించాలని, చక్కటి ప్రణాళికల ద్వారా విజయం సాధించడం లక్ష్యంగా ప్రోత్సాహం అందించడం ద్వారా సమాజంలో సుస్థిర స్థానాన్ని పొందుతారన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులున్నారు.

## ఆన్‌లైన్‌లోనే ఇసుక బుకింగ్

### ప్రయోగాత్మకంగా కరీంనగర్‌లో ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక అప్షన్
### టిజిఎండిసి వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, మైన్స్ జియోలజీ డైరెక్టర్ భవేశ్ మిశ్రా




**ప్రజాపక్షం/కరీంనగర్:** ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే ఇసుక బుకింగ్ విధానం ప్రవేశ పెట్టనుందని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ (టిజిఎండిసి) వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, మైన్స్ జియోలజీ డైరెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని 4 జిల్లాల్లో ఆన్లైన్ విధానం అమలు చేయనున్న నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులతో టిజిఎండిసి అవగాహనా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో టిజిఎండిసి వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ ఇసుక ఆన్లైన్ ప్రక్రియలో భాగంగా మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఆన్‌లైన్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతోందని అన్నారు. ఈ నూతన విధానం ద్వారా వినియోగదారులకు ఇసుక సరఫరాను మరింత పారదర్శకంగా మార్చడమే కాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఇసుకను పొందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. దీనివల్ల భవన నిర్మాణ రంగంలో ఇసుక కొరత తీరడమే కాకుండా, అక్రమ రవాణా అరికట్టవచ్చని అన్నారు. పూర్తిగా ఆన్లైన్ లోనే రవాణా జరగాలని, మాన్యువల్ రసీదులు జారీ చేయవద్దని తెలిపారు. ఇందిరమ్మ నిర్మాణం కోసం ఈ యాప్ లో ప్రత్యేక అప్షన్ ఇచ్చామని తెలిపారు. 25 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఇందిరమ్మ లబ్ధిదారులు పొందవచ్చని అన్నారు. ప్రయోగాత్మక జిల్లాల అనంతరం ఇసుక నిల్వలు ఉన్న రాష్ట్రంలోని సుమారు 16 జిల్లాల్లో ఈ విధానం ప్రవేశపెడతామని తెలిపారు. ఇసుక అవసరం ఉన్నవారు మొబైల్లో మన ఇసుక వాహనం యాప్ డౌన్లోడ్ చేసుకుని బుక్ చేసుకోవాలని, లేదా టిజిఎండిసి ఆన్లైన్ లో బుక్ చేసుకోవాలని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు లేనివారు గ్రామపంచాయతీ కార్యదర్శులని సంప్రదించి బుక్ చేసుకోవాలని తెలిపారు. తహశీల్దార్లు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని, ఆర్డీవోలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్, ప్రాజెక్టు మేనేజర్ రాధాకృష్ణ, తహశీల్దార్లు, మైనింగ్, హౌసింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పాలనలోనే సింగరేణి అధోగతి పాలు

### ఎమ్మెల్యే మక్కన్‌సింగ్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** సింగరేణి సంస్థను అధోగతి పాలు చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమని, కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లోకి నెట్టిన ఘనత నాటి ముఖ్యమంత్రి కెసీఆర్‌దని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి సింగరేణి సంస్థను దోచుకున్నది ఏవరో విచారణ కమిషన్ వేసి తేల్చుకుందామని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. భూగర్భ గనులను పాతర పెట్టి రామగుండం ఊరు మధ్యలో ఉపరితల గనులను తెరిచి ఊరిని బొందల గడ్డగా మార్చారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గానికి కొత్త విద్యుత్తు పరిశ్రమలను తీసుకువస్తే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రేట్ల పేరుతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి సంస్థను విస్తృత పరుస్తున్న కాంగ్రెస్ నాయకులపై చౌకబారు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తున్నారన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పతనం మొదలైందని, అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికైన బిఆర్ఎస్ నాయకులు పద్ధతి మార్చుకోవాలని లేని పక్షంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, రాజిరెడ్డిలు పాల్గొన్నారు.

## ముస్లిం కమిటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.4లక్షలు మంజూరు

**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణంలోని ముస్లిం కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలియజేశారు. వేములవాడ పట్టణ, ఆలయ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమైతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ ప్రధాన కార్యదర్శి షాహిద్ పాషా మరియు ఉపాధ్యక్షులు, రజాక్, షబ్బీర్, ఆర్గనైజర్ ఫహద్ పాషా, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రెహమాన్, సభ్యులు షకీల్, ఇమ్రాన్, షహబాజ్‌లతోపాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ సాబీర్, పీర్ మహమ్మద్ , సయ్యద్ సాబీర్, అహ్మద్ పాషా, సర్వర్ అలీ, మొహమ్మద్ వలి, మొహమ్మద్ రఫీక్, షేక్ ఇర్ఫాన్, యువ నాయకులు సోహెల్ ఖాన్. జామే మసీద్ కమిటీ అధ్యక్షులు నవాబ్ ఖాన్, సుభాష్ నగర్ మజీద్ కమిటీ అధ్యక్షులు షేక్ ఇమామ్, ఇస్లాం నగర్ మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ కరీం, చిలుక రమేష్, సాగారం వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు, జలాల్ భాయ్, ఇర్ఫాన్ ,రాహిల్, నాహీద్, మరియు ముస్లిం కమిటీల బాధ్యులు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ



**ప్రజాపక్షం/ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులు పోతుగల్ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ చేతుల మీదిగా పంపిణీ చేశారు. అయిన చెక్కపెల్లి రామకృష్ణ కు 60,000/రూపాయలు, మ్రరిపెల్లి లక్ష్మి కి 25,000 రూపాయలు, మ్రరిపెల్లి మధుకి 22,000/రూపాయలు, మాచర్ల రాఖేష్ గకి 30,000/ రూపాయలు. మొత్తం:1,27,000/ రూపాయల చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమేని రాజు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దిగారి శ్రీనివాస్ మరియు, తోట ధర్మేందర్, మామిండ్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కేసుగాని చంద్రమౌళి, రమేష్ రావు, వెంకటేష్, హరిబాబు, శ్రీనివాస్, దేవయ్య, మరియు గ్రామ కుల ప్రముఖులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలతో నేరాల అదుపు: ఎసిపి



**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** సీసీ కేమోరాలతో నేరాలను అదుపు చేయవచ్చని గ్రామాల్లో గాని వ్యాపార సంస్థల్లోని ఇండ్లలో సీసీ కేమోరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను నియంత్రించవచ్చని ఒక్క సీసీ కేమోరా వంద మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని హుస్నాబాద్ ఏసీపి సదానందం అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మండల పందిల్ల గ్రామంలో జి 5 టౌన్‌షిప్ వారి సౌజన్యంతో గ్రామంలో 6 , స్టేజి ప్రాంతంలో 3 కేమోరాలను ఏర్పాటు చేశారు. సర్పంచు తోడేటి రమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏసిపి సదానందం సీసీ కమోరాలను ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేడు ప్రజలు చైతన్యం చెందారని పెరిగిన నూతన టెక్నలజీ దొంగతానాలు చేస్తున్నరని వారిని మనం గుర్తించాలంటే సీసీ కేమోరాలను ఏర్పాటు చేసుకొవాలని కొరారు. విలాసవంతమైన నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్న వారు కేవలం 5వేల విలువగల ఒక సీసీ కేమోరా ఏర్పాటు చేసుకోవాలని మనం సీసీ పుటేజిలను అదారంగా మన సెల్‌కి అనుసందానం చేసుకోవచ్చని దానితో మన ఇంట్లో ఎవరైన దొంగతనాలకు పాల్పడిన మనకు సమాచార వస్తుందని తెలిపారు. ప్రజలు చైతన్యంతో నేరాల అదుపు గ్రామరక్షణ కు ఎంతో తోడ్పడుతుందని ఈ సందర్భంగా సర్పంచు తోడేటి రమేశ్ మాట్లాడుతూ పందిల్ల గ్రామప్రజల సహకారంతో మరిన్ని కెమోరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలో ప్రతి అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో ఉందని అందరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ ఎస్ఐ లక్ష్మ రెడ్డి, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఐకే సమాఖ్యా సంఘం సభ్యులు ప్రజలు పాల్గోన్నారు.

# సూపర్ సిక్స్‌కు టీమిండియా....

## హాఫ్ సెంచరీతో చెలరేగిన మాత్రే..

పురుషుల అండర్ –19 ప్రపంచకప్‌లో భారత జట్టు అజేయంగా దూసుకెళ్తోంది. వర్ష కారణంగా 37 ఓవర్లకు కుదించిన పోరులో న్యూజిలాండ్‌పై టీమిండియా జయభేరి మోగిం చింది. డక్‌వర్త్ లూయిస్(DLS) ప్రకారం స్వల్ప లక్ష్యాన్ని 13.3 ఓవర్లలోనే ఛేదించి సూపర్ సిక్స్‌కు దూసుకెళ్లింది. అంబ్రిష్(429), హెనిల్ పటేల్(323)లు ప్రత్యర్థిని కట్టడి చేయగా.. కెప్టెన్ ఆయుష్ మాత్రే(53), వైభవ్ సూర్యవంశీ(40)లు ఆకాశమే హద్దుగా విరుచుకుపడ్డారు. వీరి విధ్వంసంతో ఏడు వికెట్ల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసి



తర్వాతి దశకు అర్హత సాధించింది. అండర్–19 ప్రపంచకప్‌లో భారత కుర్రాళ్లు అదరగొడుతున్నారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలు అద్భుతంగా రాణిస్తుండడం తో ఫేవరెట్ టీమిండియా సూపర్ సిక్స్‌లో అడుగుపెట్టింది. వరుసగా శనివారం ఆర్ఎస్ అంబ్రిష్(429), హెనిల్ పటేల్(323)లు న్యూజిలాండ్‌పై నిప్పులు చెరిగారు. పవర్ ప్లేలోనే కివీ స్ టాపార్డర్‌ను కూల్చిన ఈ ద్వయం.. ఆ తర్వా త కూడా పోటీపడి వికెట్లు తీయగా ప్రత్యర్థి 135కే ఆలౌటైంది. ఆ జట్టులో సెల్విన్ సంజయ్ 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

### మాత్రే, వైభవ్ దూకుడు

అనంతరం వర్షం అంతరాయంతో భారత లక్ష్యాన్ని 130గా కుదించారు. స్వల్ప ఛేదనలో ఓపెనర్ అరోన్ జార్జ్(7) విఫలమైనా.. కెప్టెన్ ఆయుష్ మాత్రే(53 : 27 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్సర్లు), వైభవ్ సూర్యవంశీ(40)లు చితక్కొట్టారు. షార్ట్‌పిచ్ బంతుల్ని అలవోకగా ఎదుర్కొన్న మాత్రే.. అర్ధ శతకంతో జట్టు విజయానికి బాటలు వేశాడు. అతడు ఔటయ్యాక విహాన్ మల్హోత్రా(17 నాటౌట్), వేదాంత్ త్రివేది(13 నాటౌట్)లు మరో వికెట్ పడకుండా లాంఛనం పూర్తి చేశారు. వీరిద్దరూ అజేయంగా నిలవగా.. 7 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా సూపర్ సిక్స్‌కు అర్హత సాధించింది. సంచలన బౌలింగ్ ప్రదర్శన చేసిన అంబ్రిష్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.

# భారత టెస్టు స్క్వాడ్‌లో ఆ 'ఐదుగురు'!



వన్డే ప్రపంచకప్ విజేతగా భారత జట్టు తొలి విదేశీ పర్యటనకు సిద్ధమవుతోంది. స్వదేశంలో శ్రీలంకను వైట్ వాష్ చేసిన టీమిండియా.. ఫిబ్రవరిలో మూడు ఫార్మాట్ల సిరీస్ కోసం ఆస్ట్రేలియా వెళ్లనుంది. ఇప్పటికే వైట్‌బాల్ సిరీస్‌లకు స్క్వాడ్‌ను ప్రకటించిన సెలెక్టర్లు.. శనివార టెస్టు స్క్వాడ్‌ను వెల్లడించారు. ప్రతిభకు పట్టం కడుతూ హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా 15మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. వరల్డ్‌కప్‌లో అదిరే ప్రదర్శనకు ప్రోత్సాహకంగా ప్రతీకా రావల్, క్రాంతి గౌడ్ అమన్‌జోత్ కౌర్‌లను తొలిసారి సుదీర్ఘ ఫార్మాట్‌లోకి తీసుకున్నారు. విశ్వవిజేతగా నిలిచి చిరకాల కలను సాకారం చేసుకున్న భారత జట్టు ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాతో తాడోపేడో తేల్చుకోనుంది. మూడు ఫార్మాట్ల సిరీస్ కోసం కంగారూ నేలపై అడుగుపెట్టనున్న టీమిండియాకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. వన్డే, టీ20 సిరీస్.. ఏకైక టెస్టులో గెలుపే లక్ష్యంగా సీనియర్లు, జూనియర్లతో మేళవించిన బృందాన్ని ఎంపిక చేశారు. వరల్డ్‌కప్ సెమీస్‌లో.. ఫైనల్లో దుమ్మురేపిన షఫాలీ వర్మ, గాయం నుంచి కోలుకుంటున్న ప్రతీకా రావల్ ఓపెనర్లుగా చోటు దక్కించుకున్నారు. నిరుడు శ్రీలంకపై అరంగేట్రంలోనే అదరగొట్టిన స్పిన్ సంచలనం వైష్ణవీ శర్మకు టెస్టు స్క్వాడ్‌లోనూ చోటు దక్కింది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్‌లో సంచలన బౌలింగ్‌తో వార్తల్లో నిలుస్తున్న సయాలీ సత్ఘరే సైతం సుదీర్ఘ ఫార్మాట్‌కు ఎంపికైంది. మిడిలార్డర్ బ్యాటర్లుగా హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్.. ఆల్‌రౌండర్లుగా స్నేహ్ రానా, దీప్తి శర్మలు కీలకం కానున్నారు. బౌలింగ్ యూనిట్‌లో రేణుకా సింగ్‌తో కలిసి క్రాంతి గౌడ్ సయాలీ కొత్త బంతిని పంచుకోనున్నారు. టీ20, వన్డే సిరీస్ ముగిశాక మార్చి 6వ తేదీన పెర్త్ మైదానంలో ఏకైక టెస్టు జరుగనుంది.

# ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి హైదరాబాదీ అమ్మాయి సృజన!



ప్రజాపక్షం/హైదరాబాద్ : నగరానికి చెందిన యువ క్రికెటర్ ఎడ్ల సృజన అరుదైన అవకాశం దక్కించుకుంది. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఇప్పటివరకు సపోర్ట్ బౌలర్‌గా ఉన్న సృజన, ఇప్పుడు ఏకంగా ప్రధాన జట్టులోకి ఎంపికైంది. మరో హైదరాబాదీ క్రీడాకారిణి ఎం.మమత గాయపడటంతో, ఆమె స్థానంలో సృజనకు ఈ అవకాశం లభించింది. వడోదరలో జరుగుతున్న ఈ టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు సృజన జట్టుతో కలిసి ఆడనుంది. ఈ సందర్భంగా సృజన తన ఆనందాన్ని పంచుకుంటూ.. 'ఇది ఒక ఊహించని పెద్ద సర్‌ప్రైజ్. ఇప్పటివరకు సపోర్ట్ బౌలర్‌గా జట్టుతో ఉండటమే గొప్ప విషయం గా భావించాను. ఇప్పుడు ప్రధాన జట్టులో అవకాశం రావడం ఒక సవాల్‌తో కూడుకున్న బాధ్యత. నాకు అవకాశం వచ్చినప్పుడు ఖచ్చితంగా రాణించి, అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను' అని తెలిపింది.

### సృజన ప్రస్థానం..

20 ఏళ్ల సృజన మీడియం పేస్ బౌలర్. తక్కువ పరుగులిస్తూ వికెట్లు తీయ డం (ఎకానమీ రేట్) ఈమె ప్రత్యేకత. వివిఎస్ లక్ష్మ ణ్ వంటి దిగ్గజాలను అందించిన సికింద్రాబాద్‌లోని ప్రఖ్యాత సెయింట్ జాన్స్ కోచింగ్ ఫౌండేషన్‌లో ఈమె శిక్షణ పొందింది. వేగంగా బౌలింగ్ చేస్తూనే, ఖచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ మెయింటైన్ చేయడం తన బలమని సృజన న మ్ముతుంది. ఈమె కస్తూర్బా కాలేజీ విద్యార్థిని. త న ఎదుగుదలకు తల్లిదండ్రులు (రిటైర్డ్ రైల్వే ఉద్యోగైన తండ్రి, గృహిణి అయిన తల్లి), కోచ్‌ల ప్రోత్సాహమే కారణమని సృజన తెలిపింది.




# తీవ్రమైన అనిశ్చితి!

కేవలం భారత్‌లోనేగాక, ప్రపంచ వ్యాప్తంగా ఈ వారం స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. వచ్చే వారం కూడా ఇలాంటి పరిస్థితే కొనసాగవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. గ్రీన్‌లాండ్‌పై అమెరికా వైఖరి.. యూరోపియన్ యూనియన్ (ఇయు) ప్రతిస్పందన.. రష్యా–ఉక్రేన్ శాంతి చర్చల ఫలితాల అమలు వంటి అనేకానేక అంశాలు స్టాక్ మార్కెట్లను ప్రభావించతం చేయనున్నాయి. ఈ వారం చివరిలో మొదలైన భారీ పతనం వచ్చే వారమంతా కొనసాగుతుందనే అంచనాలే ఎక్కువగా వినిపించాయి. ఇప్పటికే మార్కెట్లు గాయపడిన మానసిక స్థితిలో ఉండటంతో, చిన్న ప్రతికూల వార్త కూడా పెద్ద ప్రభావాన్ని చూపే పరిస్థితి ఏర్పడింది. పెట్టు



బడిదారుల్లో ఇది తాత్కాలిక సవరణేనా, లేక దీర్ఘ కాల పతనానికి సంకేతమా? అనే సందేహం బలంగా నెలకొంది. ఈ పతనానికి ప్రధానంగా గ్లోబల్ కారణాలే బీజం వేశాయి. అమెరికా మార్కెట్లలో గత వారం చోటుచేసుకున్న భారీ అమ్మకాలు ప్రపంచవ్యాప్తంగా రిస్క్ భావనను తగ్గించాయి. అమెరికా ప్రభుత్వ విధానాలపై అనిశ్చితి, వాణిజ్య పరిమితులపై సంకేతాలు, డాలర్ బలహీనత, బాండ్ ఈల్డ్‌లో తీవ్ర ఒడిదుడుకులు వంటి అంశాలు పెట్టుబడిదారులను రక్షణాత్మక విధానాలు అవలంభించే విధంగా ప్రోత్సహించాయి. ఈ ప్రభావం భారత్‌పై కూడా పడింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడంలో దూకుడు పెంచారు. జనవరి చివరి వారంలో కూడా ఈ అమ్మకాలు కొనసాగితే సూచీలు మరింత ఒత్తిడికి లోనవుతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, దేశీయంగా చూస్తే, కంపెనీల త్రైమాసిక ఫలితాలపై మిశ్రమ స్పందన కనిపించింది. కొన్ని పెద్ద కంపెనీలు అంచనాలకు తక్కువ లాభాలను ప్రకటించగా, మరికొన్ని భవిష్యత్ వృద్ధిపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వలేకపోయాయి. దీనివల్ల కంపెనీల లాభార్జనపై అనుమానాలు పెరిగాయి. ముఖ్యంగా ఐటి, మెటల్, రియల్ ఎస్టేట్ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి ఎక్కువగా కనిపించింది. గత రెండు సంవత్సరాలుగా వేగంగా పెరిగిన మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు ఈ పతనంలో అత్యధికంగా దెబ్బతిన్నాయి. తక్కువ లిక్విడిటీ ఉన్న ఈ షేర్లలో ఒక్కసారిగా అమ్మకాలు పెరగడంతో ధరలు వేగంగా క్షీణించాయి.

మరోవైపు, ఈ వారం జరిగిన మార్కెట్ల పతనం శాశ్వతమన్న భావన కూడా సరైనది కాదు. దీర్ఘకాల పెట్టుబడిదారుల దృష్టిలో చూస్తే, ఈ వారం కనిపించే బలహీనత ఒక అవకాశం లాంటిదిగా కూడా మారవచ్చు. బలమైన మూలాధారాలు ఉన్న కంపెనీల షేర్లు కూడా మార్కెట్ ఒత్తిడిలో భాగంగా పడిపోతున్నాయి. అయితే జనవరి చివరి వారంలో ఎక్కువ మంది పెట్టుబడిదారులు ఈ విధమైన అవకాశాలకంటే మూలధనం రక్షణకే ప్రాధాన్యం ఇస్తారని అంచనా. అందువల్ల మార్కెట్‌లో వాల్యూమ్స్ తగ్గి, ఒడిదుడుకులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. సెంటిమెంట్ పరంగా చూస్తే భయం ప్రధానంగా పైచేయి సాధించే దశ ఇది. వచ్చేవారం సూచీలు కొత్త కనిష్ఠాలను పరీక్షించే అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయలేం. అదే సమయంలో, తీవ్ర పతనం తర్వాత కొంతమేర స్థిరీకరణ కూడా కనిపించవచ్చు. మొత్తంగా చెప్పాలంటే, జనవరి చివరి వారంలో స్టాక్ మార్కెట్ ప్రయాణం సాఫీగా ఉండే అవకాశాలు చాలా తక్కువ. భారీ పతనం తర్వాత వచ్చిన ఈ దశలో మార్కెట్ తన దిశను వెతుక్కుంటోంది. గ్లోబల్ సంకేతాలు, విదేశీ పెట్టుబడిదారుల కదలికలు, బడ్జెట్ అంచనాలు అన్నీ కలిసి మార్కెట్‌ను జాగ్రత్త దిశగా నడిపిస్తున్నాయి. ఈ కాలం భావోద్వేగాలకు లోనయ్యే కాలం కాకుండా, ఓర్పుతో, అవగాహనతో పరిస్థితిని గమనించాల్సిన కాలంగా గుర్తుంచుకోవాలి.

## ఈ వారం స్టాక్ మార్కెట్లు



**బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ/ క్లోజింగ్):** సెన్సెక్స్ 81,537.70 పాయింట్లు (ఈ వారం ప్రారంభంలో 83,570.35 పాయింట్లు. నష్టం 2,032.65 పాయింట్లు).

**జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ/ క్లోజింగ్):** నిఫ్టీ 25,048.65 పాయింట్లు (ఈ వారం ప్రారంభంలో 25,694.35పాయింట్లు. నష్టం 654.70 పాయింట్లు).

# ఆగని బంగారం పరుగు

అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న అనిశ్చితి బులియన్ మార్కెట్‌కు మరింత ఊతమిస్తున్నది. ఫలితంగా బంగారం ధర పలుగులు తీస్తునే ఉంది. మరికొద్ది రోజుల్లో రాబోతున్న కేంద్ర బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా పసిడి ప్రేమికులు, ఇన్వెస్టర్లు భారీ ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా గత ఏడాది కాలంగా అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్‌లో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠ రేపుతున్న ప్రశ్న. అంతర్జాతీయంగా అమెరికా డాలర్ బలహీనపడటం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల 2025లో బంగారం ధరలు దాదాపు 67 శాతం పెరిగి కొత్త రికార్డులను సృష్టించాయి. అక్షరాలా డిసెంబర్ నాటికి అంతర్జాతీయ మార్కెట్లో పసిడి ఔన్సుకు 4,500 డాలర్ల మార్కును దాటడం విశేషం. భారతీయులకు బంగారం కేవలం ఒక లోహం మాత్రమేకాదు... బలమైన సెంటిమెంటు. హోదాకు చిహ్నం. అందు కే, ప్రస్తుతం భారతీయ ఇళ్లలో సుమారు



34,600 టన్నుల బంగారం నిల్వలు ఉన్నట్లు మోర్గాన్ స్టాన్లీ నివేదికలు చెబుతున్నాయి. దీని విలువ దాదాపు 3.8 ట్రిలియన్ డాలర్లు.. అంటే అమెరికా, చైనా వంటి అగ్రరాజ్యాల సెంట్రల్ బ్యాంకుల వద్ద ఉన్న నిల్వల కంటే ఇది చాలా ఎక్కువ. ఐసిఆర్ఎ వంటి సంస్థల విశ్లేషణ ప్రకారం, 2026లో బంగారం ధరలు పెరగడం వల్ల ఆభరణాల విక్రయాలు 20 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. అందుకే సామాన్యుడికి బంగారం అందుబాటులో ఉండేలా నిర్మలమ్మ ఈ బడ్జెట్‌లో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవాలని అందరూ కోరుకుంటున్నారు. మొత్తానికి ఈ బడ్జెట్ సామాన్యుడి బంగారు కలలను నిజం చేస్తుందో లేదో తెలియాలంటే ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు వేచి చూడక తప్పదు.

## పెండింగ్ పిఎఫ్ జమ చేయాలి

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్



ప్రజాపక్షం/ ఆదిలాబాద్ : కార్మికుల ఖాతాల్లో జమ కావాల్సిన రెండు నెలల పెండింగ్ పిఎఫ్ జమ కాలేదని, ఈ అంశంపై తక్షణమే దృష్టి సారించి కార్మికుల ఖాతల్లో మొత్తం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ విజ్ఞప్తి చేశారు. శనివారం నూతనంగా మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన జి.రాజును మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెండింగ్ పిఎఫ్ జమ చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మెరుగు చిరంజీవి, సలహాదారులు జి.చంద్రశేఖర్, యూనియన్ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎ.నారాయణరెడ్డి, మున్సిపాలిటీ జవాన్లు హన్మందస్, వెంకటి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి లక్ష్మీ , ఆర్ ఆనందర్, డి సంగీత, కె. ఉషాన్న, ఎన్ శంకర్, జి శకుంతల, బి నరేందర్, ఉజ్వలా, ఆడే దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలపై ప్రశ్నించిన అశ్వమిత్ గౌతంపై అక్రమ కేసులు రద్దు చేయాలి

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

ప్రజాపక్షం/ వరంగల్ : ఉత్తర ప్రదేశ్‌కి చెందిన అశ్వమిత్ గౌతమ్‌పై యుపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం 14 ఏళ్ల పిల్లవాడు సోషల్ మీడియా వేదికగా దేశంలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు పాలకుల అవినీతి సమస్యలపై సోషల్ మీడియాలో ప్రశ్నించడంతో బెంబేలెత్తిపోయిన యుపిలోని బిజెపి పాలకులు, అధికారులు మైనర్ అని కూడా ఆలోచించకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసి సెక్షన్151 కేసు పెట్టి లక్నోలో అరెస్టు చేయడం మహా దారుణంగా ఉందన్నారు. విద్యార్థిగా ఆట పాటలతో గడపాల్సిన వయసులో సమాజం గురించి చదువుతూ అర్థం చేసుకొని పాలకులు ప్రజాసంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న విషయాలను, పేదల భూములు లాక్కోవడం , నిరుద్యోగం, మహిళలపై అత్యాచారాలు అనేక అంశాలపై ఎంతో పరిణతితో అశ్వమిత్ సోషల్ మీడియాలో సంధించిన ప్రశ్నలు మేధావులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయన్నారు. ఈ దేశం కేవలం కొద్ది మందిది మాత్రమే కాదని, ఇది అందరిదన్నారు. వాక్ స్వాతంత్రాన్ని కాపాడుకోవడానికి పోరాడాలనడం అక్షర సత్యమన్నారు. ప్రజా సమస్యలపై సూటిగా ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న అశ్వమిత్ నోరు నొక్కేందుకై పెట్టిన కేసులను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలన్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ లో బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, బిసి నాయకులు చెలుకల రాజు. చంద్రశేఖర్, బానోతు లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా యాప్ రద్దు చేయాల్సిందే

● సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురుజ రామచంద్రం ● రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి రాస్తారోకో

ప్రజాపక్షం/మునుగోడు : యూరియా యాప్‌ను పూర్తిగా రద్దు చేయాల్సిందేనని సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం డిమాండ్ చేశారు. శనివారం రైతులకు అందించే యూరియా యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మునుగోడు మండల కేంద్రంలో సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా, రస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని అర్థం కాని యాప్‌లను తీసుకొచ్చి రైతులను ఆగం చేయొద్దని నినాదాలు చేస్తూ రెండు గంటల పాటు రాస్తారోక నిర్వహించారు.అనంతరం ఇన్‌చార్జ్ తాసిల్దార్ నేలపట్ల నరేష్, మండల వ్యవసాయ అధికారి పద్మజకు రైతుల డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాలలో ఉన్న రైతులకు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం దానితో పాటు ఇంట



ర్నెట్ సర్వర్ బిజీగా ఉండడం లాంగ్వేజ్ ప్రాబ్లం తదితర సాంకేతిక సమస్యతో యూరియాను సరైన సమయంలో పొందలేకపోతున్నారని యాప్ లో తలెత్తిన సమస్యలపై ఎవరికి ఫిర్యాదు చేయాలి రైతులకు అర్థం కాని పరిస్థితులు ఆందోళన గురవుతున్నారు. ప్రభుత్వం గతం మాదిరిగానే సొసైటీల ద్వారా ఫర్టిలైజర్ షాపులలో యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వరి నాట్లు అయిపోయి నేల కావస్తున్న యూరియా అందుబాటులో లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు ఇప్పటికైనా యూరియాను ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గూరి నరసింహ,రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బిలాలు, మండల సహాయ కార్యదర్శి మందుల పాండు, సతీష్ కుమార్,మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్, దుబ్బ వెంకన్న, ముంత నరసింహ, బైరుగొండ వెంకన్న, కురుమర్తి ముత్తయ్య, బి నరసింహ, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఉదయ్ కుమార్,కట్కూరి లింగ స్వామి, యాదయ్య, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటకరంగ అభివృద్ధిలో ఉద్యోగులది కీలకపాత్ర

టూరిజం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/హైదరాబాద్: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో టూరిజం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర పర్యాటక శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పర్యాటక రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు యూనియన్లు చేస్తున్న ఉద్యమాలు సమాజానికి అవసరమని ఆయన పేర్కొన్నారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు, పని పరిస్థితుల మెరుగుదల కోసం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉంద ని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టూరిజం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి మాట్లాడుతూ యూనియన్ చేపడుతున్న కార్యక్రమాలు, ఉద్యోగుల హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటాలను వివరించారు. తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.జ్యోతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కే.లక్ష్మీ నారాయణ కార్మిక ఉద్యమాలకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టూరిజం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనరల్ ఆసుపత్రి సూపర్‌వైజర్ అక్రమ తొలగింపు సర్క్యులర్ తక్షణమే ఉపసంహరించుకోవాలి

● ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర తీరు ఆక్షేపనీయం ● రాష్ట్ర కార్యదర్శి (ఎఐటియుసి) యూనియన్ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ పి. సురేష్



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్: మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగ అజ్మీర ఆసుపత్రి కార్మికుల పట్ల ఉద్యోగుల పట్ల అనుసరిస్తున్న తీరు ఆక్షేపనియం, అమానుషమని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎటిటియుసి) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు జిఒ ప్రకారం వేతనాలు చెల్లించాలని కార్మికుల హక్కుల కోసం ఎటిటియుసి యూనియన్ చేస్తున్న పోరాటాలలో చురుకుగా పాల్గొంటున్నారనే కక్షతోనే ఆస్పత్రి సూపర్‌వైజర్ దేవానంద్‌ను అకారణంగా ఎలాంటి విచారణ జరపకుండా చట్ట విరుద్ధంగా తొలగింపు సర్కులర్‌ను ఇచ్చారని ఆ సర్క్యులర్‌ను తక్షణమే ఎత్తివేయాలని సోమవారం నిరసన, మంగళవా రం నుండి చేపట్టబోయే నిరవధిక సమ్మె నోటీసు ను శనివారం ఆసుపత్రి ఆర్ఎంఒల కు అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ దేవానంద్ సంవత్సరాల తరబడి నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నాడని, కార్మికుల జీతభత్యాల పెంపు హక్కుల కోసం యూనియన్ పోరాటంలో చురుకుగా పాల్గొంటున్నాడనే కక్ష కట్టారన్నారు. దేవానంద్ గురువారం రాత్రి విధుల్లో ఉండగా తన డ్యూటీ టైంకు సంబంధం లేని ఫోటోలు కల్పించుకొని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నడని ఆసుపత్రి సూపరిండెంట్‌కు తన విధులకు సంబంధించిన ఫోటోలు కావని కావాలనే తన పై ఇలాంటివి దుష్ప్రచారం చేస్తున్నారని సూపరింటెండెంట్‌కు వివరించారని దీనే ఆసరాగా తీసుకొని సూపరింటెండెంట్ దూషించినట్లు చిత్రీకరించి అభియోగాలు మోపి సూపరింటెండెంట్ ఆదేశాల ప్రకారం సంబంధిత స్థాయి సెక్యూరిటీ ఏజెన్సీ సర్వీసెస్ వారు అక్రమంగా సంఘటనపై ఎలాంటి విచారణ జరపకుండా వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా తొలగింపు ప్రత్యేక సర్క్యులర్ ఇవ్వడం ఎంతో బాధాకరమన్నారు. ఆసుపత్రిలో తగినంత కార్మికుల సంఖ్య లేకుండా క్లీనింగ్ ఎలా సాధ్యమన్నారు. కార్మికులను, ఉద్యోగులను సూపరింటెండెంట్ నోటికి వచ్చినట్టు ఆత్మగౌరవం దెబ్బతినేలా దూషణలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. ఆసుపత్రిలో ఎంత పనిచేసిన కార్మికులకు మాత్రం తగిన గుర్తింపు రాకపోగా నింధలు మాత్రం భరించలేనివి మోపుతున్నారని మండిపడ్డారు. తక్షణమే తప్పుడు పద్ధతుల్లో విడుదల చేసి న తొలగింపు సర్క్యులర్ వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిచో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టి మంగళవారం నుండి సమ్మెలోకి దిగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అస్పత్రి బ్రాంచ్ నాయకులు, కార్మికులు బి.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ఎల్ఎస్‌లో జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలి

జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైని

**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** పౌండేషన్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్ఎల్ఎస్)లో జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలని జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైని తెలిపారు. పౌండేషన్ లెర్నింగ్ స్టడీకి సంబంధించి విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలాస్ టి శాట్ ద్వారా సమీక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వివిపాలెంలో ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం ఈసిఆర్, ఎఫ్ఎల్ఎస్ ప్రోగ్రాం గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. మూడవ తరగతి విద్యార్థులను చదివించారు. మంచిగా చదివిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డిఈవో చైతన్య జైని మాట్లాడుతూ ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీకి సంబంధించి ఖమ్మం జిల్లాను దేశంలోనే అగ్రగామిగా నిలపాలన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రణాళికాబద్దంగా చదువుతూ అభ్యాసన ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.శ్రీమన్నారాయణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** మండల పరిధిలోని కొర్లబోడుతండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. శనివారం పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భూక్యా స్వాతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతో క్రీడా దుస్తులు, నోటు పుస్తకాలు సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయక్ పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ఉచితంగా దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భీమ్లా నాయక్, ఈర్లపుడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా పుల్‌చంద్, పంచాయతీ కార్యదర్శి రూపాదేవి, అంగన్‌వాడీ టీచర్ రమా, దాతలు భూక్యా కృష్ణ, భూక్యా శంకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె (ఐజెయు) డైరీని ఆవిష్కరించిన కలెక్టర్



యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులకు అభినందనలు


**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** టియుడబ్ల్యుజె(ఐజెయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ రూపొందించిన డైరీని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆవిష్కరించారు. శనివారం ఖమ్మంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. నాయకులకు, జర్నలిస్టులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు మామిడాల భూపాల్, కార్యదర్శి మహేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధనాచారి, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, జిల్లా నాయకులు యేగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకునేలా గిరిజన మ్యూజియం



**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన జీవన శైలి, సంస్కృతి సాంప్రదాయాలు, అచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పర్యాటకులకు ప్రతిబింబించేలా, ఆకట్టుకునేలా మ్యూజియం రూపకల్పన చేయడం అభినందనీయమని స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలానికి చెందిన మెజిస్ట్రేట్ వెంకట్రావు కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దర్శనార్థం వచ్చారు. అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించారు. మ్యూజియాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన మాట్లాడుతూ గిరిజనుల జీవనవిధానం ఉట్టిపడేలా, సంస్కృతి, సంప్రదాయాలు అందరికీ తెలిసేలా ట్రైబల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేశారని, పాతకాలపు వస్తువులు, పాత పనిముట్లు, అడవుల్లో జంతువుల వేటకు ఉపయోగించే పరికరాలు, కళాఖండాలుచాలా బాగున్నాయని తెలిపారు. చరిత్ర అందరికీ తెలిసేలా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో బోర్డులు ఏర్పాటు చేయడం పర్యాటకులను ఆకట్టుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు వీరస్వామి, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేయర్ పుట్టినరోజు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మేయర్ స్వగ్రామంలో నిర్వహించిన వేడుకలకు డివిజన్‌కు చెందిన ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ నగరాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. తన పట్ల నగర ప్రజలకు ఉన్న ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో 'బెల్ట్' జోరు

- గమ్మత్తు తనిఖీలు
- ఎంఆర్‌పిపై రూ.50 వరకు అదనపు బాదుడు
- మద్యం వ్యాపారుల ఇష్టారాజ్యం
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బెల్ట్‌షాపుల జోరు కొనసాగుతుంది. అసలు కంటే కొసరెక్కువ అన్నట్లు మద్యం దుకాణాల కంటే బెల్ట్ షాపు వ్యాపారమే లాభసాటిగా ఉండడంతో మద్యం దుకాణ యజమానులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మద్యం దుకాణాలను తమ మనుషులతో నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మద్యం వ్యాపారానికి సంబంధించి నిబంధనలు తుంగలో తొక్కారు. ఎక్సైజ్ శాఖ మత్తులో జోగుతుండడంతో మద్యం విక్రయాలకు సంబంధించి కనీస నిబంధనలు పాటించడం లేదు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే కనిపిస్తున్నాయి. మద్యం దుకాణాల్లో ఎంఆర్‌పికి మద్యం విక్రయించాల్సి రావడంతో మద్యం దుకాణ యజమానులు ఖరీదైన మద్యం కూడా బెల్ట్‌షాపుల ద్వారా విక్రయింపజేస్తున్నారు. బెల్ట్‌షాపుల యజమానులు రూ.25 నుంచి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో బెల్ట్ షాపుల నియంత్రణపై కనీస దృష్టి లేదు. అతిచిన్న గ్రామంలో కూడా పెద్ద సంఖ్యలో బెల్ట్‌షాపుల్లో మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఖమ్మంకు అత్యంత సమీపంలోనే ఓ గ్రామంలో 45 బెల్ట్‌షాపులు ఉన్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అవగతమవుతుంది. బెల్ట్‌షాపులు మద్యం షాపులకు అత్యంత సమీపంలో ఉండటం గమనార్హం. మద్యం దుకాణాల్లో అడిగిన బ్రాండ్ లేదంటూ పక్కనే బెల్ట్ షాపుల్లో దొరుకుతుందని మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బంది దారి చూపుతున్నారంటే బెల్ట్‌షాపుకు, మద్యం దుకాణానికి ఉన్న లింక్ అవగతమవుతుంది. బెల్ట్‌షాపుల్లో కల్తీ మద్యాన్ని కూడా విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. చుట్టూ గ్రీన్ మ్యాట్ కట్టి బార్లను తలపించే రీతిలో మద్యాన్ని విక్రయిస్తున్నారు. సిట్టింగ్ అవకాశం కల్పించడంతో పాటు ఆహార పదార్థాలను కూడా సరఫరా చేస్తున్నారు.

**పట్టణాల చుట్టూ బెల్ట్‌షాపులే :** ఒకప్పుడు బెల్ట్‌షాపులు గ్రామీణ ప్రాంతాలకే పరిమితమయ్యాయి. పట్టణాలు, నగరాల్లో మద్యం దుకాణాల్లోనే మద్యం ప్రియులు మద్యం కొనుగోలు చేసి సేవించే వారు. ఎక్సైజ్ శాఖ పుణ్యమా అని ఇప్పుడు నిబంధనలు మొత్తం గాలికి పోయాయి. వైన్ షాపులు బార్లను తలపిస్తున్నాయి. వైన్ షాపుల వద్ద ప్రత్యేకంగా షెడ్లు నిర్మించి సిట్టింగ్ ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని దుకాణాలకు పర్మిట్ రూములు ఉన్నా పర్మిట్ లేని మద్యం దుకాణదారులు సైతం అదే పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇప్పుడు పట్టణాల్లో, నగరాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు ఏర్పాటు చేస్తున్నారు. దేవాలయాలు, విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు అనే బేధం లేకుండా ఏ సందులో చూసినా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారు. నగరాలు, పట్టణాల్లో పోలీసులు డ్రంక్ డ్రైవ్ టెస్టులు చేస్తూ మద్యం ప్రియులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తుండడంతో పట్టణాలు, నగరాల నుంచి చుట్టు పక్కల ప్రాంతాలకు వెళ్లేవారంతా నగరాలు, పట్టణాలకు వెలుపల మద్యం సేవిస్తున్నారు. ఒక ఖమ్మం నగరం చుట్టూ వందల సంఖ్యలో బెల్ట్‌షాపులు ఉన్నాయి. పోలీసులు కూడా అక్రమ వ్యాపారాల పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మద్యం దుకాణాల వద్ద పెద్ద సంఖ్యలో వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నా ట్రాఫిక్ పోలీసులు ఆ వైపు చూడటం లేదు. ఇల్లందు రోడ్డు సహా అన్ని మద్యం దుకాణాల వద్ద ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. రాత్రి వేళల్లో మద్యం సేవించిన వారు ఇష్టానుసారంగా వ్యవహరించడం చేస్తున్నారు. వాహనాల మధ్య నుంచి వెళ్లేందుకు సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

**ఘర్షణలకు కేంద్రంగా బెల్ట్‌షాపులు :** బెల్ట్‌షాపులు ఘర్షణలకు అడ్డాలుగా మారుతున్నాయి. శుక్రవారం వి.వెంకటాయపాలెంలోని ఓ బెల్ట్‌షాపు వద్ద ఇద్దరు యువకులు ఘర్షణపడ్డారు. ఓ యువకుడు తనతో ఘర్షణపడిన మరో యువకునిపై పెట్రోల్ పోసి నిప్పంటించేందుకు ప్రయత్నించాడు. చుట్టు పక్కల ఉన్నవారిపై సైతం పెట్రోల్ పడింది. నిప్పు అంటించేందుకు ప్రయత్నించగా పక్కన ఉన్న వారు అడ్డుకోవడంతో ఓ యువకుని ప్రాణం రక్షించబడింది. ఇది కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. ఇటువంటివి ఉమ్మడి జిల్లాలో ప్రతి రోజు ఎక్కడో ఒక చోట చోటు చేసుకుంటూనే ఉన్నాయి.

## మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4,7,8 వార్డుల్లో శనివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఇంటింటికి పర్యటించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమ్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పర్యటనకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లులా భావించి పాలన కొనసాగుతుందని, వైరా మున్సిపాలిటీకి అభివృద్ధి కోసం ఇప్పటివరకు రూ.70కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని, మరి కొన్ని నిధులు తీసుకొచ్చి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని అన్నారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్, వైస్ చైర్మన్ సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, నారపునేనిపల్లి సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు, ఫణితి సైదులు, పమ్మి అశోక్, ఫనితి శ్రీనివాసరావు, పొదిలి హరినాథ్, కొప్పురావూరి సుమంత్, వీరంశెట్టి సీతారాములు, బత్తుల శ్రీను, పోటు మధు, వల్లపు కొండలు, వేముల రత్నాకర్, రేచర్ల వెంకటేష్, పెద్దప్రోలు వెంకన్న, మిట్టపల్లి శ్రీనివాసరావు, కన్నెగంటి నగేష్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గన్ని బ్యాగులను పటిష్టంగా భద్రపర్చాలి

ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సిసి కెమెరాల ఏర్పాటు

గోడౌన్ మేనేజర్లతో అదనపు కలెక్టర్ సమావేశం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో ఉన్న గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి శనివారం గన్ని సంచుల స్టాక్‌పై గోడౌన్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్ నుంచి జూట్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయని రాబోయే రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు గన్ని బ్యాగుల ఇబ్బందులు రాకుండా రేషన్‌షాపులు, గోడౌన్ నుంచి అందుబాటులో ఉన్న స్టాక్ భద్రపర్చుకోవాలన్నారు. ప్రతి రేషన్‌షాపు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత స్టాక్ సరఫరా చేశామో రికార్డు పరిశీలించి గన్ని బ్యాగులు సరిగ్గా ప్యాకింగ్ చేసి రవాణా చేయాలన్నారు. గన్ని బ్యాగుల రవాణా సమయంలో ఒక రూట్‌లో చివరి రేషన్ షాపు నుంచి ముందు సేకరించాలన్నారు. ప్రతి రేషన్ షాపు నుంచి ఎంఎల్ఎస్ పాయింట్‌కు బ్యాగులు తరలించాలని, రాత్రి సమయంలో గన్ని బ్యాగుల స్టాక్ చోరీ జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, గోడౌన్ మేనేజర్లు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణ**

ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో, ముస్లిం ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్‌కుమార్, కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాసరావు, సిఐ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సదర్లు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'కాన్సెంట్రిక్స్' సంస్థతో ఎస్‌బిఐటి ఒప్పందం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** అమెరికాలోని కాలిఫోర్నియా కేంద్రంగా నిర్వహించబడుతున్న ప్రముఖ అంతర్జాతీయ ఐటి, అనుబంధ సేవల సంస్థ కాన్సెంట్రిక్స్ క్యాటలిస్ట్‌తో ఎస్‌బిఐటి అటానమస్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి, విద్యార్థుల సమక్షంలో అవగాహన ఒప్పందం జరిగిందన్నారు. హైదరాబాద్‌కు దీటుగా ఖమ్మంకు అంతర్జాతీయ సంస్థలను తీసుకువచ్చి తమ విద్యార్థులకు ప్రపంచ అధునీక సాంకేతిక పోకడలపై అవగాహన కల్పించడం అటానమస్ కళాశాలగా తమ బాధ్యత అని ఆయన తెలిపారు. క్యాంపస్ టు కార్పొరేట్ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో సంస్థ సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ డి.సందీప్ మాట్లాడుతూ ఏఐ వల్ల ఉద్యోగాల కొరత ఏర్పడదని ఉద్యోగ స్వభావం మాత్రమే మారుతుందని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥జి.ధాత్రి మాట్లాడుతూ ఫార్చ్యూన్ 500 కంపెనీలైనా అమెజాన్, నెట్‌ఫ్లిక్స్, ఊబర్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలే కాకుండా రెండు వేలకు పైగా క్లయింట్స్‌గా కలిగిన కాన్సెంట్రిక్స్ తమ కళాశాలతో ఒప్పందం కుదుర్చుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. వైస్ ఛైర్మన్ శ్రీచైతన్య మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, వర్క్‌షాప్స్, ఉద్యోగ అవకాశాలకు అంగీకారం కుదిరిందన్నారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ సంస్థలతో తమ కళాశాల ఎంవోయులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాన్సెంట్రిక్స్ క్యాటలిస్ట్ సీనియర్ హెచ్ఆర్ డి.సంతోష్, అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, ఇన్నోవేషన్ బాధ్యులు మురళీమోహన్, హెచ్‌వోడిలు, టిపివో ఎన్.సవిత, కో ఆర్డినేటర్ జి.ప్రభాకర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వేపకుంట్ల సర్పంచ్ పోట్లపల్లి రమాదేవి రాజా తెలిపారు. శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో ఈసిసి ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు పౌష్టికాహారంతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని ఆట పాటలతో విద్య నేర్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సర్పంచ్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సర్పంచ్ తెలిపారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దారా శ్యామ్, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంఎల్‌సి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఎంపి వద్దిరాజు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. ఎంఎల్‌సి తాతా మధుసూదన్, మాజీ ఎంఎల్‌ఎ సండ్ర వెంకట వీరయ్య, ఇతర ముఖ్య నాయకులు ఎంపి వద్దిరాజును శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, ఉప్పల వెంకట రమణ, బెల్లం వేణుగోపాల్, గిరిబాబు, కార్పొరేటర్లు, మగ్బూల్, కూరాకుల వలరాజు, దండా జ్యోతిరెడ్డి, నాయకులు శీలంశెట్టి వీరభద్రం, రామారావు, షకీనా, పగడాల నరేందర్, సతీష్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి, మంత్రి చిత్ర పటాలకు ఖమ్మంలో పాలాభిషేకం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** చేనేత కార్మికుల రుణమాఫీ నిధులు విడుదల చేసిన సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. శనివారం వీడియోస్ కాలనీలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం అధ్యక్షులు, కార్పొరేటర్ కమర్తపు మురళీ మాట్లాడుతూ 2017 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు తీసుకున్న వ్యక్తిగత రుణాలకు, చేనేత కార్మికులను వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ కంపెనీల ఒత్తిడి నుంచి విముక్తి చేయడానికి ముఖ్యమంత్రి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. పాత అప్పులు తీరడం ద్వారా బ్యాంకుల నుండి కొత్త అప్పులు పొందే అవకాశం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, సాధు రమేష్‌రెడ్డి, నాయకులు తోట వీరభద్రం, పెండెం జనార్ధన్, కుసుమ హన్మంతరావు, పులిపాటి సంపత్, చందా వీరభద్రం, జి.శ్రీనివాస్, కె.రమేష్, సంగిశెట్టి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, బండారు శ్రీనివాస్, ప్రసన్నకృష్ణ, ఎన్.సతీష్, ఎం.శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆడ పిల్లలకు చదువు ఎంతో ముఖ్యం



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** ఆడ పిల్లల చదువు సమాజానికి ఎంతో అవసరమని, వారిని చదువుకోనిద్దామని ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రామవరం ఏకలవ్య పాఠశాల ల్లో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలకు బాల్య వివాహాలు చేసి తల్లిదండ్రులు చేతులు దులుపుకుందామని చూస్తుంటారని, బాల్య వివాహాలం చేయడం ద్వారా బాధ్యత తీరిపోయింది అనుకుంటే తప్పని చెప్పారు. ఆడి పిల్లలను మంచిగా చదివించడం ద్వారా సమాజంలో మార్పు వస్తుందని, సమానత్వం వస్తుందని, విపత్కర పరిస్థితుల్లో ఒకరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడే శక్తి సామర్థ్యాలు వస్తాయని అన్నారు. మనిషి జీవితాన్ని అందంగా మార్చేది చదువొక్కటే అని, అలాంటి చదువు ఆడపిల్లలకు ఎంతో అవసరమని చెప్పారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ, ఉపాధ్యాయునీలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పివికే-5 నూతన పిట్ కార్యదర్శిగా భూక్యా రమేష్



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** పివికే5 నూతన పిట్ కార్యదర్శిగా భూక్యా రమేష్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లిఖార్జున రావు ఆధ్వర్యంలో నూతన పిట్ కార్యదర్శిని గని అధికారులకు శనివారం పరిచయం చేసి నియామకపు పత్రాన్ని గని మేనేజర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంలో పిటి కమిటీలు ముఖ్యపాత్ర పోషిస్తాయని, ఉత్పత్తి ఉత్పాదక సజావుగా జరగడానికి కార్మిక సంఘ నాయకులు ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం భూక్యా రమేష్‌కు గని కార్మికులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంతో నిరంతరం చర్చిస్తూ పరిష్కరిస్తాం అని అన్నారు. తనకు పిట్ కార్యదర్శిగా నియమించినందుకు ఎఐటియూసి అగ్రనాయకత్వానికి, బ్రాంచ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, ఆఫీస్ బ్యారర్స్ సందెబోయిన శ్రీనివాస్, హుమాయూన్, నాయకులు రామచందర్, సందీప్, సుమన్, కోటేశ్వరరావు, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ బరిలో మంజుల



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** మున్సిపల్ కార్పొరేషన్ కొత్తగూడెం మేయర్ భరిలో బానోత్ మంజులా బాయి ఉన్నారు. డిగ్రీ వరకు చదువుతున్న ఆమె ప్రస్తుతం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచలో నివాసం ఉంటున్నారు. ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో గృహిణిగా ఉన్న తాను తొలిసారి రాజకీయాల్లోకి వస్తున్నట్లు తెలిపారు. తనకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలతో మంచి సత్సంబంధాలు ఉన్నట్లు చెప్పారు. తన భర్త బానోత్ బిక్కూలాల్ నాయక్ పాల్వంచ, కొత్తగూడెం మండలాల పరిధిలో రెవెన్యూశాఖలో పలు హోదాల్లో ఉద్యోగం చేశారని, ఆయనకు ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయని మంజుల తెలిపారు. ప్రజాసేవ చేయాలనే ఏకైక సంకల్పంతో తాను మేజర్ స్థానానికి పోటీ పడేందుకు సిద్ధంగా ఉన్నానని, తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## లైన్‌మన్ నిర్లక్ష్యం: రైతు మృతి

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** లైన్మెన్ నిర్లక్ష్యంతో రైతు మృతి చెందిన ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేసారు. ఉప్పుగల్లు గ్రామానికి చెందిన రైతు పెండ్యాల భిక్షపతి విద్యుత్ ఘాతంతో మృతి చెందడని తెలిపారు.సమాచారం ఇచ్చినా లైన్‌మన్ నిర్లక్ష్యంగా కరెంటు సరఫరా చేయడంతో ప్రమాదం జరిగిందన్నారు. బాధ్యులైన లైన్‌మన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/నెక్కొండ:**తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలల్లో 2026–27 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందన్నారు. ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్న ఆమె కులం, ఆదాయం ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు లేదా తల్లిదండ్రులు ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే ఈ నెల 25వ తేదీ ఆదివారం వరకు సరిచేసుకునే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువు లోపే దరఖాస్తులు సమర్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## నోటీసులు జారీ చేయకుండా కూల్చివేతలు



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా భద్రకాళి ఆలయం ముందు ఉన్న వాణిజ్య సముదాయాన్ని తొలగిస్తున్న డిఆర్ఎఫ్ సిబ్బంది ఒకరు ఇల్లులో కూల్చివేతలు పరంపర కొనసాగుతుంది. తాజాగా ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుల జీవనోపాధిపై పగ గట్టి కక్ష సాధిస్తున్నారని అన్నారు. గ్రేటర్ వరంగల్ 29వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ జీవనోపాధి కోసం భద్రకాళి దేవస్థానం ఎదుట ప్రయివేట్ ల్యాండ్‌లో నిర్వహిస్తున్న షాపును ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా శుక్రవారం ఉదయం కూలగొట్టారు. తనకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, ఉదయం ఐదు గంటలకే షాపును కూల్చారని, లక్షల్లో సామాగ్రి, వస్తువులు ధ్వంసం అయ్యాయని షాప్ యజమాని బిఆర్ఎస్ పార్టీ 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సరిత సదాంత్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రజల రక్షణ కోసం 24X7 పనిచేస్తాం



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** సమాజన రక్షణ కై 24X7 పనిచేయాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు పదిహేను రోజుల పాటు నిర్వహించిన పున:శ్చరణ శిక్షణ తరగతులు శనివారం ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొని సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన పోలీస్ కమిషనర్ సిబ్బంది నిర్వహించిన పోలీస్ పరేడ్‌ను తిలకించారు.సెంట్రల్ డిసిపిదార కవిత, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, ఎసిపిలతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మేడారం మెస్ సిబ్బందికి ఎస్‌పి అభినందన



**ప్రజాపక్షం/ములుగు:**మేడారంలో గత 15 రోజులుగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నటువంటి అధికారులు, సిబ్బందిని ములుగు జిల్లా ఎస్‌పి సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపిఎస్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ బందోబస్తు కోసం వచ్చేటువంటి పోలీసులకు మంచి వసతి, భోజనం సదుపాయాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. అలా చేయగలిగినప్పుడే అధికారులు, సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 15 రోజులుగా మేడారం జాతర బందోబస్తు విధుల కోసం వచ్చినటువంటి అధికారులు, సిబ్బందికి మంచి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినటువంటి అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్‌పి మనన్ బట్, ఐపిఎస్, ములుగు డిఎస్‌పి రవీందర్, పస్రా సిఐ దయాకర్, మేడారం ఎస్‌హెచ్‌ఓ కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట నుండి మేడారం ప్రత్యేక బస్సులు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం జాతరకు నర్సంపేట నుండి ప్రత్యేక బస్సు నడపడం జరుగుతుందని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి అన్నారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ నర్సంపేట బస్ స్టేషన్ నుండి ఈనెల 25 నుండి ఫిబ్రవరి 31 వరకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని, సుమారు ముప్పైరెండు వేల పైగా ప్రయాణికులు నర్సంపేట నుండి మేడారం జాతరకు ప్రయాణిస్తారని అంచనా వేయడం జరిగిందని, ఇందుకుగాను 145 బస్సులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రయాణీకుల రద్దీ కొద్ది మరిన్ని బస్సులను కూడా అందుబాటులోకి వచ్చేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సంపేట నుండి మేడారంకు పెద్దలకు రూ.270లు, పిల్లలకు రూ.170లు గా టికెట్ ధర, కొత్తగూడ నుండి పెద్దలకు రూ. 330లు పిల్లలకు రూ. 200లు నిర్ణయించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన మహిళలకు మహాలక్ష్మి ఉచిత ప్రయాణ సౌకర్యం సరియైన ధ్రువీకరణ చూపించి ఎక్స్ ప్రెస్ బస్సుల వరకు ప్రయాణానికి అనుమతించడం జరుగుతుంది.

# ప్రతీ పేదవాడికీ మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**
**పేదల సొంతింటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి**
**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ప్రతి పేదవానికి మేలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని డా॥ బిఆర్ అంబేద్కర్ కూడలిలో రూ. 6 కోట్లతో చేపట్టనున్న కూడళ్ళు అభివృద్ధి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం భారత్ ఫంక్షన్ హాలులో మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ, వడ్డీలేని రుణాలు, చేనేత రుణాలు మాఫీ ఉత్తర్వులను అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాల పాటు పేదలకు ఇళ్లు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కడా వెనుకడుగు వేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు రూ.25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంపిణీ చేశామని, చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని తెలిపారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణేనని, రూ.13 వేల కోట్లతో ఈ పథకం అమలవుతోందన్నారు. రైతులకు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తూ ఇప్పటివరకు రూ.3,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుని నిక్కచ్చిగా చెల్లిస్తున్నారని అభినందించారు. వరంగల్ ఎంపీ డా॥ కడియం కావ్య మాట్లాడుతూ, గోదాములకు శంకుస్థాపన చేయడం సంతోషకరమని, రైతులు పండించిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు ప్రభుత్వం గోదాములు మంజూరు చేసిందన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి రోడ్లు, రైల్వే, ఆలయాలు, విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు.

**భూపాలపల్లి అభివృద్ధే నా లక్ష్యం**

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, భూపాలపల్లి అభివృద్ధిన లక్ష్యం అని మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. చిరు వ్యాపారుల కోసం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.6 కోట్లతో శంకుస్థాపన చేశామని, భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు రూ.500 కోట్లు, భూపాలపల్లి నుండి గుడెప్పాడు వరకు నాలుగు లైన్ల రోడ్డుకు రూ.664 కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. విద్యాభివృద్ధి కోసం రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. భూపాలపల్లి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇళ్లు మంజూరైన వారు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని, ప్రతి సోమవారం పురోగతి సమీక్ష చేస్తామని తెలిపారు. అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సంకీర్త్, రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, చిట్యాల మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీదేవి, డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ఆర్డీవో హరికృష్ణ, డీఆర్‌డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన వసతులు

**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**ప్రజాపక్షం/వేలేరు :** జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, జాతర కమిటీ చైర్మన్, స్థానిక సర్పంచులు సమన్వయంతో పని చేసి సమ్మక్క సారలమ్మ జాతరలను విజయవంతంగా పూర్తి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శనివారం వేలేరు మండలం పీచర గ్రా మంలో జరిగే మినీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను చైర్మన్ గొల్లెన రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండలంలోని సంబంధిత శాఖల అధికారులు, స్థానిక సర్పంచులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మినీ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని జాతర కమిటీకి, అధికారులకు సూచించారు. జాతర స్పెషల్ ఆఫీసర్ గా ఎంపిడిఒ లక్ష్మి ప్రసన్న బాధ్యతలు తీసుకొని జా తర జరిగే నాలుగు రోజులు అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. జాతరలో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలని తెలిపారు. నీటి సరఫరాలో, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాతరలో వెంటనే లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన నిధుల ను వెంటనే మంజూరు చేస్తానని తెలిపారు. అలాగే పోలీస్ అ ధికారులు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు, జాతర కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, సర్పంచ్ మరిజె అనిత నర్సింగారావు,వివిధ గ్రామాల సర్పంచ్ లు స్థానిక నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అజర హాస్పిటల్స్‌లో బాలికా దినోత్సవం




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జనవరి 24న బాలికా దినోత్సవం సందర్భంగా అజర హాస్పిటల్స్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పిసిపిఎన్డీటి చట్టం అమలు, బాలికల హక్కుల పరిరక్షణ, లింగ వివక్ష నిర్మూలన,ఎఎన్సీ దంపతుల కౌన్సిలింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. గర్భిణీ దంపతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో, బాలికలు–బాలురు సమానమేనని, ప్రతి బిడ్డకు సమాన ప్రేమ, సంరక్షణ అవసరం అనే విషయాలను వివరించారు. ఈ సందర్భంగా అజర హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బందిపిసిపిఎన్‌డిటి చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామని, లింగ వివక్షను నిరోధిస్తామని, బాలికల హక్కులు, భద్రతను పరిరక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అజర హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, డాక్టర్ స్వరూపరాణి, డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్. జ్యోతి, డాక్టర్ మొహమ్మద్ అయిజాజ్ (రేడియాలజిస్ట్) మాట్లాడుతూ ప్రతి బాలికకు నాణ్యమైన వైద్యం, సమాన విద్యా అవకాశాలు, సురక్షిత వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాలికలను గౌరవించడం, వారి కలలకు అడ్డుకట్ట వేయకుండా ప్రోత్సహించడం ద్వారానే సమాజం సుస్థిరంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన, సమానత్వంతో కూడిన సమాజాన్ని అందించేందుకు అజర హాస్పిటల్స్ నిరంతరం కృషి చేస్తుందని అజర హాస్పిటల్స్ యాజమాన్యం ఎండీ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా స్పష్టం చేసారు.

## ఘర్షణకు ఉసిగొల్పిన ఎమ్మెల్యే పల్లా

**ప్రజాపక్షం/జనగామ :**దొంగ ఓట్ల ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తమ కార్యకర్తలకు మద్యం తాగించి తాను తాగి మంత్రి సీతక్క కార్యక్రమంలో ఘర్షణ చేశారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. నోటితో మాట్లాడనేని భూతులు తిట్టే నైజం నాది కాదని అది పల్లా రాజేశ్వర్‌రెడ్డికే వర్తిస్తుందన్నారు. అధికారుల్ని అవమానపరిచే విధంగా వ్యవహరించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి భవిష్యత్తులో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. శనివారం జనగామలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో టిపిసిసి సభ్యులు లకావత్ లక్ష్మి నారాయణ నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ వేమల్ల సత్యనారాయణరెడ్డితో కలిసి మాట్లాడారు. ఈ విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ కాగితాపురం మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, మేడ శ్రీనివాస్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా చింతలగట్టు వట్టివాగు జాతర పనులు

**రూ.57 లక్షలతో అభివృద్ధి వసతులు**



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చింతల గట్టు వట్టివాగు సమ్మక్కసారలమ్మ జాతర అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. సుమారు 57 లక్షలతో గద్దెల చుట్టూ ఫినిషింగ్ రెండు రేకుల షెడ్లు నిర్మాణం స్థానాల ఘట్టం వాటర్ పంప్స్ వాటర్ పైప్లైన్ పనులు అధికారులు చక చకా చేస్తూ పనులను పరిగెత్తిస్తున్నారు.మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్ సహకారంతో పనులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడి చింతల గట్టు వట్టివాగు జాతరకు నిధులను మంజూరు చేయించారు.పనులు జరుగుతున్న సమయంలో మానుకోట ఎంపి బలరాం నాయక్ గూడూరు మండలం మచ్చర్ల అడవి ప్రాంతంలో వెలిసిన వట్టివాగు సమ్మక్కసారలమ్మ జాతర పనులను ఎంపీ పరిశీలించడం జరిగింది.జాతర వరకు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.ఈజాతరకు పది లక్షల మంది హాజరవుతారని జాతర కమిటి సభ్యులు తెలపడంతో వెంటనే ఎంపీ బలరాం నాయక్ సీఎం రేవంత్ రెడ్డి తో ప్రత్యేక చొరవ తీసుకోని మేడారం గ్రాంట్ల కెళ్ళి 57 లక్షల రూపాయలు మంజూరు చేయించారు.దీంతో భక్తులకు సౌకర్యార్థం అనేక పనులను చేస్తున్నారు. గద్దల చుట్టూ ఫెన్సింగ్ భక్తుల స్థాన ఘట్టాలు వారు సేద తీరేందుకు ట్యాంక్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

**అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఐటిడి ఎఇ** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చింతలగుట్టు వట్టివాగు జాతర కొసం మేడారం జాతర నిధుల్లో నుంచి 39 లక్షలు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని వారు తెలిపారు.గత నెల రోజులుగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అనుకుంటున్నామని అన్నారు.జాతర వరకు పనులు పూర్తికాకుంటే జాతర అయిపోయిన తర్వాత పనులు పూర్తి చేస్తామని ఏఈ శోభన్ తెలిపారు.

## భక్తుల సేవలో రాధా టిఎంటి స్టీల్




**ప్రజాపక్షం/తాడ్వాయి:**మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రాధా టిఎంటి స్టీల్ సంస్థ గత మూడు జాతరల నుండి నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కంపెనీ ఎండి సుమన్ సరాఫ్, డైరెక్టర్ అక్షత్ సరాఫ్ తెలిపారు. ఈ క్రమంలో శనివారం మేడారంలో ఏర్పాటుచేసిన ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మేడారం గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమన్ సరాఫ్ మాట్లాడుతూ ఆసియా ఖండం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు హాజరయ్యే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో భక్తుల దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో మినరల్ వాటర్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా డిపిఓ కొండా వెంకయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులైన కంపెనీ జిఎం వీరేష్‌కుమార్, ఏజిఎం నరేష్ గౌడ్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి వెంకటేష్, కంపెనీ డీలర్ గంగిశెట్టి శ్రీనివాస్, లయన్ నాగరాజు, లయన్ చుంచు రమేష్, లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ‘విబి–జి రామ్ జి’ చట్టాన్ని తక్షణమే రద్దు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు డిమాండ్**




**ప్రజాపక్షం/భూపాలపల్లి :**కేంద్ర ప్రభుత్వం విబిజిరామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టని పునరుద్ధరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్ లు డిమాండ్ చేశారు. భూపాలపల్లి మండల కేంద్రం లోని కొంపెల్లి గ్రామంలోమండల అధ్యక్షుడుసుంకరి రాంచంద్రయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎఐసిసి పిసిసిల ఆదేశాల మేరకు నరేగా బచావో సంగ్రామ్ గ్రామసభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ హాజరై వారు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఖండించడం జరుగుతుందన్నారు .ఈ జాతీయ ఉపాధి హామీ పథకం పేద బడుగు బలహీన వర్గాలకు ఒక ఆర్థిక భరోసా హక్కుగా ఉండేదని,అంతేకాకుండా నిరుద్యోగులకు భరోసాగా ఉండేదని అన్నారు. ఇప్పుడు జాతీయ ఉపాధి హామీ చట్టంలో కేంద్రమే వంద శాతం నిధులు కేటాయించేది కానీ, విబిజి రామ్ జి చట్టం లో రాష్ట్రాల పైన 40 శాతం నిధుల భారాన్ని మోపడం వల్ల ఒకవైపు రాష్ట్రాల్లో ఉన్నటువంటి సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలంటే ఆర్థికంగా వెనుకబడిన పరిస్థితిలలో ఈరోజు నిధుల భారాన్ని మోపడం వల్ల ఈ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్రం ఆలోచించి యధావిధిగా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి రామచంద్రయ్య, చాడ రఘునాథ్ రెడ్డి, రామ్నేని రవీందర్, సంపత్ రావు, కృష్ణమూర్తి, కిష్టయ్య, శ్రీకాంత్, కార్తీక్, అంబాల శీను, సురేష్, అఖిల్, తిలక్ చారి, ప్రేమ్ కుమార్, స్వాతి కిరణ్ పాల్గొన్నారు.

## చరిత్రాత్మక రవాణా మౌలిక వసతులు

**రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**ప్రజాపక్షం/ములుగు:**మేడారం మహాజాతర...2026 ఏర్పాట్లలో భాగంగా మేడారంలో రవాణా మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను ప్రకటిస్తూ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేడారాన్ని సందర్శించి తాత్కాలిక ఆర్‌టిసి బస్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మేడారం జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4వేల ఆర్‌టిసి బస్సులను ప్రణాళికబద్ధంగా నడుపుతున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులు కూడా వెంటనే పెంచే విధంగా శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఈ ఏర్పాట్ల కోసం రవాణా శాఖ తరుపున వందలాది మంది అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా నియమించి జాతర ప్రయాణ సేవలను అధికారికంగా ప్రారంభించినట్లు తెలిపారు. జాతర ప్రయాణ సేవలు జనవరి 20 నుండి ఫిబ్రవరి 1 వరకు నిరంతరాయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సహా ఆర్‌టిసి ఉన్నతాధికారులు జాతర విజయవంతానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జాతర సమయంలో చిన్న పిల్లు తప్పిపోయే ఘటనలను నివారించేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న చైల్డ్ ట్రాకింగ్ సిస్టమ్‌ను ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని మంత్రులు కోరారు. ఈ విధానం ద్వారా తప్పిపోయిన పిల్లలను వేగంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ 2024లోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడారం జాతరకు రవాణా మౌళిక వసతులు కల్పించాలనే దూరదృష్టితో ముందడుగు వేశారని గుర్తు చేశారు. గద్దెల ప్రాంగణాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే దిశగా మాస్టర్ ప్లాన్ రూపొందించామని, జాతర అనంతరం అవసరమైతే కొన్ని షెడ్లను తొలగించి మరింత అనుకూలమైన ప్రాంతాల్లో తిరిగి ఏర్పాటుచేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందు కోసం షెడ్ల నిర్మాణాన్ని బోల్టునట్లు ఉపయోగించి విధంగా రూపొందించామని, తద్వారా భవిష్యత్తులో సులభంగా మార్పులు చేసుకునే వీలుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్, ఈడిఓ మునిషేకర్ ఎడ్ కరీంనగర్, సోలోమన్ ఈడి ఈఎన్‌జిజి వెంకన్న సిటిఎం(ఎంఅండ్‌సి), శ్రీధర్ ఆర్‌ఎం వరంగల్ విజయభనువు, డిప్యూటీ ఆర్‌ఎం వరంగల్ భానుకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం
Telugu National Daily
ఖమ్మం
ఆదివారం
25-01-2026
www.prajapaksham.in

విజయ్‌దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 'వీడీ 14' మూవీ నుంచి క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ నెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేయబోతున్నట్లు ప్రకటించారు.

రీల్


## 'చాయ్ వాలా' సాంగ్ రిలీజ్ చేసిన సజ్జనార్



శివ కందుకూరి హీరోగా హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాధా వి పాపుడిప్పు నిర్మించిన చిత్రం 'చాయ్ వాలా'. ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, తేజు అశ్విని, రాజ్కుమార్ కసిరెడ్డి, చైతన్య కృష్ణ, వడ్లమాని శ్రీనివాస్ ముఖ్య పాత్రల్ని పోషించారు. ప్రమోద్ హర్ష ఈ మూవీకి దర్శకత్వం వహించారు. వెంకట్ ఆర్ పాపుడిప్పు సహ నిర్మాతగా వస్తున్న ఈ సినిమాకి ప్రశాంత్ ఆర్ విహారి సంగీతమందించారు. ఈ మూవీని ఫిబ్రవరి 6న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో టైటిల్ సాంగ్ను విడుదల చేశారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నీలోఫర్ ఫౌండర్ బాబురావు, కిమ్స్ ఎండీ రవి కిరణ్ వర్మ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సజ్జనార్ మాట్లాడుతూ 'మన జీవితంలో చాయ్ అనేది ఎంతో ముఖ్యమైనదిగా మారింది. ఈ 'చాయ్ వాలా' టైటిల్ సాంగ్ చాలా బాగుంది. శివ కందుకూరి లాంటి యంగ్ హీరో, రాజీవ్ కనకాల లాంటి సీనియర్ యాక్టర్స్ ఇందులో నటించారు. నీలోఫర్ బాబుగారు అందరికీ స్ఫూర్తి. ఆయన ఈ మూవీని ఎక్కువగా ప్రమోట్ చేయాలి. ఫిబ్రవరి 6న ఈ చిత్రం రాబోతోందని అన్నారు.నీలోఫర్ ఫౌండర్ బాబురావు మాట్లాడుతూ 'నేను చాయ్తోనే ఈ స్థాయికి వచ్చాను. ఈ 'చాయ్ వాలా' కార్యక్రమానికి నన్ను పిలవడం ఆనందంగా ఉంది. చాయ్ అంటే అందరికీ ఓ ఎమోషన్. చాయ్ వాలా అనే పేరు పెట్టడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఓ చాయ్ వాలా దేశానికి ప్రధాని అయ్యారు. ఈ చాయ్ వాలా మూవీతో టీం అందరికీ మంచి గుర్తింపు రావాలి. సజ్జనార్ హస్తవాసి చాలా మంచిది. ఆయన చేతుల మీదుగా పాట రిలీజ్ అవ్వడం సంతోషంగా ఉంది' అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కిమ్స్ ఎండీ రవి కిరణ్ వర్మ , నీలోఫర్ కేఫ్ ఎండీ శశాంక్ , రాజ్ కందుకూరి , శివ కందుకూరి , ప్రమోద్ హర్ష, రాజీవ్ కనకాల ,సహ నిర్మాత వెంకట్ ,కెమెరామెన్ క్రాంతి వర్ల , ప్రశాంత్ ఆర్ విహారి , సురేష్ బనిసెట్టి ఎడిటర్ పవన్ నరవ , స్క్రీన్ ప్లే రైటర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

జీ స్టూడియోస్ సమర్పణలో తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్పై ఉమేష్ కుమార్ బన్సాల్తో కలిసి నిహారిక నిర్మిస్తోన్న చిత్రం 'రాకాస'. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో సంగీత్ శోభన్ ఈ చిత్రంతో మొదటి సారి సోలో హీరోగా తెరపైకి రాబోతోన్నారు. ఈ సినిమాకి మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని ఏప్రిల్ 3న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో తాజాగా 'రాకాస' గ్లింప్స్ వదిలి అందరిలోనూ చిత్రం మీద ఆసక్తిని రేకెత్తించారు.'యుగయుగా

## 'రాకాస' గ్లింప్స్ రిలీజ్



లుగా ప్రతీ కథలో ఒక సమస్య.. ఆ సమస్యను ఛేదించడానికి ఓ వీరుడు పుడతాడు.. ఆ వీరుడు ఎవరో అని తెలిసేలోపే నిశ్శబ్దంగా పని ముగిస్తాడు.. ఈ కథలో ఆ వీరుడు నేనే' అంటూ ఓ రేంజ్ లెవెల్ ఎలివేషన్ ఇస్తూ గ్లింప్స్ సాగింది. అయితే ఆ తరువాత ఒక్కసారిగా అది కామెడీ, సెటైరికల్ టర్న్ ఇచ్చుకుంది. ఇక ఇందులో సంగీత్ శోభన్ తన కామెడీ టైమింగ్తో మళ్లీ మెప్పిస్తాడని, అందరినీ ఆకట్టుకుంటాడని ఈ గ్లింప్స్తోనే చెప్పేశారు. ఈ ట్రెండ్కి తగ్గట్టుగా కొత్త కథతోనే మరో ప్రయోగం చేస్తున్నట్టుగా ఈ గ్లింప్స్ చెబుతోంది. ఇక ఇందులో సంగీత్ శోభన్ తనలోని మరో కోణాన్ని చూపించేలా కనిపిస్తున్నారు.కామెడీతో పాటుగా ఓ కొత్త పాయింట్ను, కొత్తదనాన్ని చూపించేలా కనిపిస్తోంది. అనుదీప్ దేవ్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ చిత్రానికి రాజు ఎదురోలు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.కథ, స్క్రీన్ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: మానస శర్మ , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మన్యం రమేష్ , ఆడిషన్ స్క్రీన్‌ప్లే: మహేష్ ఉప్పాల, సంగీతం: అనుదీప్ దేవ్ , సినిమాటోగ్రాఫర్: రాజు ఎదురోలు యాక్షన్ కొరియోగ్రాఫర్: విజయ్.

## ఏప్రిల్ 10న 'స్వయంభు'



కార్తికేయ 2తో దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిన నిఖిల్ తన 20వ చిత్రం 'స్వయంభు'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. హిస్టారికల్ యాక్షన్ ఎపిక్ కి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించారు. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, పవర్ ఫుల్ పాన్‌ఇండియా విజన్ తో వస్తున్న స్వయంభు నిఖిల్ అత్యంత ప్రతిష్టాత్మక వెంచర్లలో ఒకటిగా నిలుస్తుంది. స్వయంభు ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. సమ్మర్ రిలీజ్ కి ఇది పర్ఫెక్ట్ డేట్.స్వయంభు వివిఎక్స్ అద్భుతంగా వుండబోతున్నాయి. ఇండియాలో టాప్ విఎఫ్ఎక్స్ కంపెనీలు ఈ సినిమా కోసం వర్క్ చేస్తున్నాయి.స్వయంభు నిఖిల్ కెరియర్ లో హైయెస్ట్ బడ్జెట్ సినిమా. రాజమౌళితో ఐకానిక్ సినిమాలు అందించిన సెంథిల్ కుమార్ సినిమాకి డిఓపి గా పనిచేయడం విశేషం. కేజీఎఫ్, సలార్ ఫేం రవి బస్రూర్ స ంగీతం అందిస్తున్నారు. ఎం. ప్రభాహరన్, రవీ ంద్ర ప్రొడక్షన్ డిజైనర్స్ గా వ్యవహరిస్తున్నారు.

## 'దేవగుడి' ట్రైలర్ లాంచ్

పుష్యమి ఫిలిం మేకర్స్ బ్యానర్‌పై బెల్లం సుధారెడ్డి సమర్పణలో బెల్లం రామకృష్ణ రెడ్డి రచనా దర్శకత్వంలో స్వీయ నిర్మాతగా రూపొందిన చిత్రం 'దేవగుడి'. ఈ సినిమాలో ఈ అభినవ శౌర్య, నరసింహ, అనుశ్రీ, రఘు కుంచె ప్రధాన పాత్రల్లో నటించారు. 'దేవగుడి' సినిమా ఈ నెల 30న థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. హైదరాబాద్ లో ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ చిత్రంలో స్నేహం, ప్రేమ, ఫ్యామిలీ ఎమోషన్స్ వంటి అన్ని అంశాలు ఆకట్టుకుంటాయి. నిజ జీవిత ఘటనల ఆధారంగా మంచి కథా కథనాలతో ఈ సినిమాను రూపొందించాను. 'దేవగుడి' సినిమాను ఈ నెల 30న థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నాం అని అన్నారు. హీరో అభినవ్ శౌర్య మాట్లాడుతూ హీరో కావాలనేది నా కల. ఎన్నో ఆడిషన్స్ చేశాను, కొన్నేళ్లు వేచి చూశాను. ఈ వేదిక మీద నిలబడటం సంతోషంగా ఉంది. మాకు ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేదు. కేవలం మా టాలెంట్ ను చూసి బెల్లం రామకృష్ణారెడ్డి అవకాశం ఇచ్చారు. చిన్న సినిమాలో ఏముంటుంది అనుకోవద్దు. చిన్న చిత్రాలను ఆదరిస్తేనే మాలాంటి కొత్త టాలెంట్ బయటకు వస్తుది. మీరంతా మా సినిమా చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.హీరోయిన్ అనుశ్రీ మాట్లాడుతూ తెలుగు హీరోయిన్ గా మీ ముందుకు 'దేవగుడి' చిత్రంతో వస్తుండటం సంతోషంగా ఉంది. ఒక అమ్మాయి ఇండస్ట్రీలోకి వస్తే ఎంత నెగిటివ్ గా మాట్లాడుతారో తెలుసు. నేను ఈ సినిమా చేస్తున్నప్పుడు అలా మాట్లాడిన వాళ్లే ఈ రోజు మా ఇంటికి రా అని పిలుస్తున్నారు. మా ఊరిలోనూ ఈ సినిమా పబ్లిసిటీ చేశారు. ఒకప్పుడు బాధపడిన నేను ఇప్పుడు గర్వంగా తలెత్తుకుని తిరుగుతున్నా అన్నారు.నటుడు రఘుకుంచె మాట్లాడుతూ ఈ సినిమాలో నేను కీలక పాత్రలో నటించాను. సీన్స్‌తో పాటు యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయి. నా కారుతో పాటు పది పదిహేను సుమోలతో ఛేజింగ్స్ ఉంటాయి. ఇలాంటి భారీ యాక్షన్ సీక్వెన్సులు నా కెరీర్ లో ఎప్పుడూ చేయలేదు అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ కే మదీన్ , డీవోపీ లక్ష్మీ కాంత్ కనిక .



విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాతగా ఎంఎం నాయుడు రచన దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం




## 'సుమతి.. సుమతి' పాట విడుదల

సుమతీ శతకం. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో తేజ, మహేష్ విట్ట, ప్రసాద్, ఆకెళ్ళ గోపి కృష్ణ, కిరణ్ విజయ్, మిర్చి కిరణ్, నెల్లూరు నీరజ, మలక్పేట్ శైలజ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి నహిద్ మహమ్మద్ ఎడిటింగ్ చేయగా ఎస్ హలేష్ సినిమాటోగ్రాఫర్‌గా చేశారు. ఫిబ్రవరి 6వ తేదీన మైత్రి మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ సంస్థ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ఈ చిత్రం నుండి 'సుమతి సుమతి...'.అనే పాటను రిలీజ్ చేశారు. కృష్ణ మాదినేని రాసిన ఈ పాటకు గోల్ దేవరాజ్ స్వరాన్ని అందించగా సుభాష్ ఆనంద్ సంగీతం సమకూర్చారు. నా కుట్టీ కుట్టీ సుమతీ, నా చిట్టీ చిట్టీ సుమతీ...' అంటూ సాగిన ఈ సాంగ్ విజువల్స్ చూస్తే అమర్దీప్ తాను ప్రేమించిన అమ్మాయి గురించి పాడుతున్నట్లు తెలుస్తుంది. అలాగే పాటలోని డాన్స్ స్టెప్స్ కూడా సింపుల్‌గా ఉంటూనే సరికొత్తగా ప్రేక్షకులను ఆకర్షించేలా ఉన్నాయి. యువత తమ ప్రేయసిని తలుస్తూ పాడుకునేలా ఈ పాట చార్ట్ బస్టర్ అవుతుందని అర్థం అవుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన 'ఎక్కడే ఎక్కడే' పాట ప్రేక్షకుల పట్ల చక్కటి స్పందనను అందుకుంది.

## 'జమాన' సెన్సార్ పూర్తి



సూర్య శ్రీనివాస్, సంజీవ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'జమాన'. భాస్కర్ జక్కుల దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. తేజస్వి అడప నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ కార్యక్రమం ఇటీవల గ్రాండ్ గా జరిగింది, తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి అయ్యాయి, యు/ఏ సర్టిఫికెట్ పొందిన ఈ మూవీ జనవరి 30న థియేటర్స్ లో విడుదల కాబోతోంది.ఈ సందర్భంగా నిర్మాత తేజస్వి మాట్లాడుతూ జమాన సినిమా డిఫరెంట్ గా ఉంటుంది. మంచి థ్రిల్లర్ సబ్జెక్ట్ తో ఈ సినిమాను తీయడం జరిగింది. సినిమా ఆద్యంతం వినోదంతో పాటు ఊహించని ట్విస్ట్ లు ఉంటాయి. ఈ సినిమాను దర్శకుడు భాస్కర్ చాలా గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తో నడిపించారు. సినిమా తప్పకుండా అందరిని అలరిస్తుందని చిత్ర తెలిపారు. ఎమ్.జి మూవీస్ అచ్చిబాబు ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాకు ప్రముఖ ఎడిటర్ ఎం అర్ వర్మ ఎడిటింగ్ చేశారు, నేటి యువతరం ఆలోచనలకు అద్దం పట్టే చిత్రమిది. హైదరాబాద్ పాతబస్తీ నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. జమాన చిత్రంలో చక్కటి వినోదంతో ఆకట్టుకుంటుంది' . నేటి యూత్కి కనెక్ట్ అయ్యే అన్ని అంశాలు ఈ సినిమాలో ఉంటాయి అని చెప్పారు . స్వాతి కశ్యప్, జారా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జగన్ ఏ, ఎడిటింగ్: ఎం.ఆర్.వర్మ, సంగీతం: కేశవ కిరణ్, రచనదర్శకత్వం: భాస్కర్ జక్కుల.

గోపీచంద్ హీరోగా సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్పై శ్రీనివాసా చిట్టూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్న హిస్టారికల్ మూవీ గోపీచంద్33 తో రాబోతున్నారు. పవన్ కుమార్ ప్రజెంట్స్ చేస్తున్న ఈ చిత్రం గోపీచంద్ కెరీర్లోనే అత్యంత భారీ చిత్రాలలో ఒకటిగా రూపొందుతోంది.ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ పర్యవేక్షణలో చిత్ర బృందం భారీ, హై

## క్లైమాక్స్ చిత్రీకరణలో గోపీచంద్ చిత్రం

ఇంటెన్సిటీ క్లైమాక్స్ సీక్వెన్స్ ని షూటింగ్ను ప్రారంభించింది. రాత్రిపూట చిత్రీకరించే క్లైమాక్స్ కోసం ప్రత్యేకంగా ఒక భారీ సెట్ను నిర్మించారు. దీనిని 25 రోజుల లెన్తీ షెడ్యూల్లో పూర్తి చేయబోతున్నారు. ఈ క్లైమాక్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇన్నోవేటివ్ కథనాలు, టెక్నికల్ ఫినెస్కు పేరుగాంచిన సంకల్ప్ రెడ్డి, భారత చరిత్రలో వెలుగులోకి రాని ఒక శక్తివంతమైన అధ్యాయాన్ని తెరపై ఆవిష్కరించబోతున్నారు. సినిమా విజువల్ వండర్ గా ఉండబోతోంది. గోపీచంద్ ఇప్పటివరకు చేయని పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సినిమాకు సౌందర్ రాజన్ సినిమాటోగ్రాఫర్, అనుదీప్ దేవ్ సంగీత అందిస్తున్నారు.

## గణతంత్ర దినోత్సవం నాడు.. లారింగెక్టమీ బాధితులు జాతీయ గీతం


ప్రజాపక్షం/హైదరాబాద్ : వాయిస్ బాక్స్ తొలగింపునకు గురైన (లారింగెక్టమీ) వ్యక్తులకు సామాజిక, మానసిక క్రియాత్మక మద్దతు అందించడంలో లారింగెక్టమీ పునరావాస క్లబ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. రోజువారీ జీవన సమస్యలకు పరిష్కారాలను పంచుకోవడం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను (ఎలక్ట్రోలారింక్స్, వాయిస్ ప్రొస్థెసెస్ ద్వారా) మెరుగుపరచడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఈ స్వయం సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. ఈ దిశగా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోని హెడ్ అండ్ నెక్ ఆంకాలజీ విభాగం అనేక సంవత్సరాల క్రితమే లారింగెక్టమీ క్లబ్‌ను ప్రారంభించింది. జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ఈ క్లబ్ విశేషంగా తోడ్పడింది. ఈ నిబద్ధతను కొనసాగిస్తూ, ప్రస్తుతం టోటల్ లారింగెక్టమీ పునరావాస సమావేశం నిర్వహించనున్నారు. ఇది స్థితిస్థాపకత, ఐక్యత జీవితాలను పునర్నిర్మించే స్ఫూర్తిని ప్రతిబింబించనుంది. ఈ సందర్భంగా ఈనెల 26న గణతంత్ర దినోత్సవం నాడు, 80 మందికి పైగా లారింగెక్టమీ బాధితులు కలిసి జాతీయ గీతాన్ని పఠించనున్నారు. ఇది లారింగెక్టమీ నుంచి బయటపడిన వ్యక్తులు ఇంత పెద్ద సంఖ్యలో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించడం ఇదే తొలిసారి కావడంతో, లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేందుకు లక్ష్యంగా నిర్ధేశించుకున్నారు.

## మంచు తుఫాను ముప్పు (మొదటి పేజీ తరువాయి)

16రాష్ట్రాలలో ఎమర్జెనీ ప్రకటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రభుత్వాలు హెచ్చరికలు జారీ చేశాయి. అధికారవర్గాల సమాచారం ప్రకారం దాదాపు 20 కోట్లమంది (200 మిలియన్) ప్రజలు ఈ స్నో, ఐసీ, కోల్డ్ తుఫాను పరిధి ప్రాంతాలలో జీవిస్తున్నారు. ఇప్పటికే మంచు తుఫాను ప్రభావంతో వాహనాలు ఎక్కడిక్కడే నిలిచిపోతున్నాయి. మోకాలు లోతున మంచు పేరుకుపోవడంతో వీధుల్లో ప్రజలు అడుగుతీసి అడుగువేయలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. దాదాపు 8000 విమానాలు స్తంభించాయి. రాబోయే నాలుగు రోజుల్లో పరిస్థితి ఉద్ధృతిరీత్యా మరిన్ని విమానాలు స్తంభించిపోతాయి. నేషనల్ వెదర్ సర్వీస్ సమాచారం ప్రకారం, మెంఫిస్, నాష్‌విల్లే, వాషింగ్టన్ డిసి, బాల్టిమోర్, ఫిలిడెల్ఫియా, న్యూయార్క్ తదితర ప్రధాన నగరాలు, ప్రాంతాలు కూడా ఈ మంచు తుఫానుల బారిన పడ్డాయి.

## మిస్సింగ్ సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ తొలగింపు చెల్లదు

హైకోర్టు తీర్పు



ప్రజాపక్షం/హైదరాబాద్: కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్)లో పనిచేస్తూ వైకల్యం కారణంగా వృత్తి శిక్షణ పొందుతూ మిస్సయిన కానిస్టేబుల్ శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు పెన్షన్, ఇతర బెనిఫిట్స్ కల్పించాలని హైకోర్టు తీర్పు చెప్పింది. శ్రీకాంత్ తండ్రి ఫిర్యాదు చేయలేదని చెప్పడం సరి కాదని, అదృశ్యమైన కానిస్టేబుల్ తొలగింపు చెల్లదని చెప్పింది. కుటుంబ సభ్యులు కేసు పెట్టలేదని చెప్పి సర్వీసు ప్రయోజనాలు ఇవ్వబోమంటే కుదరదని తీర్పులో పేర్కొంది. ఇలాగైతే ఎవరూ సీఆర్పీఎఫ్ లో పిల్లలను పంపడానికి తల్లితండ్రులు ఎందుకు ఆసక్తి చూపుతారని కేంద్ర ప్రభుత్వాన్ని, సీఆర్పీఎఫ్ అధికారులను ప్రశ్నించింది. రంగారెడ్డి జిల్లాలో సీఆర్పీఎఫ్ పనిచేస్తూ కాలు కోల్పోవడంతో ఢిల్లీలోని సిఆర్పిఎఫ్ కేంద్రంలో వృత్తిపరమైన శిక్షణ పొందుతూ అదృశ్యమైన కానిస్టేబుల్ ఎం. శ్రీకాంత్ శాఖాపరమైన విచారణ జరిపి తొలగించడం సరి కాదంది. అదృశ్యమైన కుమారుడి ఆచూకీ కోసం పోలీసులకు తండ్రి ఫిర్యాదు చేయలేదన్న కారణంగా కానిస్టేబుల్ కుటుంబసభ్యులకు పెన్షన్ ప్రయోజనాలను నిరాకరించడానన తప్పు పట్టింది. పదేళ్ల క్రితం అదృశ్యమైన వ్యక్తిగా పరిగణించి సర్వీసు ప్రయోజనాలను కల్పించే ప్రక్రియను సిఆర్పిఎఫ్ ప్రారంభించాలని ఆదేశించింది. ఇతర ఉద్యోగులకు వర్తించే పెన్షన్ ప్రయోజనాలను అందజేయాలని, భవిష్యత్తులో శ్రీకాంత్ తిరిగి వస్తే పొందిన ఆ ప్రయోజనాలను తిరిగి చెల్లిస్తామని అతని తండ్రి హామీ పత్రం ఇవ్వాలని షరతు విధించింది. శ్రీకాంత్ మిస్సింగ్ వ్యవహారంపై సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు విచారణ పూర్తి చేయడానికి సవాల్ చేస్తూ అతని తండ్రి అప్పారావు నాలుగేళ్ల క్రితం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై చీఫ్ జస్టిస్ ఏకే సింగ్ జస్టిస్ మోహియుద్దీన్ డివిజన్ బెంచ్ పై విధంగా తీర్పు చెప్పింది.

## మేడారంలో తప్పిపోయే పిల్లల ఆచూకీకి 'రిస్ట్ బ్యాండ్లు'

వనదేవతల జాతరలో
చిన్నారులు, దివ్యాంగులకు భద్రత
డిజిపి బి.శివధర్ రెడ్డి చేతుల మీదుగా
సిటిఎంఎస్ ప్రారంభం



ప్రజాపక్షం/హైదరాబాద్: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్కసారలమ్మ మహా జాతరలో భక్తుల వెంట వచ్చే చిన్న పిల్లలు, దివ్యాంగులు ఒకవేళ తప్పిపోతే వారి ఆచూకీని తక్షణమే కనిపెట్టి, సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు 'చిల్డ్రన్ ట్రాకింగ్ అండ్ మానిటరింగ్ సిస్టమ్' (సిటిఎంఎస్) రిస్ట్ బ్యాండ్లు అద్భుతంగా పని చేస్తాయని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ బి.శివధర్ రెడ్డి పేర్కొన్నారు. వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సహకారంతో రూపొందించిన ఈ వినూత్న క్యూఆర్ కోడ్ ఆధారిత రిస్ట్ బ్యాండ్లను, సంబంధిత పోస్టర్లను ఆయన కార్యాలయంలో శనివారం లాంచనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి 31 వరకు ములుగు జిల్లాలో అత్యంత వైభవంగా జరిగే మేడారం జాతరకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని వివరించారు. ఇంతటి భారీ రద్దీలో చిన్న పిల్లలు, వయోవృద్ధులు, దివ్యాంగులు తప్పిపోయే అవకాశం ఉందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వారి భద్రతను పటిష్టం చేయడానికే ఈ సాంకేతికతను తీసుకొచ్చామని తెలిపారు.

**11 కేంద్రాల్లో 25 వేల రిస్ట్ బ్యాండ్లు..**

ఈ కార్యక్రమం కోసం మొత్తం 25 వేల రిస్ట్ బ్యాండ్లను అందుబాటులో ఉంచారు. ఇవి ఈ నెల 27 నుంచి 31 వరకు 24 గంటల పాటు పనిచేసే 11 కేంద్రాల్లో లభిస్తాయి. హన్మకొండ హయగ్రీవాచారి గ్రౌండ్, హైదరాబాద్‌లోని ఉప్పల్ బస్ స్టేషన్, ఎంజిబిఎస్, కరీంనగర్, పరకాల, పెద్దపల్లి, మంథని, ఏటూరునాగారం, కాటారం బస్ స్టేషన్లతో పాటు వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. స్థానిక పోలీసు సిబ్బంది, మహిళా భద్రత విభాగం, టిజిఎస్ఆర్టిసి సిబ్బంది సమన్వయంతో ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఎవరైనా క్యూఆర్ కోడ్ బ్యాండ్ ధరించిన వ్యక్తి ఒంటరిగా కనిపిస్తే వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని డిజిపి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిజిపిలు మహేష్ ఎం.భగవత్, చారు సిన్హా, డి.ఎస్. చౌహాన్, ఐజిపిలు చంద్రశేఖర్ రెడ్డి, బి.సుమతి, డాక్టర్ గజరావు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వత్రా సానుకూలత

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది. అనేక వరుస ఆటంకాలు ఎదురవుతున్నప్పటికీ, సమస్య పరిష్కారంకోసం ఇటీవలికాలంలో స్విట్జర్లాండ్ దగ్గర నుండి క్రెమ్లిన్ వరకూ అనేక దఫాలుగా ముమ్మర దౌత్యకార్యాకలాపాలు కొనసాగాయి. గడచిన గురువారం రాత్రి పొద్దుపోయే వరకూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరపున ప్రతినిధులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నెర్ ఇద్దరూ మాస్కో వెళ్ళి పుతిన్‌తో సుదీర్ఘ సంభాషణలు చేశారు. రష్యా తూర్పు ప్రాంతం నుండి ఉక్రేన్ తన దళాలను ఉపసంహరించుకోవాలని ఈ చర్చల్లో పుతిన్ పట్టుపట్టారు. ఆ తర్వాత అబుదాభిలో మధ్యవర్తి సమక్షంలో మొదటి సారి రష్యా—ఉక్రేన్ ప్రతినిధులమధ్య శుక్రవారం చర్చలు మొదలయ్యాయి. ఇంకోవైపు దావోస్ వెళ్ళిన ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గురువారం మాట్లాడుతూ, ఒక బలమైన శాంతి ఒప్పందం దాదాపు సిద్ధంగా ఉందని చెప్పారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, ఉక్రేన్‌లో యుద్ధం ముగించేందుకు జెలెన్‌స్కీ, పుతిన్ ఇద్దరూ ఒప్పందం చేసుకోవడానికి సుముఖంగానే ఉన్నారని, తాను అతిశయోక్తులు చెప్పడంలేదన్నారు. ఈ దశలో క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉషకోవ్ మాట్లాడుతూ వర్కింగ్ గ్రూపు అంగీకారం మేరకు రెండోరోజు చర్చలు కొనసాగినట్లు చెప్పారు. ఐతే ఎవరూ సమస్య పరిష్కారం దిశగా మాట్లాడటంలేదన్నారు. ఈ చర్చల్లో రష్యా ప్రతినిధివర్గానికి రష్యా సైన్య జనరల్ స్టాఫ్ డైరెక్టరేట్ అధిపతి ఇగోర్ కోస్ట్యుకోవ్ నాయకత్వం వహిస్తుండగా, ఉక్రేన్ తరపున రక్షణమంత్రి రుస్టెమ్ ఉమరోవ్ నాయకత్వం వహిస్తున్నారు.

ఒకవైపు చర్చలు జరుగుతుండగా మరోవైపు రెండు దేశాలమధ్యా పరస్పర దాడులు కొనసాగుతున్నాయి. ఉక్రేన్‌లో పలుచోట్ల దాడులు జరిగాయి. కీవ్‌లో ఒకరు మరణించగా, రెండో పెద్ద నగరం ఖార్ఖీవ్‌లో జరిగిన డ్రోన్‌ల దాడిలో 19 మంది గాయపడ్డారు. మొత్తంగా 23 మంది గాయపడ్డారు. వేలాదిమందికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వారంతా సమస్యలో చిక్కుకున్నారని ఉక్రేన్ విదేశీమంత్రి ఆండీ సైబిహా చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ కేవలం తమ ప్రజలపై మాత్రమే దాడులు చేయడంలేదని, చర్చల బల్ల వద్ద కూడా తమపై విమర్శల దాడి చేస్తున్నారని ఆరోపించారు. కీవ్ మేయర్ వితలీ క్లిచ్‌కోవ్ మాట్లాడుతూ, రాజధానిలో దాడుల కారణంగా 6000 భవంతులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, నివాసితులు చలికి వణకిపోతున్నారన్నారు. ఉక్రేన్‌లోని అనేక ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు గణనీయస్థాయిలో క్షీణించిపోయినట్లు చెప్పారు.

## 'ఇసి' కీలక భాగస్వామి

(మొదటి పేజీ తరువాయి)

విషయమేమిటంటే ఒకే పేరుతో వేలవేల అభ్యంతరాలు దాఖలు చేయబడ్డాయని రాహుల్ గాంధీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చే నిర్దిష్ట కమ్యూనిటీ బూత్‌ల నుండి ఎంపిక చేసిన ఓట్లను తొలగించారని, బిజెపి ఎక్కడైతే ఘోరంగా ఓటమి పాలైతుందో అక్కడ ఓటర్లు వ్యవస్థ నుండి అదృశ్యమయ్యేలా చేస్తారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ తరహా పద్ధతి అలంద్‌లో కనిపించిందని, రాజురాలో కూడా అదే జరిగిందని, ఇప్పుడు గుజరాత్, రాజస్థాన్‌లో, ఎస్ఐఆర్ విధించబడిన ప్రతీ రాష్ట్రంలోనూ అదే బ్లూప్రింట్ అమలు చేయబడుదతోందని రాహుల్‌గాంధీ ఆక్షేపించారు. అత్యంత తీవ్రమైన నిజం ఏమిటంటే ఎన్నికల కమిషన్ (ఇసి) ప్రజాస్వామ్యానికి దీర్ఘకాలం రక్షకుడిగా ఉందని, కానీ ఓట్ల చోరీ కుట్రలో కీలక భాగస్వామిగా మారిందని ఆరోపించారా. రాహుల్‌గాంధీ ఓట్ల తారుమారును బహిర్గతం చేసిన తర్వాత బిజెపి ఎన్నికల రిగ్గింగ్ తదుపరి స్థాయి నమూనాను అవలంభించిందని ఆరోపించిన గుజరాత్ కాంగ్రెస్ సోషల్ మీడియాలో పోస్టింగ్ నేపథ్యంలో కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఎన్నికల రిగ్గింగ్ అంటే మీ ఓటు హక్కును దొంగిలించడమే, గుజరాత్‌లో కొత్త ఆట వెలుగులోకి వచ్చింది. నిబంధనల ప్రకారం ఎస్ఐఆర్ తర్వాత ఎన్నికల సంఘం ముసాయిదా జాబితాను విడుదల చేసి ఆమోదించడం ప్రారంభించింది. జనవరి 18వ తేదీని అభ్యంతరాలకు చివరి తేదీగా నిర్ణయించగా జనవరి 15 వరకు కొన్ని అభ్యంతరాలు మాత్రమే వచ్చాయని, నిజమైన ఆట ఆ తర్వాత మాత్రమే ఆరంభమైందన్నారు. లక్షలాది అభ్యంతరాలు (ఫారం 7) అకస్మాత్తుగా సమర్పించబడ్డాయని కాంగ్రెస్ పార్టీ గుజరాత్ రాష్ట్ర యూనిట్ ఆరోపించింది. ఎన్నికల కమిషన్ 1.2 మిలియన్ అభ్యంతరాలను విడుదల చేసినప్పుడు, నిర్దిష్ట కులాలు, వర్గాలు, ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు స్పష్టమైందని, ఒకే వ్యక్తి పేరుతో వేర్వేరు పేర్లు, సంతకాలతో డజన్ల కొద్దీ అభ్యంతరాలు దాఖలు చేయగా ఎన్నికల సంఘం 'మౌన ప్రేక్షకుడిగా' ఉండిపోయిందని గుజరాత్ రాష్ట్ర కాంగ్రెస్ ధ్వజమెత్తింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అభ్యంతరాల గురించి సమాచారం కోరుతూ లేఖ రాసినప్పుడు, వారి నుంచి పూర్తిగా ఎటువంటి స్పందన రాకపోవడం వల్ల ఎన్నికల రిగ్గింగ్‌కు వ్యూహం సిద్ధం చేశారన్న విషయం స్పష్టమవుతోందన్నారు. ఎన్నికల కమిషన్ తన బాధ్యత, జవాబుదారీతనం రెండింటినీ అధికార పార్టీకి తాకట్టు పెట్టిందని కాంగ్రెస్ నిప్పులు చెరిగింది.

## తొందరపాటు చర్య

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులను ప్రతిబింబిస్తున్నాయన్నారు. సర్ ప్రక్రియను జాగ్రత్తగా, తగినంత సమయంతో నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. తగిన సమయంతో జాగ్రత్తగా తయారు చేసిన ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా సమీక్షించడం మంచి ప్రజాస్వామ్య ప్రక్రియ కావచ్చు, కానీ ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్నది ఇది కాదు అని సేన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'సర్ ప్రక్రియ తొందరపాటుగా జరుగుతోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కును నిరూపించుకోవడానికి పత్రాలను సమర్పించడానికి తగినంత అవకాశం ఉన్న వ్యక్తులకు తగినంత సమయం లేదు. ఇది ఓటర్లకు అన్యాయం. భారత ప్రజాస్వామ్యానికి అన్యాయం' అని ఆయన అన్నారు. బెంగాల్‌లో జరిగిన ప్రత్యేక ఇంటెన్సివ్ సమీక్ష సందర్భంగా తన అనుభవం గురించి సేన్ మాట్లాడుతూ, పోల్ అధికారులలో కూడా సమయ ఒత్తిడి స్పష్టంగా ఉందని అన్నారు. కొన్నిసార్లు, ఎన్నికల కమిషన్ అధికారులకే తగినంత సమయం లేనట్లు అనిపిస్తుందన్నారు. 'నేను ఇంతకు ముందు ఓటు వేసిన శాంతినికేతన్‌లోని నా సొంత నియోజకవర్గం నుండి నా ఓటు హక్కును వారు ప్రశ్నించినప్పుడు నా పేరు, చిరునామా, ఇతర వివరాలు అధికారిక రికార్డులలో నమోదు చేయబడ్డాయి. నా పుట్టిన తేదీలో మరణించిన నా తల్లి వయస్సు గురించి వారు నన్ను ప్రశ్నించారు. అయినప్పటికీ స్వయంగా ఓటరుగా, నాలాగే నా తల్లి వివరాలు కూడా వారి సొంత అధికారిక రికార్డులలో భద్రపరచబడ్డాయి' అని ఆయన అన్నారు. ప్రముఖ ఆర్థికవేత్త తాను ఎదుర్కొన్న డాక్యుమెంటేషన్ సవాళ్లను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో జన్మించిన చాలా మంది భారతీయులకు ఈ ఇబ్బందులు సాధారణమని పేర్కొన్నారు. గ్రామీణ భారతదేశంలో జన్మించిన చాలా మంది భారతీయ పౌరుల మాదిరిగానే (నేను అప్పటి శాంతినికేతన్ గ్రామంలో జన్మించాను) నాకు జనన ధృవీకరణ పత్రం లేదు. ఓటు వేయడానికి నా అర్హతకు నా తరపున మరిన్ని పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది అని ఆయన అన్నారు. సమస్య చివరికి పరిష్కరించబడినప్పటికీ, ఇలాంటి సహాయం లేని పౌరుల పట్ల సేన్ ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్‌లో ఏ పార్టీకి అయినా 'సర్' ప్రయోజనం చేకూర్చగలదా అని అడిగినప్పుడు, సేన్ కచ్చితమైన అంచనాను అందించలేనన్నారు. అయితే ప్రయోజనం పొందుతుందని తమకు మరింత తెలిసిన వారు చెప్పారన్నారు. సర్ సమయంలో మినహాయించబడే అత్యంత దుర్బలమైన విభాగాలపై పేదలు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక ప్రతికూలతలను సేన్ ఎత్తి చూపారు. ఓటింగ్ హక్కులను వినియోగించుకునే విస్తృత వాతావరణం గురించి కూడా ఆయన ఆందోళనలను వ్యక్తం చేశారు. ఏ వయోజన భారతీయ పౌరుడు ఓటు వేయడానికి అర్హత సాధించడంలో ఇబ్బంది పడకుండా ఇసి, సుప్రీంకోర్టు నిర్ధారించుకోవాలన్నారు. ఆచరణాత్మక పరిమితులకు లోబడి, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఓటు వేయడానికి తాను ఆసక్తిగా ఉన్నానని సేన్ అన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com